# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

Second day of the Ninth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 5th November, 1981

The House met at Half past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Printing of Ballot Papers for Graduate Constituencies.

1—

*8249 Q.—Sarvasri M. Omkar (Narasampet), K. Satyanarayna (Repalley) and N. Raghava Reddy (Nakrekal)–Will the Chief Minister be pleased to State:

(a) whether it is a fact that even on the ballot papers meant for the voters for teachers and graduate constituencies, the denomination "Thumb-impression of the Voter" is printed;

(b) Whether it is also a fact that the voters in the teachers and graduates constituencies are educated and they don't require thumb-impression; and

(c) if so, will it be removed?

న్యాయశాఖ మంత్రి (శ్రీ ఇ. అయ్యపురెడ్డి):— (ఎ), (బి), (సి), "సంతకము/బొటనవ్రేలిముద్ర" అన్న పదములు బ్యాలెటు పత్రపు మారు ప్రతిపై ముద్రించ బడుతాయి కాని బ్యాలెటు పత్రముమీద ఉండవు.

బ్యాలెటు పత్రముల నమూనాను, భాషను భారత ఎన్నికల కమీషను 5-2-1972 తేదీ గల నెం. 5/72 ఉత్తరువు ద్వారా నిర్ణయించినది. ఆ ఆదేశాలు సర్వసాధారణమైనవి. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి శాసనపరిషత్తుకు జరుపు ఎన్నికలకు కూడా అవి వర్తిస్తాయి.

శ్రీ ఎం. ఓంకార్ :-మంత్రిగారు చెప్పిన సమాధానం అర్థంకాలేదు. మరోసారి చెప్పమనండి.

---

* An asterisk before the name indicates confirmation by the Member

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—బొటనవ్రేలి ముద్రగాని, సంతకంకాని బ్యాలట్ పేపర్‌పై యుండవు కాని దాని కౌంటర్‌ఫైల్ మీదనే ఉంటుంది. భారత ఎన్నికల కమీషన్‌వారు ఒక నమూనాను తయారు చేస్తారు. దాని ప్రకారం ఓటరు యొక్క బొటనవ్రేలి ముద్రగాని, సంతకంకాని కౌంటర్‌ఫైల్‌పై తీసుకోబడుతుంది కాని బేలట్ పేపరుపై కాదు. పట్టభద్రులకు కాని, కౌన్సిల్ ఎన్నికలకు కాని అన్నిటికి సర్వసాధారణంగా అదేపద్ధతి వుంటుంది. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం తయారుచేసే బ్యాలెట్ పేపరును మార్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—పట్టభద్రులలో చదువురానివారు వుండరుకదా. వారి విషయంలో ఏమైనా రిప్రజెంటేషన్స్ వచ్చాయా? ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి వ్రాశారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—మాకు రిప్రజెంటేషన్స్ రాలేదు. ఎన్నికల కమీషన్‌వారి ఆదేశాల ప్రకారం ఒక నమూనా తయారుచేస్తారు. ఎంతపొడుగు వుండాలి, ఎంత వెడల్పు వుండాలి, ఎంత స్పేస్‌వుండాలి అనే మైన్యూట్ డిటైల్స్‌తో సహా వారు రూల్స్ తయారు చేశారు. ఆ ప్రకారం బ్యాలెట్ పేపరు ముద్రణ జరుగుతుంది. బ్యాలెట్‌పేపరు కౌంటర్ ఫయిలుపై సంతకం కాని, బొటనవ్రేలి ముద్రకాని వుండాలని వారు నిర్ణయించారు. అది పాలసీ మేటర్. దానిని తూ.చా. తప్పకుండా అనుసరించవలసిన బాధ్యత వుంది. దానిపై మన అభిప్రాయం అనేది లేదు.

శ్రీ పి. సుందరయ్య :—ఎప్పుడో బ్రిటీష్‌వారి కాలంలో జైలులో పెట్టినప్పుడు బొటనవ్రేలి ముద్రలు తీసుకునేపద్ధతి వుండేది. పట్టభద్రులను నేరస్థులుగా చూసే పద్ధతి మానుకుంటారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అలాంటిదేమీకాదు. బొటనవ్రేలి ముద్ర తప్పనిసరి కాదు. బొటనవేలి ముద్రకాని, సంతకం కాని అని వుంది. కొందరు పట్టభద్రులైనా సంతకం చేయలేకపోవచ్చు. చేయి వణకవచ్చు. అంగవైకల్యం గలవారు వుండవచ్చు. అటువంటప్పుడు బొటనవేలి ముద్ర తీసుకుంటారు. కనుక దీనివల్ల ఏదో అమర్యాద చేసినట్లు కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—కౌన్సిల్‌కు సంబంధించిన పట్టభద్రులకు కూడా ఇది వర్తిస్తుందా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—సర్వసాధారణంగా అన్నిటికి ఇది అప్లయి అవుతుంది.

శ్రీ ఎస్. చంద్రమౌళి (చీరాల) :—నో టూ థంబ్ ఇంప్రెషన్స్ ఆర్ ఐడెంటికల్ అనే సిద్ధాంతం ప్రకారం ఒక పర్సన్‌ను ఐడెంటిఫై చేయడానికి ఈ పద్ధతి పెట్టారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అది కూడా అయివుండవచ్చు. కాని సంతకం కాని, బొటనవేలి ముద్రకాని ఏదో ఒకటి తీసుకుంటారు. బొటనవేలి ముద్ర

కంపల్సరికాదు. మొత్తం బ్యాలెట్ పేపర్ ఎంత వుండాలి, ఎలా వుండాలి, నెంబరు ఎక్కడ వుండాలి, లైన్స్ ఎక్కడ వుండాలి, ఎంత మందంవుండాలి అనే అన్ని విషయాలు రూల్స్ ప్రకారం నిర్ణయించారు.

Repairs to the Breached Tanks in Mahaboobnagar Dist.

2—

*8205 Q —Sri M Jayaramulu—(Wanaparthy) :—Will the Minister for Minor Irrigation be pleased to state

(a) whether it is a fact that an amount of Rs 8 lakhs allotted for repairs to the breached tanks and feeder channels in Mahaboobnagar District for 1979–80 has been lapsed,

(b) if so, who are responsible for it,

(c) whether there is any proposal to complete the repairs to the breached tanks and feeder channels, and

(d) If so, when?

చిన్నతరహా నీటిపారుదలశాఖా మంత్రి (శ్రీ సి. దాస్):–

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) అవునండీ.

(డి) నిధుల పరిస్థితి మెరుగుపడినప్పుడు మరమ్మతులు చేపట్టబడతాయి.

శ్రీ ఎం. జయరాములు :–అధ్యక్షా! ఎ, బి సమాధానం చెబుతూ లేదు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మైనరు యిరిగేషను క్రింద 8 లక్షల రూపాయలు మురిగిపోయినవి. వారికి సరైన సమాచారం అందిందో లేదో తెలియదు. మాకు తెలిసినంతవరకు 8 లక్షలు పోయినవి. చాలా సంవత్సరాలు అయినా మరమ్మత్తు చేయడానికి నిధులులేవు అంటున్నారు. అది ప్రజలయొక్క జీవనోపాధికి సంబంధించిన విషయం. ఫీడరు ఛానల్సు పది సంవత్సరాలనుండి అట్లాగే వున్నవి. నిధులు సేకరించి మరమ్మత్తులు చేస్తారా?

శ్రీ సి. దాస్ :–8 లక్షల రూపాయలు లాప్స్ అయినవేది కాదు. 1979 మే/నవంబరు నెలల్లో సైక్లోను వచ్చినప్పుడు సుమారు 213 చెరువులు బ్రీచ్ అయినవి. వాటికి 160 లక్షల రూపాయలు ఎస్టిమేట్ చేశారు. ఇప్పటికి 172 చెరువులు మరమ్మత్తు చేశాము. 135 లక్షలు ఖర్చుపెట్టారు. ఇంకా 83 పనులు చేపట్టడం జరిగింది. మిగతా 18 పనులు నిధులు ఆధారంగా చేసికొని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ యం. జగన్నాధం:— ఇప్పుడు జయరాములుగారు ఒక పథకం గురించి అడిగారు. నిర్దేశించిన పథకం ప్రకారం సొమ్ము ఖర్చు చేయకపోతే కారకులైన అధికారులమీద చర్య తీసుకోడానికి నిబంధనలు వున్నవా? లేకపోతే అటువంటివి రూపొందిస్తారా?

శ్రీ సి.దాస్ :-ఏ పనికి కేటాయించిన ధనం దానికే వినియోగిస్తారు. కాని కొన్ని కారణాలవల్ల- యిన్వెస్టిగేషను లేక ఏదైనా యిబ్బందుల కారణం చేత-పని నిలిచిపోవడం జరుగుతుంది. ఆ నిధులు వేరే విధంగా డైవర్టు చేస్తారు-కొన్ని నిధులు మాత్రమే-కాని డి.పి.ఎ.పి. ఐఆర్ డ్రాట్ పనులకు కేటాయించిన నిధులను మాత్రం డైవర్టు చేయడానికి లేదు. అధికారులు నిర్లక్ష్యం చేసినప్పుడు తప్పకుండా చర్య తీసుకోడానికి వీలుంది.

శ్రీ యం. ఓయురాములు:- సైక్లోనులో గండ్లు పడిన చెరువులను మరమ్మత్తు చేశామంటున్నారు. ఎన్నో ఫీడరుచానల్సు మరమ్మత్తులులేక అట్లాగే వుండిపోయినవి. గుడిబండ చెరువు గండ్లుపడినది, మొరం కేసిన్ చేయాలి, కమాలుద్దీన్‌పురం, నాగసముద్రం, అలుగు రివిట్‌మెంటు చేయాలి. జీనురాల చెరువు ఫీడరు చానలు రెండు మైళ్లపొడవున గండ్లు పడి వుంది, దానిని బాగుచేయాలి. అట్లాగే పెద్దగూడెం, తవుడుబండ చెరువులు, కడకుంట్ల చెరువులను బాగుచేయాలి. మట్టిగడ్డ చవుడుతో వుంది, వాటిని మరమ్మత్తు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ సి. దాస్ : - వారు ఆవేదనతో చెబుతున్నారు. వారి నియోజక వర్గములో 14 ఫీడరు ఛానల్సు చెడిపోయినవి. రైతులు రిపేర్సు చేసుకొని పంటకు యిబ్బంది లేకుండా చేసుకున్నారు. డిపార్టుమెంటు చేస్తుంది. నిధులు తక్కువ వున్నందున చేయలేక పోయాము. మార్చి లోపల చూస్తాము. వారు చెప్పిన పనులు గుర్తుపెట్టుకొని చూస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—1979-80వ సంవత్సరములో ఆ జిల్లాకు ట్యాంక్స్ రిపేర్సు అండ్ రెస్టోరేషను పద్ధతిపైన ఎంత కేటాయించారు? ఎంత ఖర్చు పెట్టారు ?

శ్రీ సి. దాస్ :- సైక్లోనులో దెబ్బతిన్న వాటి కొరకు దాదాపు 160 లక్షలు ఎస్టిమేట్ చేశారు-రిపేర్సు చేయడానికి. 213 పనులలో 172 పనులు చేపట్టి 135 లక్షలు ఖర్చు పెట్టారు. ఇంకా యిప్పుడు 24 లక్షలు కావాలి. నిధులు లేవు. డబ్బులు వస్తేగాని పనులు జరగవు.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :- గౌరవసభ్యులు సైక్లోను వర్క్సు గురించి ప్రశ్న అడిగారనుకొని మంత్రిగారు సైక్లోను వర్క్సును దృష్టిలో పెట్టుకొని సమాధానం చెబుతున్నారు. అది కరక్టుకాదు. డి, కి సమాధానం చెబుతూ డబ్బులు వున్నప్పుడు చూస్తాం అన్నారు. మన రాష్ట్రములో రెండు రకాల ప్రాంతాలు వున్నవి. మేజరు ప్రాజెక్టులు వున్న ప్రాంతం, లేనటువంటి ప్రాంతాలు వున్నవి. అలాంటివి లేనటువంటి ప్రాంతం మహబూబ్‌నగర్ జిల్లా. మైనరు యిరిగేషను క్రింద నిధులు కేటాయించేప్పుడు ఏ పద్ధతి ప్రకారం ఏ కొలమానం ప్రకారం జిల్లావారీగా యీ నిధులు కేటాయిస్తున్నారు ?

శ్రీ సి. దాస్ :— మేజరు యిరిగేషను వుండే ప్రాంతాలలో మైనరు యిరిగేషను డబ్బులు వినియోగించే పద్ధతి వుండనే వుండదు. డ్రాట్ ఏరియాస్‌లో మైనరు ఇరిగేషను ఎక్కడ అవసరంవుంటే అక్కడ నిధులు కేటా

యించడం పనులు చేయడం జరుగుతోంది. ఎక్కడెక్కడ ఎంత కేటాయిం చారనే డిటేల్సుకావాలంటే సెపరేట్ ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి:—రిపేర్సు అవసరమున్న అన్ని బ్రీచ్డ్ ట్యాంక్సు గురించి ప్రశ్న వేయబడింది. కాని వారి సమాధానం సైక్లోన్ వర్క్సుగురించి కవరు చేస్తున్నది. మహబూబ్‌నగరు జిల్లాలో ఎన్నో బ్రీచ్డ్ ట్యాంక్సు వున్నప్పుడు స్పెషల్ ఎలాట్‌మెంటు ఎందుకు చేయలేదు?

శ్రీ సి. దాస్:– అక్కడేకాదు, ఎన్నోచోట్ల బ్రీచ్ అయినవి. ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోకూడా బ్రీచ్ అయిన చెరువులు వున్నవి. సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన డబ్బును ఎక్కడెక్కడ ఎంతవరకు కేటా యించారో అది ఖర్చు పెట్టాము. రిపేర్సు చేస్తున్నప్పుడు హెచ్చు తగ్గులు వస్తాయి, డబ్బు చాలదు. తరువాత చేయవలసిన అవసరం వుంది.

శ్రీ డి. చినమల్లయ్య:–మంత్రిగారు చాలా చెరువులకు గండ్లు పడినవి అని చెప్పారు. ఒక చెరువుకు గండి పడితే యిన్ని రోజుల్లో చేయాలని నిబంధన, ఆలోచన వుందా? గండ్లు పడిన ఎన్నిరోజులకు చేస్తారు, వెంటనే మరమ్మత్తు చేయకపోతే ఎట్లా?

శ్రీ సి. దాస్:–వర్షాలు, వరదలు వచ్చినప్పుడు తెగిపోతాయి, వెంటనే చేయడానికి వీలుండదు. రింగ్ బండ్‌వేసి ప్రొటెక్ట్ చేస్తారు. వర్షాలు నిలిచిన తరువాత రిపేర్సు చేస్తారు.

శ్రీమతి జి. ధనసూర్యవతి:–ప్రభుత్వం డబ్బు లేదంటున్నది. సైక్లోను వచ్చినప్పుడు నదులు పొంగినప్పుడు గండ్లు పడితే ప్రజలు చావవలసిందేనా, ఎప్పుడు రిపేరు చేస్తారు?

శ్రీ సి. దాస్:–ఇప్పటివరకు చేసినవి చేయడం జరిగింది. తరువాత సంవత్సరం మిగతావి చేపట్టడం జరుగుతుంది.

శ్రీమతి జి. ధనసూర్యవతి:–అప్పటివరకు ప్రజలు ఏమి అవుతారు?

శ్రీ సి. దాస్:– గౌరవ సభ్యురాలు కృష్ణాజిల్లాకు చెందినవారు, ఆ జిల్లాలో ఏ చెరువుకు గండిపడింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:–81వ సంవత్సరం పోయి 82 రాబోతుంది. ప్రశ్న 79 కి సంబంధించింది. 79 నుండి 82 వరకు నాలుగు సంవత్సరాలు అయినా గండ్లు పూడ్చడానికి డబ్బులేదంటే ప్రభుత్వం ప్రజలపట్ల ఎంత శ్రద్ధ తీసు కుంటున్నది దాని ముఖానే కనబడుతున్నది. ఇంకో మంత్రిగారు వచ్చిన తరువాత గండ్లు పూడుస్తారా?

శ్రీ సి. దాస్:–చాలావరకు రిపేర్సు జరిగిపోయినవి.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి:–మంత్రిగారు మారిపోతే ప్రయోజనం లేదు. మంత్రివర్గం మారాలి.

శ్రీ సి. దాస్ :- ఈ సైక్లోన్ డబ్బు కేంద్ర ప్రభుత్వం రెండు దఫాలుగా కేటాయించింది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- సైక్లోన్ గురించి తెగినవాటి గురించి మాత్రమే వారు చెబుతున్నారు. మామూలుగా గండ్లు పడినవికూడా ఉన్నాయి. 4 సంవత్సరాల క్రింటట తెగిన గండ్లుకూడా ఉన్నాయి. అటువంటప్పుడు మంత్రిగారు ఆ విధంగా సమాధానం చెప్పడం భావ్యంకాదు. 1979 నుంచి 1981 వరకు తెగిన గండ్లు కొన్ని అలాగే ఉండిపోయినాయి. ఆ విధంగా 4 సంవత్సరాలు అయినా వాటిని పూడ్చకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ సి. దాస్ :- అటువంటివి ఏమైనా ఉంటే వ్రాసి ఇప్పండి చూస్తాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- సి, కి సమాధానం చెబుతూ డబ్బు ఉన్నప్పుడు చూస్తాము అని మంత్రిగారు చెబితే ఇక నేను ఏమి వ్రాసి ఇవ్వాలి.

శ్రీ సి. దాస్ :- డబ్బు కొరత ఉందని నేను మొదటే చెప్పాను. సైక్లోన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రెండు దఫాలుగా ఇచ్చింది. మేము మహబూబ్‌నగర్‌కు డబ్బు ఇవ్వడం జరిగింది. ఇచ్చినది పూర్తిగా ఖర్చు పెట్టారు. చాలావరకు పనులు అయినాయి. కొన్ని ఫీడర్ చానల్సును రైతులే స్వయంగా చేసుకొనడం జరిగింది. ఇప్పుడు నీరు పారుతున్నది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- అధ్యక్షా! పాయింటు ఆఫ్ ఆర్డరు. మేము ఎన్ని సార్లు చెప్పినా మంత్రిగారు సైక్లోన్ వర్క్సు గురించి మాత్రమే చెబుతున్నారు. Mr. Deputy Speaker, Sir, you may kindly read the question. It concerns breach of all tanks; it does not concern tanks that were breached under cyclone works. సైక్లోన్‌కు కేంద్ర ప్రభుత్వం రెండు దఫాలుగా డబ్బు ఇచ్చింది, ఇన్ని వర్క్సు చేయవలసి ఉండగా ఇన్ని వర్క్సు చేసామని చెబుతున్నారు. You may kindly direct the Minister to give the proper answer. If he does not have the answer, you may postpone the question.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :- మహబూబ్‌నగర్ జిల్లాలో సైక్లోన్ లేనప్పుడు కూడా గండ్లు పడుతున్నాయా?

SRI S. JAIPAL REDDY :- I am amazed at the ignorance of the Minister. Tanks can be breached without cyclone also when there were heavy rains.

MR. DEPUTY SPEAKER :-When I was calling Mr. Vasudeva Rao, you have deviated my attention. You were successful atleast to that extent. There is no point of order.

శ్రీ ఎ. వాసుదేవరావు :- గండ్లుపడిన చెరువులకు మరమ్మత్తు చేయాలనే అభిప్రాయం అందరూ వ్యక్తంచేస్తున్నారు. ఇది చాలా సీరియస్ మేటరు. కాబట్టి ఒక ప్రత్యేకమైన కార్యక్రమం తీసుకొని ఈ ఆర్థిక సంవత్సరాంతాని కల్లా వాటినన్నింటిని పూర్తిచేస్తామని ఒక ఎస్యూరెన్సు ఇస్తారా?

శ్రీ. సి. దాస్ :–అటువంటి ఎస్యూరెన్సు ఇవ్వడానికి ఆస్కారం లేదు. వాటికి మార్చిలోగా డబ్బువచ్చే ఆస్కారం కనిపించడంలేదు. వచ్చే సంవత్సరం ఏమైనా డబ్బు వస్తే వాటిని చేసే పరిస్థితి ఉంటుంది.

### Increase of Compensation Amount to the Victims affected by Calamities.

3—

*8232 Q.—Sri B R Doraswamy Naidu, (Kuppam) –Will the Minister for Revenue be pleased to state:

3— (a) whether there is any proposal to raise the compensation amount of Rs. 150 to each victim affected by calamities like Fire Accidents etc. in view of the increase in prices every year; and

(b) if so, the quantum of amount to be raised?

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి) :–(ఎ), (బి) అగ్ని ప్రమాదాలకు గురిఅయిన వారికి ఇస్తున్న నష్టపరిహారాన్ని రూ. 150 నుండి రూ. 250 వరకు పెంచుతూ ఉత్తరువులు జారీచేయడం జరిగింది.

శ్రీ ఎమ్. ఓంకార్ :–ఆ ఉత్తర్వులు ఎప్పుడు జారీ చేసారు? ఇప్పుడు పెరిగిన ధరల దృష్ట్యా తాటాకులు మొదలైనవి కొనుక్కొనడానికి ఆ మొత్తం సరిపోదు. కనుక దానిని పెంచుతారా?

శ్రీ ఎన్.జనార్ధన రెడ్డి :–150 రూపాయల నుండి 250 రూపాయలవరకు పెంచాము. దానిని ఇంకా పెంచాలని గౌరవ సభ్యులు అంటున్నారు. దీనితో 150 రూపాయలు క్యాష్ ఇచ్చి 100 రూపాయలు కన్సెషన్ రేటుతో ఫారెస్టు మెటీరియల్ సంపాదిస్తున్నారు. మన హౌసింగు స్కీమువారు రెగ్యులర్‌గా వారికి ఇళ్ళుకూడా కట్టిస్తున్నారు. కనుక వారికి అటువంటి ఇబ్బంది ఏమీలేదు.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :–ఈనాడు 100 తాటాకుల ఖరీదు 30 రూపాయలు. 25 బొంగులు 20 రూపాయలు. ఈనాడు వారికి హట్ ఇన్స్యూరెన్సు చేస్తామనే శుష్క వాగ్దానాలు చేస్తున్నారు. కాని హట్ ఇన్స్యూరెన్సు లేదు. ఇల్లు కాలిపోయినవారు ప్రభుత్వం ఇచ్చే 250 రూపాయలతో ఏమీ కట్టుకో లేరు. కనుక వారికి కనీసం 500 రూపాయలు అయినా ఇవ్వడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :–గౌరవ సభ్యులు చెప్పినదానితో నేనుకూడా ఏకీభవిస్తాను. ధరలు పెరిగాయి, ప్రభుత్వం అంతా భరించలేదు. అందుకే ప్రతి గుడిసెకు ఇన్స్యూరెన్సుచేసి అందులో సగం ప్రభుత్వం కడుతుంది, మిగిలిన సగం వారినుంచి రాబట్టడానికి కృషి చేస్తాము. ప్రభుత్వమే అంతా ఆదుకోవాలంటే కష్టం అవుతుంది.

శ్రీ డి. చినమల్లయ్య :–గుడిసెలు వేసుకొనడానికి 400 రూపాయలు ఇస్తున్నాము కనుక దీనిని 400 లకు పెంచడానికి ప్రయత్నం చేస్తామని

ఇదివరకటి సెషనులో మంత్రిగారు చెప్పడం జరిగింది. ఇప్పుడు ఆమాటను నిలబెట్టుకోవడానికి అయినా ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి :- గౌరవసభ్యులు చెప్పేది హౌసింగు శాఖవారు చూస్తారు. ఇప్పుడు నేను చెప్పేది 250 రూపాయలు ఎక్స్‌గ్రేషియా పేమెంటు. దానికి, దీనికి సంబంధం లేదు.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ :- ఈ అగ్ని ప్రమాదాలవల్ల ప్రభుత్వానికి ఖర్చు. తరువాత ప్రభుత్వం ఇచ్చినటువంటి డబ్బుతో వారు కప్పు వేసుకోలేని పరిస్థితి ఒకటి ఉంది. మునిసిపల్ పరిధిలలో ఇన్స్యూరెన్సు స్కీము పెట్టారు. దానిని గ్రామీణ ప్రాంతాలకు కూడా వర్తింపజేస్తారా? 150 రూపాయలు క్యాష్, 100 రూపాయలు మెటీరియల్ కాంపొనెంటు క్రింద ఇస్తామని అన్నారు. ఆ 100 రూపాయలు కూడా క్యాష్‌గా ఇస్తారా?

శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి :— ఈ ఇన్స్యూరెన్సు స్కీమును గ్రామీణ ప్రాంతాలకు వర్తింపజేయాలని అన్నారు. ఇది పంచాయతీ సమితి అధ్యక్షుల సమావేశంలో కూడా చర్చించడం జరిగింది. ఇది రెవిన్యూ వారు చేయాలా, పంచాయతీరాజ్ వారు చేయాలా అనే ఆలోచన చేస్తున్నాము. 100 రూపాయలతో 200, 300 రూపాయల విలువచేసే మెటీరియల్ ఇస్తారు కనుక కైండులో ఇస్తేనే మంచిదనే ఆలోచనతో ఆవిధంగా చేసాము.

శ్రీ జి. లచ్చన్న :- అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వారికి కొంత క్యాష్ రూపంలోను, కొంత కైండు రూపంలోను ఇస్తామని అంటున్నారు. ఇళ్ళు కప్పుకునే ఫైర్ ప్రూఫ్ మెటీరియల్‌కు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తే బాగుంటుంది. ఇన్స్యూరెన్సు ప్రీమియం కట్టలేనివారు చాలామంది ఉంటారు. వారంతా ఏ రోజు కూలి ఆ రోజు చేసుకుని బ్రతికేవారు. కాబట్టి ప్రభుత్వం వారిమీద భారం వేయకుండా పూర్తి ప్రీమియం ప్రభుత్వమే కట్టేదానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి :— సగము వారి దగ్గరనుంచి రాబట్టుకోడానికి ప్రయత్నం చేస్తాము. తరువాత ఫైర్ ప్రూఫ్ సొల్యూషన్ ఒకటి కనిపెట్టారు. దానిని అప్లయిచేస్తే తాటాకులు కూడా కాలవు. ఇప్పుడు అది ఎక్స్‌పెరిమెంటల్ స్టేజిలో ఉంది. దానిని ఉపయోగించి చేయడానికి చూస్తాము.

## Tax on Uncultivable Lands

4—

*8139 Q.— Sri V. Ranga Rao (Bander) :—Will the Minister for Revenue be pleased to state:

(a) the period from which the Act, enabling the levy of tax on lands which have not been cultivated, is in force in Andhra Pradesh;

(b) whether demand notices have been served to those who have to pay tax, stating the amount they have to pay as per the provisions of the Act;

(c) whether it is a fact that provision has been made in the Act, to prefer an appeal to the Tahsildar;

(d) whether it is a fact that tax for eleven years is being collected in lumpsum, without serving demand notices;

(e) if so, the reasons therefor; and

(f) the reasons for not following the provisions of the Act?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి :—(ఎ) 1963, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూముల శిస్తు చట్టము 1963, జూలై 1వ తేది నుండి అమలులోనికి వచ్చింది.

(బి) వ్యవసాయేతర భూమి కలిగివున్న యజమాని కట్టవలసిన శిస్తును తగు రీతిగా నిర్ణయించిన తరువాత ఆ మొత్తమును తెలియజేస్తూ ఒక డిమాండు నోటీసును ఆయనకు అందజేయాలని ఆ చట్టపు 4వ విభాగం నిర్బంధిస్తున్నది.

(సి) అవునండి.

(డి) లేదండి.

(ఇ) (ఎఫ్) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అసలు దాని ప్రయోజనం ఏమిటి? హైదరాబాదు సిటీలో నాన్ అగ్రికల్చరల్ టాక్సు వసూలు చేస్తున్నారు. మున్సిపాలిటీలలో వసూలు చేస్తున్నారు. ఇట్లా ఈ విపరీతమైన పన్ను వేసే పద్ధతి ఈ నాగరికతా కాలంలో అనవసరం. వ్యవసాయం చేసే ప్రాంతంలో పన్ను వేయడం అర్థం ఉంటుంది గాని పట్టణాలలో కూడా దీనిని వసూలు చేయడం జరుగుతూ ఉంది. ప్రభుత్వం దీనిని పునరాలోచన చేస్తుందా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :-అది ప్రభుత్వానికి ఆదాయంకోసం. దీనిని లోకల్ బాడిస్‌కి ఇచ్చివేయాలని ఈ ఆదాయం వారికి ఇచ్చివేసినట్లయితే వారి ఆదాయం పెరుగుతుందని ఆలోచిస్తున్నాము. లోగడ ఒక గౌరవ సభ్యులు దీనిని మాఫిచేయాలని చెప్పారు. దీనిని నివాస గృహాలకు వేయకుండా ఇండస్ట్రీస్‌గా వాడుకునే భూములకు మాత్రమే వేస్తాము. అట్లా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :-అట్లా ఎప్పుడు ఉత్తర్వు చేసింది. దాని డేటు చెబుతారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :-డేటు నాకు తెలియదుగాని జి.ఓ. కాపీ పంపుతాను.

(Questions 5 and 6 postponed.)

Misappropriation of Funds by the President Telangana Fishermen Central Co-operative Society, Hyderabad.

7—

*8042-(N)—Q.—Sarvasri Poola Subbaiah (Markapur), D. Chinamallaiah (Indurthy), Ch. Vittal Reddy (Narasapur), and S.R.T.P.S. Veerapa Raju (Salur-ST.) :-Will the Minister for Fisheries be pleased to state :

*(a)* Whether it is a fact that Gangaputra Sangam, Hyderabad presented a memorandum to the Chief Minister on 11-3-1981 alleging misappropriation of Rs. 5 lakhs by Sri Y. Satyanarayana, the President, Telangana Fishermen Central Co-operative Society Ltd., Hyderabad;

*(b)* If so, what action has been taken against him; and

*(c)* Whether it is a fact that he has been sent to South Korea to participate in a seminar on 'Functioning of Fishermen Co-operative Societies' and their development ?

మత్స్యశాఖా మంత్రి (శ్రీ గోకా రామస్వామి) :–(ఎ) అవునండీ.

(బి) ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగము క్రింద ఆరోపణలపై విచారణ జరుపడం కోసం పదవిరీత్యా సహకార సంఘాల జాయింటు డైరెక్టరు అయిన హైదరాబాదులోని మత్స్యశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరుకు అది పంపబడింది.

(సి) హైదరాబాదులోని తెలంగాణా మత్స్యకారుల కేంద్ర సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ వై. సత్యనారాయణగారు దక్షిణ కొరియా, జపాను సందర్శించారు. అయితే వారి పర్యటనను అంతర్జాతీయ సహకార మైత్రీ సంఘం వారు ఏర్పాటు చేసారు. ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు.

శ్రీ జి. లచ్చన్న:— దీనికి టైము లిమిట్ పెట్టి విచారణ పూర్తి చేయిస్తారా? ఎంత టైము పెడతారు?

శ్రీ గోకా రామస్వామి:— అతి త్వరలో చేస్తాము.

శ్రీ జి. లచ్చన్న:— అతిత్వరలో అనే మాట పొలిటీషియన్స్ వాడుకునేది. అట్లా కాకుండా ఒక టైము లిమిట్ పెట్టి ఆ విచారణ పూర్తి చేస్తారా?

శ్రీ గోకా రామస్వామి :—అతిత్వరలో అంటే చాల తొందరగా అని అర్థము. కొన్ని నెలలే గాని సంవత్సరాలు మాత్రం కాదు.

Sri S. Jaipal Reddy:— Years can be translated into months also.

మార్చిలో మెమోరాండం యిస్తే ఇప్పుడు విచారణ అవుతూ ఉంది అంటే ఎప్పుడు అంటే అతి త్వరలో అని అంత అలక్ష్యంగా చెప్పడం సమంజసంకాదు.

శ్రీ ఎ. వాసుదేవరావు:-విచారణ ఏ దశలో ఉంది? విచారణలో తేలిన అంశాలు ఏమిటి?

Sri Goka Ramaswamy:— The enquiry has come to the final stage. The report will be submitted as quickly as possible.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:-ఈ 5 లక్షల రూపాయలు అధ్యక్షులకు ఏలా వచ్చింది? ఏ పద్ధతిలో దుర్వినియోగం చేశారు?

Sri Goka Ramaswamy:— That is being enquired.

శ్రీ జి. అప్పన్న:- 5 లక్షల అపహరణ చేయగలిగినవాడు చాల శక్తిపరుడినా, చాల సమర్థుడినా వారిని కోరియా పంపించారు?

Mr. Deputy Speaker:— He was sent by some other agency; not by the Government

Sri Goka Ramaswamy:— He was not sent by the Government.

Construction of Fly-over Bridge Near Arundelpet in Guntur.

8—

*8037-(X)-Q—Sri L. Eswara Rao (Guntur-I).—Will the Minister for Municipal Administration be pleased to state:

*(a)* Whether there is any proposal to construct a Fly-over Bridge near Arundelpet in Guntur; and

*(b)* If so, when the work will be commenced?

మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి—(శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి):

(ఎ) లేదండీ

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎల్. ఈశ్వరరావు:—ఇప్పుడు జనాభా బాగా పెరిగింది. ట్రాఫిక్ జామ్ అయిపోతూ ఉంది. చాల ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ ఒక బ్రిడ్జి చాలా అవసరము. బీబీనగర్-నడికూడి రైల్వే లైను పూర్తి అయినప్పుడు కూడా గుంటూరు పట్టణానికి రెండు ఓవర్ బ్రిడ్జిలు అవసరమవుతాయి. అందుచేత దీనిని ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి:—ఎక్కడైతే రైల్వే ఓవర్ బ్రిడ్జి అవుతుందో అక్కడనే 250 గజాల దూరములో వీరు బ్రిడ్జి అడుగుతున్నారు. అటువంటి ఆలోచన లేదు. Amaravathi Urban devlopment Authority is doing the survey near R.T.C. Bus stand, near Municipal Office, near Municipal Travellers' Bungalow and near Naz Talkies. We will take them up as soon as possible.

శ్రీ ఎల్. ఈశ్వరరావు:-ట్రాఫిక్ బాగా జామ్ అయిపోతూ ఉంది. ఫ్లోటింగ్ పాపులేషన్ ఎక్కువ అయింది. కనీసం మంత్రిగారు పరిశీలిస్తాము అని అయినా చెప్పడంలేదు.

మంత్రిగారు దీనిని పరిశీలించాలని కోరుతున్నాను. మున్సిపల్ అధికారులను పంపించి దీనిని పరిశీలించడానికి యేర్పాటు చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:— You do it, Madam. He wants investigation to be done.

Smt. B. Sarojini Pulla Reddy:— I do not want to answer vaguely. If we have to do something, we must tell. Otherwise, the Hon. Member would not believe me.

Mr. Deputy Speaker:— Question No. 9 standing in the name of Sri B. Niranjana Rao and question No. 10 standing in the name of Sri Santhosh Reddy are postponed.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### Opening of a Fire Station at Wanaparthy.

1—

8035-Y Q.— Sri M. Jayaramulu:—Will the Chief Minister be pleased to state:

Whether there is any proposal to open a Fire Station at Wanaparthy?

A.—Yes, Sir.

### Acceptance Of Tenders By The E.F., Thammileru Reservoir Project Division

2—

8256 Q.— Sarvasri N. Venkata Subbaiah and G. Ramasubba Reddy :—Will the Chief Minister be pleased to state.

(a) the amount of miscellaneous expenditure being incurred monthly by the Executive Engineer of the Thammileru Reservoir Project Division in Eluru Circle on the said Project;

(b) the name of contractors who have applied in reply to the Tenders called for by the Executive Engineer, T.R.P. Division, Eluru Circle for the year 1979-80 and 1980-81 for transports (Lorries) cement from Vizag to T.R.P. Division, Nagireddygudem;

(c) Whether the tender notices have been issued to all the contractors or not;

(d) the number of contractors for whom the Executive Engineer has paid excess percentage and less percentage; and

(e) if so, what is the reasons for paying excess percentage therefor?

A.—(a) The average monthly expenditure under 'O' miscellaneous head since 3/70 to 3/81 is Rs. 16,931 per month.

(b) No tenders for conveyance of cement from Vizag port to Thammileru Reservoir Project Stores, Nagireddygudem, were called for during the year 1979-80. Three tenders have been called for during the year 1980-81, as detailed below :—

| Tender Notice No. | Names of the applicants, who have applied |
|---|---|
| 1/80-81 | (1) Sri S. V. Krishna Reddy, Contractor. |
| | (2) Sri D. Narasimha Rao, Contractor. |
| 4/80-81 | (1) Sri D. Narasimha Rao, Contractor. |
| | (2) Sri Ch. Chenna Reddy, Contractor. |
| 6/80-81 | (1) Sri D. Narasimha Rao, Contractor. |
| | (2) Sri N. V. Reddy, Contractor. |
| | (3) Sri B. Raghupathi Reddy, Contractor. |
| | (4) Sri J. Ramakrishna Raju, Contractor. |

(c) Yes, Sir. Tender notices have been issued.

(d) Excess percentage—two tenders.

Less percentage—one tender.

(e) Tenders have been called for and the lowest tender in each case has been accepted by the Executive Engineer, Thammileru Reservoir Project Division, Nagireddygudem as they are within his powers.

Supply Of Pass Books To Ryots In Bandar And Bantumilli Taluks

3—

8044-A Q.—Sarvasri B. Niranjana Rao and V. Padma Raju:—Will the Minister for Revenue be pleased to state :

(a) the number of villages supplied with the pass books to ryots in Bandar and, Bantumilli taluks ;

(b) the number of ryots supplied with pass books ; and

(c) whether there are any complaints regarding omissions in the pass books ?

A.—(a) 71 villages in Bandar taluk and 45 villages in Bantumilli taluk have been supplied with the pass books for distribution to the ryots.

(b) 8,600 ryots in Bandar taluk and 6,400 ryots in Bantumilli taluk have been supplied with pass books.

(c) No, Sir, so far as the above two taluks are concerned.

## Compensation To The Fire Victim Families of Vijayawada

4—

4874-O Q.—Sri Pothina Chinna :—Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that two children belonging to two different labour families were charred to death consequent on the fire accident to their huts during 1978 in Municipal ward No. V of Vijayawada ;

(b) if so, whether the families have been given any compensation ; and

(c) if not, the reasons therefor?

A.—(a) Yes, Sir.

(b) No, Sir.

(c) As the two children are non-earning members being aged below 2 years, no ex-gratia relief was sanctioned.

## Cyclone Damage Repairing Works In Nellore And Prakasam Districts

5—

6535 Q.—Sri M. Venkaiah Naidu :—Will the Minister for Revenue be pleased to state :

(a) Whether it is a fact that the repair work to the roads, school buildings and tanks damaged due to the cyclone in Nellore and Prakasam districts in the year 1979 has been discontinued in the middle ;

(b) if so, the reasons therefor ;

(c) whether separate statements of the works for which administrative sanction for taking them up in the second and third phases in each of the above districts has been obtained will be placed on the Table of the House; and

(d) whether the Government will take necessary sanction atleast now to take up these works?

A.—(a) and (b) Yes. It is a fact that all the Cyclone Damage Repair Works could not be completed in all respects. Such of the works which were not completed were reported to have been closed at a safe stage, after spending the amount specially sanctioned for this purpose.

(c) The Cyclone Damage Repair Works were not proposed to be taken up in a phased programme.

(d) The concerned Chief Engineers were instructed to complete the spill-over works by meeting the expenditure from the normal Plan/non-plan budget of the concerned Department.

## Outer Ring Road For Vijayanagaram Town

6—

8128 Q.— Sri P. Ashok Gajapathi Raju :— Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that Sri P. Sambasiva Raju, M.L.A. and Sri P. Ashok Gajapathi Raju, M.L.A. represented of the need for an Outer Ring Road for the Vijayanagaram Town and that the Department estimated the project to cost rupees sixty lakhs ;

(b) whether it is also a fact that due to the huge cost of the project it could not be taken up for execution in a single year:

(c) whether the Government are going to take up the project in three or four stages and if so the details thereof; and

(d) if not, the reasons for not taking up this project?

A.—(a) Yes, Sir. The work was estimated at Rs. 69.50 lakhs.

(b) Yes, Sir.

(c) No, Sir. There are no proposals at present to take up this project.

(d) There is no merit in the proposal and it is also difficult to consider the proposal due to paucity of funds.

## Taking Over The Road From Gopuvanipalem To Ventrapragada By The Roads And Buildings Department

7—

8257 Q.— Sri V. Sobhanadreeswara Rao :—Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether there is a proposal before the Government to take over the Road from Gopuvanipalem to Ventrapragada in Krishna district now under the Panchayati Raj Department to the control of Roads and Buildings Department; and

(b) if so, when the Road will be taken over?

A.—(a) No, Sir.

(b) Does not arise.

## Plantation Of Sapling Between Bandar and Vijayawada

8—

8138 Q.—Sri V. Ranga Rao :—Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that Sapling have been planted on either side of the road between Bandar and Vijayawada ;

(b) the number of saplings planted ;

(c) the number of them survived ; and

(d) the expenditure incurred for planting and protecting the said saplings?

A.—(a) Yes, Sir.

(b) 3,251

(c) 2,763

(d) Rs. 97,244.

Repairs To Family Planning Centre Buildings In The State

9—

2719 Q.—Sri D. China Mallaiah :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) the number of Family Planning Centre Buildings constructed in the State and their condition ; and

(b) whether there is a proposal before the Government to get them repaired in case they are damaged and to put them in use?

A.—(a) 127 Rural Family Welfare Centres and 1,205 sub-centres were constructed. 115 Rural Family Welfare Centres constructed by Panchayati Raj Department require repairs. 70 and 500 sub-centres constructed by Roads and Buildings and Panchayati Raj Departments respectively require repairs.

(b) An amount of Rs. 12.00 lakhs was released during 1980-81 bv Panchayati Raj Department for repairs and maintenance of Rural Family Welfare Centres, staff quarters and sub-centres constructed by them. Similarly an amount of Rs. 90,911 was spent by the Chief Engineer (R. & B.) for maintenance and repairs of Family Planning Sub-centre Buildings during 1980-81.

Non-Supply Of Medicines To The Hospital At Yerragondapalem

10—

3933 Q.—Sri Poola Subbaiah :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that Medicines have not been supplied since two or three months to the 30 bedded Hospital at Yerragondapalem of Prakasam district; and

(b) if so, the steps taken by the Government in this regard?

A.—(a) No, Purchase of 35 items of drugs have already been effected at an approximate cost of Rs. 15,000 up to 17th February 1979 during the year 1978-79. An enhanced budget of Rs. 60,000 for 1978-79 was also released on 8th March, 1979 and Medicines worth

the entire amount were purchased for the hospital during the same year.

(b) Does not arise.

### Construction Of T. B. Hospital At B. Thandrapadu

11—

8225 Q.—Sarvasri Mohd. Ibrahim Khan and B. Seshasayana Reddy :—Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether there is any proposal to construct a T. B. Hospital at B. Thandrapadu (Kurnool) to serve the needs of the Rayalaseema region; and

(b) if so, when?

A.—(a) No, Sir.

(b) Does not arise.

### Development Of Bobbili Town Into A Tourist Centre

12—

8306 Q.—Sri K. V. Kurmi Naidu :—Will the Minister for Tourism be pleased to state:

(a) whether there is any proposal to develop Bobbili into a Tourist Centre in view of the fact that the historical pillar (Yuddha Sthambham) was created there;

(b) if so, the particulars of the same; and

(c) if not, whether the Government will reconsider to develop it into a Tourist Centre?

A.—(a) No, Sir.

(b) Does not arise.

(c) There is no proposal to develop it at present.

### Allotment Of House-Sites To Chotapally Harijans

13—

6-Y Q.—Sarvasri C. Janga Reddy and N. S. N. Reddy :-Will the Minister for Social Welfare and Harijan Welfare be pleased to state:

(a) whether it is a fact that 150 Backward Classes, Chotapally Harijan people of Wardhannapet taluk, Warangal district applied for allotment of Government land for house sites; and

(b) if so, the action taken so far?

A.—(a) 70 Scheduled Caste persons of Chowtapally village have applied for allotment of house-sites.

(b) Since there is no Government land available in the village' the Block Development Officer has initiated action to acquire patta land for provision of house-sites.

## Unused Bus Stations And Depots In Khammam District

14—

8090 Q.—Sarvasri K. Satyanarayana, M. Omkar and N. Raghava Reddy:-Will the Minister for Transport be pleased to state:

(a) whether any bus stations and depots constructed are unused in Khammam district,

(b) if so, where are they located;

(c) the number of depots not yet completed; and

(d) the reasons therefor ?

A.—(a) No, Sir.

(b) Does not arise.

(c) One.

(d) Few items of work of Bus Depot at Sathupalli were taken up, but the work has been held up owing to paucity of funds.

## Functioning Of The Local Fund Dispensaries In Podalakur Panchayat Samithi

15—

7882 Q.—Sri B. Sundararami Reddy:-Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that Rural Dispensaries at Podalakur, Nellore district (a) Virur, (b) Chittalur and (c) Chirmana villages of Podalakur Panchayat Samithi, Nellore district were closed; and

(b) if so, the reasons therefor and action taken to reopen them?

A.—(a) The Local Fund Dispensaries at Virur and Chittalur in Podalakur Panchayat Samithi are not functioning from 1976 onwards. The Dispensary at Chirmana is functioning.

(b) The reason is due to lack of sufficient funds under General Funds of Panchayat Samithi, Podalakur.

## Amount Of Different Scholarships Sanctioned For Post-Matriculation Studies During 1978-79

16—

5456 Q.—Sri M. Jayaramulu :—Will the Minister for Education be pleased to state :

(a) the amount sanctioned by the Government towards schoalrships for Post-Matriculation studies to the poor students of economically backward communities during 1978-79 ;

(b) the amount sanctioned towards special, merit scholarships;

(c) the amount sanctioned towards merit scholarships ; and

(d) the amount sanctioned towards scholarships to the poor students belonging to the enlisted backward classes ?

A.—(a) Rs. 64,12,177.

(b) Rs. 6,10,950.

(c) Rs. 50,50,450.

(d) Rs. 1,69,38,584.

## Pensionary Benefits To The Family Of Late Sri N. Veeraiah, Teacher

17—

3601 Q.—Sarvasri M. Yerraiah Reddy, M. Omkar, K. Satyanarayana and N. Raghava Reddy :—Will the Minister for Education be pleased to state :

(a) whether the Government are aware of the fact that the pension, gratuity and other emoluments to be paid to late Sri Neerudu Veeraiah, Teacher, who worked at Payakariyenambile School under Kothagudem Panchayat Samithi in Khammam district have not been paid so far to his wife though he died on 3rd May, 1969 while working at the said school, i e., even after ten years of his death ; and

(d) if so, the reasons therefor ?

A.—(a) and (b) Sri Neerudu Veeraiah, retired on 13th September, 1967 while working as an assistant at Primary School, Payakariyenambile, Panchayat Samithi, Kothagudem, Khammam district and died on 3rd May, 1968. He was a non-Government teacher. The Liberalised Pension Rules and Family Pension Rules applicable to Government servants were extended to non-Government teachers with effect from 1st April, 1973. Therefore, the family of late Sri N. Veeraiah is not eligible to any pensionary and other benefits.

## Payment Of Salaries To The Teachers of Bandaruvaripeta School

18—

56 Q.—Sarvasri M. Omkar, N. Raghava Reddy and A. Lakshminarayana :-Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Government have started a school for the children of Fishermen in January, 1977 at Bandaruvaripeta, Kalingapatnam of Srikakulam district ;

(b) whether it is also a fact that the teachers of the school are not paid salaries since the inception of the school ;

(c) if so, what are the reasons therefor ; and

(d) the action taken in this regard ?

A.—(a) Yes, Sir.

(b) No, Sir.

(c) Does not arise

(d) Does not arise.

## Protected Water Supply Scheme For Korukonda And Rajahmundry Taluks

19—

8315 Q.—Sri V. Padma Raju :-Will the minister for Rural Water Supply be pleased to state:

(a) whether there is any proposal for Protected Water Supply Scheme for about 46 Upland villages in Korukonda and Rajahmundry taluks in East Godavari district ;

(b) if so, the amount sanctioned for it ; and

(c) when protected water will be supplied to the said 46 Upland villages ?

A.—(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

## Nomination Of A Tribal Candidate As Member Of A. P. P. S. C.

20—

8040-W Q.—Sri T. Amarsingh :-Will the Minister for Tribal Welfare be pleased to state :

(a) the number of meetings held by the Andhra Pradesh Girijan Advisory Council, since its inception ;

(b) the total number of resolutions passed ;

(c) whether it is a fact that the said Council passed a resolution in their 41st meeting for providing a place for Girijans in the Public Service Commission ; and

(d) if so, the reasons for not providing a place to the Girijans in the Public Service Commission ?

A.—(a) Forty-four meetings were held by Andhra Pradesh Tribes Advisory Council since its inception.

(b) Six hundred and three.

(c) No, Sir. But in 40th meeting a resolution was passed by the Andhra Pradesh Tribes Advisory Council to recommend to the Government to nominate at least one tribal candidate as a Member of the Andhra Pradesh Public Service Commission.

(d) No tribal candidate has been nominated as Member of Andhra Pradesh Public Service Commission till now.

## ANNOUNCEMENT

Ref:— Nomination of Members to be on the Panel of Chairmen.

Mr. Deputy Speaker :— I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the IX Session :

1. Smt. D. Indira,
2. Sri B. Gnanaprakasam,
3. „ C. Narayana Reddy,
4. „ G. Mallikarjuna Rao,
5. „ Poola Subbaiah,
6. „ P. Janardhan Reddy.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE :

Andhra Pradesh Excise (Amendment) Ordinance, 1981.

Sri E. Ayyapu Reddy :- Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table copies of the following Ordinances as required under sub-clause (a) of clause (2) of Art. 213 of the Constitution of India :

1. The Andhra Pradesh Excise (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 29 of 1981).
2. The Andhra Pradesh Excise (Amendment) Amending Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 35 of 1981).

Mr. Deputy Speaker :— Papers laid

శ్రీ పి. సుందరయ్య :—పాయింట్ ఆఫ్ ఆర్డరు సార్. ఇప్పుడిది ఆర్డినెన్స్ రాజ్యమా ? లేక ప్రజాస్వామ్య పరిపాలనా అనేది తెలపాలి. ఎందు చేతనంటే గత అసెంబ్లీ సమావేశంలో మంత్రులు, లీడర్ ఆఫ్ ది హౌస్, ముఖ్యమంత్రిగారు ఆగస్టు నెలలో మరల శాసన సభ సమావేశం జరుపుతామని అన్నారు. మే 8వ తారీఖున అపోజిషన్ లీడర్స్‌ను పిలిచి ఆగస్టు నెలలో మరల సమావేశం జరుపుతామని అన్నారు. ఆగస్టు నెల అయిపోయింది. మరల సెప్టెంబరులో యీ సమావేశం పెడతామని అన్నారు. సెప్టెంబరు నెల కూడా అయిపోయింది. అక్టోబరు నెలలో కూడా సమావేశం జరుపుతామని అన్నారు. అది కూడా అయిపోయింది. తర్వాత నవంబరు 2వ తారీఖున జరుపుతామన్నారు. కాని నవంబరు 4వ తారీఖున జరిపినారు. రాజ్యాంగం ప్రకారం సంవత్సరానికి మూడు పర్యాయాలు సమావేశాలు జరపాలి. కాని యిప్పుడు 6 నెలలకు యెందుకు జరుపవలసి వచ్చింది ? 33 ఆర్డినెన్స్‌లు తీసుకువచ్చి యీనాడు శాసన సభ ముందు పెడితే శాసన సభ ఉన్నట్లా ? ఆర్డినెన్స్‌ల పరిపాలన చేస్తున్నామని చెప్పవలసి వస్తున్నది. ఈ విధంగా ఆర్డినెన్స్‌లు పెట్టడం రూల్సు ప్రకారం వ్యతిరేకం అవుతుంది. ఇది వేళా కోళంగా ఉంది. ఇది నిరుపయోగం అవుతుంది. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. మీకు మెజారిటీ ఉంది కాబట్టి 6 నెలలకు ఒకసారి మీట్ అవుతామనే దానిని ప్రొటెస్ట్ చేస్తున్నాను.

Sri E. Ayyapu Reddy :—Sir, Strictly speaking, this is not a point of order because under rule 327 : "A point of order shall relate to the interpretation or enforcement of these rules or such articles of the Constitution as regulate the business of the House and shall raise a question which is within the cognizance of the Speaker."

శ్రీ పి. సుందరయ్య :—ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేశారు. ఎమర్జన్సీలాంటి పరిస్థితులలో, శాసనసభ లేని పరిస్థితులలో యీ ఆర్డినెన్స్‌లు యిష్యూ చేసే అధికారం యే ప్రభుత్వానికి అయినా అధికారం ఉంది. కాని ఆ పరిస్థితి లేనప్పుడు వీటిని యీ విధంగా తీసుకొని రావడం యిది రాజ్యాంగానికి విరుద్ధం.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఇది రాజ్యాంగానికి కివిరుద్ధం కాదు. రాజ్యాంగ చట్టం నిర్వచించిన మహనీయులు గవర్నరుకు లెజిస్లేటివ్ అధికారాలు యిచ్చారు. యెందుకు యిచ్చినారంటే to give facility and manoeuvrability and dynamism to a State Government. ఆ రాజ్యాంగం 213 ఆర్టికల్ క్రింద ఉంది. ఆర్డినెన్స్ యిష్యూ చేయకూడదనేది యింతకుముందు సి. పి. ఐ. యే గవర్నమెంటుకు జరగలేదు. ఆర్డినెన్స్ యివ్వడం అనేది The State Government cannot be a boy on the burning deck and allow itself to be burnt by the issues which may arise when the Assembly is not in Session. This is a well recognised principle కనుక దీనిని గురించి ఆర్డినెన్స్ యిచ్చే అధికారం రాజ్యాంగ చట్టంలో మన రాజ్యాంగ చట్టం నిర్వచించిన మహనీయులు కల్పించారు. The founding

fathers of the Constitution have been wise enough to provide that constitutional provision It is quite essential for the functioning of the State to meet the exigencies of the case తర్వాత మేము యిచ్చినటువంటి ఆర్డినెన్స్‌లు 33 ఉన్నాయని చెప్పినారు. దీనిని చూస్తే 12 ఆర్డినెన్స్‌లు పంచాయితీరాజ్‌కు, 10 ఆర్డినెన్స్‌లు మున్సిపాలిటీలకు మొత్తం 22 ఆర్డినెన్స్‌లు వీటికి సంబంధించినవి. అంతేకాకుండా కోఆపరేటివ్ సొసైటీస్‌కు ఎలక్షన్ జరిపినపుడు పంచాయితి సమితికి, జిల్లా పరిషత్తులకు ప్రసిడెంట్ ఎలక్షన్ అయినప్పుడు ఎం. ఎల్. ఏ. లు డిస్‌క్వాలిఫై కాకూడదని ఆ రెండు ఆర్డినెన్స్‌లు, ఎక్సైజు శాఖకు సంబంధించిన రెండు ఆర్డినెన్స్‌లు, కమర్షియల్ టేక్సెస్, ఖాదీ అండ్ విలేజ్ యిండస్ట్రీస్ బోర్డుకు సంబంధించిన ఆర్డినెన్స్‌లు, హార్స్ రేసింగ్ అండ్ బెట్టింగ్ టేక్స్‌కు సంబందించిన రెండు ఆర్డినెన్స్‌లు దీనికి అనుబంధంగా వచ్చినాయి. మున్సిపాలిటీస్, పంచాయితీరాజ్‌కు సంబంధించిన ఆర్డినెన్స్‌ల విషయం గౌరవసభ్యులందరకు తెలుసు. 12 సంవత్సరముల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా యీ లోకల్ బాడీస్‌కు ఎలక్షన్స్ జరుపుతున్నాము. ఈ ఎలక్షన్స్ సందర్భంలో ఎస్. టి. లకు, ఎస్. సి., లకు రిజర్వేషన్ చేయువలసిన అగత్యం కలిగింది. భారతదేశంలో యే రాష్ట్రంలో యెక్కడా చేయని రిజర్వేషన్ యిక్కడచేసి చాలామంది ఎస్. సి., ఎస్. టి. లను గెలిపించుకునే అవకాశం కలిగింది. ఈ విషయంలో కొన్ని కష్టాలు వచ్చినాయి. ఈ కష్టాలను ఈ రిజర్వేషన్ విషయంతో యిబ్బందులను ఎదుర్కొనడానికి అవసరమయిన మార్పులు తీసుకురావలసిన అవసరం వచ్చింది. అవన్నీ కూడా బిల్స్ రూపములో రాబోతున్నాయి. మంత్రులు సంపూర్ణంగా వివరిస్తారు. దీనికి మనకు యిదివరకు ఉన్న సాంప్రదాయం అనుసరించి ఆర్డినెన్స్ యిష్యూ చేసినప్పుడు ఆబ్జక్ట్సు అండ్ రీజన్స్ యివ్వవలసిన పరిస్థితి ఉంది. దీనిని వివరిస్తారు. ఇది ఆర్డినెన్స్ రాజ్యం అనడం సమంజసం కాదు. దీనిలో పాయింట్ ఆఫ్ ఆర్డరు లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— పాయింటు ఆఫ్ ఆర్డరు స్పష్టంగా ఉందని మనవి చేస్తున్నాను. మన రాజ్యాంగ చట్టం నిర్వచించిన మహనీయులు లెజిస్లేటివ్ ప్రత్యేక అధికారాలు గవర్నరుకు యిచ్చేటప్పుడు కొన్ని అనివార్య పరిస్థితులలో, శాసనసభ సమావేశము ఏర్పాటు చేయుటకు సాధ్యము కానప్పుడు, గవర్నరు తన అధికారాన్ని ఉపయోగించి చట్టానికి బదులుగా ఆర్డినెన్స్‌ను ఇష్యూ చేయవచ్చు. తదుపరి సాధ్యమైనంత త్వరలో శాసన సభను సమావేశపరచి, ఆర్డినెన్స్‌ను రీప్లేస్ చేయవలసి వుంది. ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధంగా చేయాలనేది రాజ్యాంగము యొక్క ఉద్దేశము కాదు. కట్టలుగా ఒక్కసారి 33 ఆర్డినెన్స్‌లను ఇష్యూ చేయడం యావత్ భారతదేశములో ఎక్కడనూ జరగలేదు. ఆ ఘనత ఈ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకే దక్కినట్లు కనబడుతున్నది. పంచాయితీ రాజ్ ఇతర కార్యక్రమాల్లో, ప్రజాసేవతో [illegible] ప్రవర్తించడం హాస్యాస్పదంగా వుంది. ఈ ఆర్డినెన్స్‌లు ఇష్యూ చేయడంతో తగిన నోటు.....!

-30 a. m శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఆర్డినెన్స్‌ల లిస్ట్ చూడండి. అందులో వివరంగా కారణాలకు సంబంధించిన నోటు కూడా వుంది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— 33 ఆర్డినెన్స్‌లు పంచాయితీరాజ్‌కు మునిసిపాలిటీకి, తదితర డిపార్టుమెంట్స్‌కు సంబంధించినవై వుండవచ్చు. కాని వెంటనే అసెంబ్లీ ని ఎందుకు సమావేశపరచలేక పోయారు ?

మిష్టర్ డిప్యూటీ స్పీకరు :— ఇపుడు సమావేశము ఏర్పరచారు కదా. వున్న తప్పేమిటి ?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఆరుమాసాలు దాటిపోతుంది కదా యని అసెంబ్లీని సమావేశపరచారు. మొదట ఆర్డినెన్స్‌లు ఇష్యూ చేయగానే శాసనసభను సమావేశపరచమని ముఖ్యమంత్రిగారిని పదే పదే అడిగాము. అక్టోబరులో పెడతామని అన్నారు. పెట్టలేదు. శాసనసభ సమావేశమనడంతోటే ప్రభుత్వానికి ఒక విధమైన భయం కలిగి, చర్చలు చేయవలసి వస్తుంది, గందరగోళము ఏర్పడుతుందని ముఖ్యమంత్రి, మంత్రులు తలంచి, త్వరలో శాసనసభను ఏర్పాటుచేయకుండా ప్రయత్నించే పద్ధతి ప్రజాస్వామ్యాన్ని కించపరచడమే అవుతుంది. అది రాజ్యాంగ విరుద్ధము కాబట్టి పాయింటాఫ్ ఆర్డరు తేవడం జరిగింది. దీనిపై చర్చ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :—నేను సుందరయ్యగారు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. గత సమావేశములో అప్పుడున్న స్పీకరు కోన ప్రభాకరరావుగారు ఒక రూలింగ్ ఇచ్చారు. ఆర్డినెన్స్‌ను ప్రవేశ పెట్టినపుడు దానితోబాటు ఆర్డినెన్స్‌ను ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చిందో అందుకుగల కారణాన్ని సెపరేట్‌గా నోటు రూపములో పెట్టవలెనని రూలింగ్ ఇవ్వడం, అందుకు ప్రభుత్వము సూత్రప్రాయంగా అంగీకరించింది. అయ్యపురెడ్డిగారు ఏమి చెప్పారంటే రాజ్యాంగరీత్యానే ఆర్డినెన్స్‌లను ప్రవేశపెట్టామని అన్నారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఆర్డినెన్స్‌లను ప్రవేశపెడుతూ వాటితోపాటు సెపరేట్ నోటు కూడా ఇచ్చాము.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— ఇవ్వలేదు.

Mr. Deputy Speaker :- You have to make a differentiation: Whenever a bill seeking to replace an Ordinance with or without modification is introduced in the House, they shall be placed before the House along with a statement explaining the circumstances which necessitated immediate legislation by an Ordinance. That is the ruling given by Sri Kona Prabhakara Rao.

Sri S. Jaipal Reddy :- True. Now 12 ordinances have been put in the form of...

Sri E. Ayyapu Reddy :- We are yet introducing the Bills.

Mr. Deputy Speaker :– That is about replacing the Ordinances. You are bringing that here.

Sri S. Jaipal Reddy :– Secondly, the founding fathers of the Constitution have introduced this provision by way of abundant caution. But that particular provision, I am afraid, has been debashed and raped because no government in the history of free India.... .

Mr. Deputy Speaker :–You are using the word 'rape'.

Sri S. Jaipal Reddy : –True. It is very parliamentary. It amounts to rape.

Sri E. Ayyapu Reddy : – That word should be expunged, Sir.

Sri S. Jaipal Reddy :–No.

Mr. Deputy Speaker :– It is better if he withdraws.

(Interruptions)

శ్రీ పి. సుందరయ్య :— సెపరేట్‌గా నోటు యివ్వడం జరిగితీరాలి.

Sri S. Jaipal Reddy:— When this Government cannot prevent actual rape, why should they object to the figurative application of the expression ?

Mr. Deputy Speaker :– So, you want to put it in a slanderous way ?

Sri S. Jaipal Reddy :– No. I do not want to invite such slanderous application. పాయింట్ ఏమిటంటే ఆరునెలలలోపల ఎపుడయినా శాసనసభను సమావేశపరచాలని రాజ్యాంగము నిర్దేశిస్తున్నది. కాని సమావేశపరచకూడదని ఎక్కడా లేదు. ఆరు నెలలు పూర్తి అయ్యేవరకు అసెంబ్లీని సమావేశపరచకుండా ఎందుకు డిలే చేశారు ? మంత్రులకు, ముఖ్యమంత్రిగారికి వచ్చిన భయమేమిటి ? దీనికి సమాధానము కావాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చన్న :— పాయింటాఫ్ ఆర్డరు లేదని అంటున్నారు. సుందరయ్యగారు రెయిజ్ చేసిన పాయింట్‌కు సమాధానము రాలేదు. పాయింటాఫ్ ఆర్డరు అత్యవసర పరిస్థితులలో, ప్రభుత్వ పరిపాలన స్తంభించిపోయినప్పుడు ఆర్డినెన్సును జారీచేసే అధికారాన్ని గవర్నరుకు ఏర్పాటు చేశారు. ఇటువంటి తప్పనిసరిస్థితి కలిగినప్పుడు వరుసగా ఆర్డినెన్స్‌లను జారీ చేశారు. 12 ఆర్డినెన్స్‌లను పంచాయతీరాజ్‌కు సంబంధించినవని అన్నారు. పంచాయతీరాజ్ చట్టము ఇది వరకే తయారు చేయబడి వుంది. రిజర్వేషన్ చేసిన తరువాత ఎలక్షన్ జరుగుతుంది. చట్టమనేది, రిజర్వేషన్ అనేది ఇదివరకే జరిగినది. ఇప్పుడు ఎందుకు ఆర్డినెన్సును జారీ చేయవలసిన అవసరము కలిగింది? పంచాయతీ రాజ్ ఎలక్షన్ జరిపించేదానికి చట్టము మీ వద్దనే వున్నది. ఏమయినా [illegible] సవరించడానికి మీకు అవకాశమున్నది.

ఎలెక్షన్ నామినేషన్ పద్ధతి అన్నారు. తరువాత మాపూలు డైరెక్ట్ ఎలెక్షన్ అన్నారు. తరువాత చేతులెత్తాలని అన్నారు. ఇపుడు ఆర్డినెన్స్ ఇస్యూ చేయకపోతే ప్రభుత్వము చచ్చిపోతుందని ఇస్యూ చేశారు. ఈ లిస్ట్‌లో 33 ఆర్డినెన్స్‌లున్నాయి. అత్యవసర పరిస్థితి లేనపుడు ఇస్యూ చేయడం జరిగింది. ఇది మొటా రాజకీయంగా ఇస్యూ చేసినట్లు కనబడుతున్నదితప్ప, రాజ్యాంగము యొక్క షరతులను ఉల్లంఘించి ఇస్యూ చేసినట్లు స్పష్టంగా కనబడుతున్నది. అందువల్ల పాయింటాఫ్ ఆర్డరు రెయిజ్ చేయడం జరిగింది. దీనిపై చర్చ జరగాలని కోరుతున్నాను.

శ్రీ టి. అంజయ్య :— ఆర్డినెన్స్ గురించి అచ్చన్నగారు, జయపాల్‌రెడ్డిగారు చెప్పారు. ఆర్డినెన్స్‌లను ఇస్యూ చేయడంలో ఒక విషయం వుంది. ఎవరి హక్కు తీసుకోవాలనే ఉద్దేశముతో ఈ ఆర్డినెన్స్‌లను ఇస్యూ చేయలేదు. డెమొక్రాటిక్ పద్ధతిలో ఆర్డినెన్స్‌లను ఇస్యూ చేయడం జరిగింది. పన్నులను పెంచాలనిగాని లేదా సమ్మెలను నిషేదించాలనిగాని ఆర్డినెన్స్‌లను ఇస్యూ చేయలేదు.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరము) :— అధ్యక్షా రాజ్యాంగ చట్టానికి ఎమెండుమెంట్సు ఎన్ని అయినా చేసుకో వచ్చును. కాని యిక్కడ ఆర్డినెన్స్ 33 గవర్నమెంటు యీ సెషన్‌లో తీసుకువచ్చారంటే మాకు మెజారిటీ ఉంది కాబట్టి మేము మా యిష్టము వచ్చినపుడు చేసుకుంటాము అనేటటువంటి సమాధానం వస్తున్నది. ఇటువంటి విషయంలో ఇపుడు కాకపోయినా ప్రజలు యికముందు అయినా తెలుసుకుంటారు. కాని రాజ్యాంగం పేరున యీ ఆర్డినెన్స్ యిస్యూ చేస్తూ రాజ్యాంగ నేతలు దీనికి అవకాశం కల్పించారని వారి ఉద్దేశ్యానికి వికృత అర్థం ఆపాదించకూడదని నేను మనవి చేస్తున్నాను. వారి భాషకు అర్థం సరిగా చెప్పడం మంచిది. రాజ్యాంగ చట్టం చేసిన రాజేంద్రప్రసాద్‌గారు, స్వాతంత్ర్య సమరయోధుడు జవహర్‌లాల్‌నెహ్రూగారు, మహాత్మాగాంధీగారు వారి పేరును యిక్కడ తీసుకువచ్చి రాజ్యాంగంలో వారు పొందు పరచిన సూత్రాలకు అపార్థం చెప్పడం మంచిదికాదని మనవి చేస్తున్నాను. అట్లాగే అంబేద్కర్‌గారిని కూడా యీ విషయంలో అనుకుంటున్నపుడు వారు అప్పటి ప్రత్యేక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం యొక్క పనులు స్థంభించకుండా యీ ఆర్డినెన్స్‌లను అత్యవసర పరిస్థితులలో తీసుకువచ్చేందుకు అవకాశం కల్పించారు. కాని యిపుడు మన రాష్ట్రప్రభుత్వం చేస్తున్నది ఏమిటంటే ప్రతి సామాన్య విషయానికి కూడా ఆర్డినెన్స్‌లను యిస్యూ చేస్తున్నారు. అట్లా ఎందుకు చేస్తున్నారంటే అది మా ఇష్టం 33 ఆర్డినెన్సులేకాదు 333 ఆర్డినెన్స్‌లు చేస్తాము అని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. పంచాయతీరాజ్ ఎన్నికలు సవ్యంగా జరిపించడానికిగాను ఆర్డినెన్స్‌లమీద ఆర్డినెన్స్‌లు యిస్యూ చేసాము అంటున్నారు. మేము యీ విషయంలో అనేక సూచనలు చేసాము. కాని అవి తీసుకోకుండా మాకు మెజారిటీ ఉందని చెప్పి ఉదయమున ఒకటి, సాయంకాలము ఒకటి ఆర్డినెన్స్‌లు యిస్యూ చేసారు. ఉదాహరణకు

మనము యీ ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సమితులు మరియూ జిల్లాపరిషత్తుల 19వ ఆర్డినెన్స్ తీసుకు వచ్చినపుడు ఆ చట్టాన్ని మార్చకుండా ఉంటే జిల్లా పరిషత్తు మీటింగ్సులో రాజ్యసభ సభ్యుడు గాని అసెంబ్లీ సభ్యుడు గాని పార్లమెంటు సభ్యుడునిగాని వాటిలో వేయడానికి వీలు ఉండేదికాదు. కాని అట్లా కాకుండా వారికి ఓటు హక్కు ఆర్డినెన్స్‌ద్వారా కల్పించి ఖమ్మం జిల్లాలో మొత్తం 13 సభ్యులను తమపైపునుంచే రావించటం ఏమీ దిక్కు తెలియని వారిని వేసుకున్నారు. మురా కోసము మీరు అవన్నీ చేసారు. ఇది రాజ్యాంగ చట్టాన్ని సవ్యంగా చేయడానికి చేసిన పనులేనా అని అంటున్నాను. కనీసము ఇటువంటి పనులు చేస్తున్నందుకు రిగ్రెట్ చెప్పవలసిందని మేము అడిగితే రిగ్రెట్ చెప్పవలసిన అవసరంలేదని న్యాయశాఖమంత్రిగారు అంటున్నారు. మీరు చేసిన తప్పు పనులను మేము సూచించిన తరువాత నయినా రిగ్రెట్ చెప్పకపోవడం శోచనీయమైన విషయం. అంతేకాకుండా రాజ్యాంగ చట్టాన్ని తయారు చేసిన పెద్దలకు చెడు ఉద్దేశాలు ఆపాదించడం మంచిది కాదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా! ఆర్టికల్ 213 మీద గవర్నమెంటుకు ఆర్డినెన్స్‌లు యిష్యూ చేసే అధికారం ఉంది. అది కాదనడంలేదు. కాని ఆ అధికారాన్ని యీప్రభుత్వం ఏవిధంగా ఉపయోగిస్తున్నారు అనేదే ప్రశ్న. ఈ విషయంలో 17 జూలై 1954 సంవత్సరంలో శ్రీ జి. వి. మౌలంకర్‌గారు మన ప్రధానమంత్రికి ఒక లెటరు వ్రాసారు. అదేమంటే On17th July, 1954 Sri G. V. Mavalankar addressed the Prime Minister and observed :

"The issue of an ordinance is undemocratic and cannot be justified except in cases of extreme urgency or emergency.

We, as first Lok Sabha, carry a responsibility of laying down traditions. It is not a question of present personnel in the Government but a question of precedents; and if this Ordinance issuing is not limited by convention only to extreme and very urgent cases, the result may be that in future, the Goverment may go on issuing ordinances giving the lok Sabha no option but to rubber-stamp the Ordinances." ఆ తరువాత దిల్లాన్‌గారు కూడా యీ రకమైన అభిప్రాయం వెలిబుచ్చారు. అదే విధంగా మన శాసనసభ ఇదివరకటి స్పీకర్ శ్రీ దశరథరామరెడ్డిగారు కూడా అదే విధమైన అభిప్రాయం చెప్పారు.

"Coming to the recent years, when an Ordinance on petrol prices was promulgated a week before the winter session of the Lok Sabha, a number of members of the Opposition on 13th November, 1973 deprecated the tendency to issue ordinances just before the session. Sri G. S. Dhillon, Speaker, Lok Sabha recalling how Sri G. V. Mavalankar and other Speakers disapproved of the Government's tendency to legislate by Ordinances and also quoting his own ruling three years earlier, reiterated that he did not approve of legislation by ordinances when the date for a Parliament session had been fixed, unless very special reasons existed."

"But as far as propriety is concerned I am in full agreement with Sri G.V. Mavalankar and Sri G.S. Dhillon that issue of Ordinances should be resorted to only when compelled to do so, and frequent issue of Ordinances is not conducive to the development of the best Parliamentary traditions." ఇపుడు నేను ముఖ్యంగా చెప్పే విషయం ఏమిటంటే అసెంబ్లీ సెషన్ నోటిఫికేషన్ చేసిన తరువాత కూడా ఆర్డినెన్సు జారీచేయడం జరిగింది. ఆ విధంగా చేయకూడదని కూడా శ్రీ దశరధరామరెడ్డిగారు రూలింగు యిచ్చారు. లోక్‌సభ స్పీకర్లు, రాజ్యసభ స్పీకర్లు ఎన్ని రూలింగులు ఇచ్చినా కాని మన ప్రభుత్వం మొత్తం 33 ఆర్డినెన్సులను ఒక సెషనుకు మరొక సెషనుకు మయంలో యిస్యూ చేసారు. కనీసం యిట్లా చేసినందుకు మన న్యాయశాఖా మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు అప్పాలజీ చెప్పడానికికూడా నిరాకరిస్తున్నారు. అటువంటప్పుడు యీ ఎన్నికలు, యీ శాసనసభలు దేనికి. మీరు రిగ్రట్ చేయకపోతే యీ ప్రభుత్వాన్ని ఏమిచేయాలో ప్రజలే నిర్ణయించాలి.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి:— అధ్యక్షా! యీ ప్రభుత్వం 33 ఆర్డినెన్సులు చేయడం ఏమీ సబబుగా లేదు. అందులోను ఒక సెషన్ అయిన తరువాత మరొక సెషన్‌లోపల యిస్యూ చేశారు. అసెంబ్లీ డేట్ నోటిఫికేషన్ చేసిన తరువాత కూడా ఆర్డినెన్సు యిస్యూచేశారు. మన రాష్ట్ర శాసనసభ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఎచ్చిన తరువాత కనీసము 100 రోజుల తరువాతకూడా సమావేశము కావడంలేదు. అంతేకాకుండా సమావేశములు జరపకుండా 33 ఆర్డినెన్సులు యిస్యూ చేసారు. ఈ పంచాయతీ సమితులు, టౌన్ ప్లానింగుకు సంబంధించిన ఆర్డినెన్సులు చేయడానికి అవసరమైన అత్యవసర పరిస్థితులు ఏమిటి? వాటిని అంత అర్జంటుగా ఎందుకు యిస్యూ చేయవలసి వచ్చింది? ఇట్లా ఆర్డినెన్సులు చేయమని చెప్పడానికికూడా శ్రీ అంజయ్యగారికి, అయ్యపురెడ్డిగారికి మనసు రావడంలేదు. వారు కనీసం రిగ్రట్ చెప్పలేకపోతున్నారు. ఇది చాలా శోచనీయమైన విషయమని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. చంద్రమౌళి:— ఆర్డినెన్సులు చిన్నవి పెద్దవి అనిలేదు. 33 ఆర్డినెన్సెస్. ఒక్కొక్క ఆర్డినెన్స్ ప్రొమొల్గమేట్ చేయవలసి వచ్చిందని చెప్పారు. అత్యవసర పరిస్థితిలో చేయవలసినటువంటిది. ఇప్పుడు ఏ కారణం లేదు. ఎమర్జెన్సీ వచ్చినదని చేయవలసివచ్చినదా, ప్రజాక్షేమము దృష్ట్యా చేయవలసివచ్చినదా? అది చెప్పాలి. ఈ విధంగా ప్రవేశపెట్టడం మంచి సాంప్రదాయంకాదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— అధ్యక్షా! న్యాయశాఖా మాత్యులుగారు అప్రధానమైనవే ఆర్డినెన్సెస్ అన్నారు. అంత అప్రధానమైనవికూడా ఎమర్జెన్సీగా ఎందుకు తీసుకురావలసి వచ్చినది? అసెంబ్లీ అవకుండా ప్రొరోగ్ చేసి అప్రధానమైనవిచేసి అసెంబ్లీ సెషన్‌లో లేదుకనుక ఆర్డినెన్స్ జారీచేశామని ఆవిధంగా జారీచేయడం అవసరం అని అనుకుంటున్నాను. అప్రధానమైనవి ఎందుకు చేయవలసి వచ్చినదో?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఆర్డినెన్సును జారీ చేయడంలో గౌరవసభ్యులను, సభను అవమానపరచాలనే దురుద్దేశ్యంలేదు. అత్యవసర పరిస్థితిలో 24 ఆర్డినెన్సెస్ సమితులు, పంచాయతీలు, జిల్లాపరిషత్‌లు, పురపాలకసంఘాల ఎన్నికలు జరపడానికి వీలుకలిగించేదానికి, ప్రతిఎలక్షన్‌కు ముందు ఏవో కొన్ని ప్రతిబంధకాలు, ఊహించనటువంటి ప్రతిబంధకాలు వస్తున్నాయి కనుక.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:— రాజకీయాలకు ప్రతిబంధకాలు వచ్చినాయి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— భారతదేశంలో ఈనాడు మనం ప్రత్యక్ష ఎన్నికలు పంచాయతీలకు, సమితులకు జరిపి నూతనఅధ్యాయాన్ని సృష్టించినటువంటి,

Sri Ch. Rajeswara Rao:— On the Constitutional point, how far it is justified to issue ordinances ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— మేము ఆ పాయింట్‌కే పరిమితం అయినాము. ఈ రోజు లీడర్ ఆఫ్ ది హౌస్ టేబుల్‌మీద పెట్టినారు. టేబుల్ మీద పెడుతూ ఉండగానే పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసినారు. బిల్లు ప్రవేశపెట్టిన తరువాత స్టాట్యుటరి మోషన్ మూవ్ చేయడానికి అవకాశం వున్నది. టేబుల్‌మీద పెట్టినప్పుడే రెయిజ్ చేసి క్రొత్త ప్రీసెడెంట్ క్రియేట్ చేస్తున్నారా అనే సందేహం కలుగుతున్నది. అత్యవసరంగా, ఎన్నికల నిర్వహణలో వచ్చిన ఆటంకాలను నివారించడానికి ప్రజా శ్రేయస్సు దృష్ట్యా యిస్యుచేసిన ఆర్డినెన్సెస్‌గాని ఈ సభను అవమానించడానికి కాదనేది నిర్ద్వందమైన విషయం. శాసన సభను ఆరునెలలలోపల జరిపి తీరాలి అనేది ఖచ్చితంగా చేయడం జరిగింది. సంవత్సరాల నుంచి పేరుకుపోయినటువంటి అన్ని రకాల ఎన్నికలు జరపడం జరిగింది. కోఆపరేటివ్ ఎన్నికలు జరగబోతున్నాయి. ఒక్కసారి అయినా అభినందించండి అని ప్రతిపక్షాలకు విన్నవించుకుంటూ అన్‌కాన్‌స్టిట్యూషనల్ కాదని మనవి చేసుకుంటూ శెలవుతీసుకొంటున్నాను.

Sri E. Ayyapu Reddy:—Regarding the Constitutional provision, I will just read Article 213:

"If at any time, except when the Legislative Assembly of a State is in session, or where there is a Legislative Council in a State, except when both Houses of the Legislature are in Session, the Governor is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action, he may promulgate such Ordinances as the circumstances appear to him to require:"

Especially the Governor is satisfied.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఎమర్జెన్సీలో అక్రమంగా మిమ్మల్ని జైలులో పెట్టారు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :-గవర్నరు శాటిస్‌ఫాక్షన్ అంటే యిమీడియేట్ యాక్షన్ అవసరమని. గవర్నరు శాటిస్‌ఫాక్షన్ అనే గాని అపోజిషన్ శాటిస్‌ఫాక్షన్ లేదు. ఇమీడియేట్ యాక్షన్ కావాలి అనుకొన్నప్పుడు చేయవచ్చు. కాన్‌స్టిట్యూషన్‌లో వున్నది. It is the satisfaction of the Governor when a particular situation requires. It is to the satisfaction of the Governor but not to the Opposition or any other person. It may differ. ఇటువంటి సిట్యుయేషన్ వచ్చినప్పుడు ఒక్కొక్కసారి ఒక్కొక్కటి డిఫర్ అవుతున్నాయి. ఆర్టికల్ 213ను ఉపయోగించని గవర్నమెంట్ ఏదీ లేదు; సి.పి.ఐ.ఎమ్. గవర్నమెంట్ గాని, సి.పి.ఐ. గవర్నమెంట్ గాని;

It is a provision in the Constitution and it has been inserted to give thefacility to the State Government.

Sri Nallapareddy Srinivasul Reddy :—Point of order. How can you allow another point of order without giving a ruling on the previous point of order.

Mr. Deputy Speaker :—I am hearing now the point of order.

Sri Nallapareddy Srinivasul Reddy :—You have not given the ruling on the point of order raised previously.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :-ఒకానొక పాయింట్ ఆఫ్ ఆర్డర్ చర్చ జరుగుతున్న సందర్భంలో మరొక పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉపహరించవచ్చు. దానిపైన మీరు రూలింగు యివ్వవచ్చు. ఇక్కడ జరుగుతున్న చర్చలో గౌరవనీయ న్యాయశాఖామాత్యులు గవర్నరుగారి శాటిస్‌ఫాక్షన్ గురించి వివరిస్తూ గవర్నరు అంటే ప్రభుత్వానికి సంతృప్తి కలిగినట్లయితే అని గాని ప్రతిపక్షాలకు కాదు అన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నే లేదు. రాజ్యాంగం ఔచిత్యం గురించి, ప్రొప్రయిటీ గురించి, రాజ్యాంగాన్ని అర్థం చేసుకొని అన్వయించే సందర్భంలో ప్రతిపక్షాల ప్రసక్తి లేదు. ప్రతిపక్షాల సంతృప్తి అనేది అనవసరం అంటున్నారు. మీ పక్షానికి అధికారం వున్నదని చెప్పుకోవడమే అయితే యిప్పుడు సమస్య అది కాదు. రాజ్యాంగంలో అనివార్య కారణాలవల్ల ప్రత్యేక పరిస్థితిలో గవర్నరుగారికి యిచ్చిన అధికారాన్ని చౌకగా వినియోగించారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :-ఇమీడియేట్ యాక్షన్. ప్రత్యేక పరిస్థితి Where the Governor is satisfied that immediate action is necessary. This is on "immediate action".

Sri S. Jaipal Reddy :—The Minister must explain as to why the Assembly could not be called for, for six months. 33 Ordinances were promulgated because the Legislature was not in session. The question that arises here is why the Legislature was not called for the last six months. It is not the question of point of order. It is a prerogative on the Government. ప్రత్యేకమైన పరిస్థితి. ఎమర్జెన్సీ

అనే పదాలు ఉపయోగించలేదు. Every Government, in parliamentary democracy, the legislature must be guided by conventions. It may be one in two or three months. Why it is not called for?

Sri S. Alwardas :—A member shall not raise a point of order to ask for information. So I request you not to allow any debate. No debate should be allowed. I request you to give your ruling.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :–అయ్యపురెడ్డిగారు సమాధానం చెబుతుంటే అసలు ఇది పాయింట్ ఆఫ్ ఆర్డరు కాదని ఆళ్వారుదాసు గారు అంటున్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డరు మీద మరొక పాయింట్ ఆఫ్ ఆర్డర్—

Sri S. Alwardas :—It is not the Speaker's privilege nor the privilege of the Opposition.

శ్రీ పి.సుందరయ్య :–రాజ్యాంగాన్ని ధిక్కరించి మా యిష్టం వచ్చినట్లు చేసుకుంటాము అన్న తరువాత ఏ రూలూ ఎవరిని బైండ్ చేయదు. పోలీసులు ఉన్నారు, మాకు మెజార్టీ ఉంది కనుక అధికారం ఉపయోగించి చేసుకుంటాం అనవచ్చు. పోలీసులు ఇక్కడకువచ్చి లాఠీఛార్జి చేయడం లేదు కనుక ఈ హక్కు మేము ఇక్కడ వినియోగించుకుంటున్నాం. ఇక్కడ కూడా పోలీసులు ప్రవేశిస్తే మీరూ ఉండనక్కర లేదు, మేమూ ఉండనక్కర లేదు. ఏదైనా ప్రొసీజరు అంగీకరిస్తే ఏదైనా ఉంటుంది కాని మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాం అన్న తరువాత మాట్లాడవద్దు అన్న తరువాత ఉపయోగం ఏమిటి? ఆరు నెలలైనా శాసనసభను పిలువ నక్కరలేదు, అవసరమైనవి ఆర్డినెన్సులుగా చేసుకుంటాం అంటే చెప్పవలసింది ఏమి ఉంది? ఎమెర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం కూడా చేయనన్ని ఆర్డినెన్సులు, అంత పెద్ద సంఖ్యలో, ఈ ప్రభుత్వం ఆరు నెలల్లో చేసారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :–నేను ఇరువైపులా విన్నాను. I have heard both the sides. Since the Ordinance has the force of law, the validity of the ordinance cannot be decided by the ruling of the Speaker. First I wanted to make it explicit. Strong objections has been taken to the issue of "fiscal Ordinance" on the ground that no impost partaking of the nature of a tax can be levied by the Government without coming before the House and taking its approval. Anyway, the test of emergency in the case of a fiscal ordinance, it has been said, should be much stricter than in the case of other Ordinances.

Sri S. Jaipal Reddy :—I don't want to interrupt your ruling but I would only appeal to the Chair not to lay down a dangerous doctrine. No distinction in legal terms can be made between a fiscal ordinance and an ordinary ordinance. Ordinance is an ordinance. There is certainly a provision in the Constitution.

Mr. Deputy Speaker :—I am not bringing any difference.

Sri S. Jaipal Reddy :—You will be formulating a dangerous doctrine. I Just want to caution the Chair.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:-మవలాంకర్ గారు కూడా ఒకానొక సందర్భంలో అన్నారు: I agree with you that so many Ordinances should not have been issued. I personally feel it is not a light matter to be ignored. Certain observations have been made by my predecessor based on sound judgment. I would invite the attention of the Government to see that there is real emergency or urgency justifying the issue of an Ordinance. కాని ప్రభుత్వం తరఫున ఏమి చెబుతున్నారంటే —పంచాయతీ రాజ్ సంస్థలకు 11-12 సంవత్సరాలుగా ఎన్నికలు జరుగలేదు, వాటిని జరిపించడానికి త్వరితగతిని చేయవలసి వచ్చింది అని మంత్రి శ్రీనివాసులు రెడ్డి గారు, సభా నాయకులు చెప్పిన విషయం సవ్యంగా ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :-ఆర్డినెన్సులు జారీ చేస్తేనే కాని పంచాయతీ రాజ్ ఎన్నికలు జరిపించే అవకాశం లేదని ప్రభుత్వం కాని మంత్రిగారు కాని చెబుతారని నేను అనుకోను. పంచాయతీ రాజ్ చట్టం ఉంది. వారి కారణాల వల్ల వాయిదా వేసుకుంటూ వచ్చారు. ఇప్పుడు వారి పద్ధతిలో జరిపించారు. వారి మురా అవసరాలు తీర్చడానికి ఆర్డినెన్సులు పెట్టారు కాని అవి లేకపోతే ఎన్నికలే జరిపించలేమని మంత్రిగారు చెప్పగలరా?

Sri Nallapareddy Sreenivasul Reddy :—The Honourable Member is attributing motives.

శ్రీ గౌతు లచ్చన్న :-ఈ ఆర్డినెన్సులు చేయకపోతే ఎన్నికలే జరిపించలేని పరిస్థితిలో పడ్డామని ప్రభుత్వం భావిస్తున్నదా? రాజ్యాంగంలో శాటిస్‌ఫాక్షన్ అని ఉంది అంటున్నారు. క్రిందటి కాంగ్రెసు ప్రభుత్వానికి ఉన్న శాటిస్‌ఫాక్షన్ ఈ కాంగ్రెసు ప్రభుత్వానికి లేదా? రేపు ప్రొద్దుట మురల శాటిస్‌ఫై కాకపోవచ్చు కదా. శాటిస్‌ఫాక్షన్ అనే మాటతో మా ఇష్టం వచ్చినట్లు ఆర్డినెన్సులు చేసి పరిపాలన చేస్తామని చెప్పే ధోరణి సవ్యమైనది అవునా కాదా అధ్యక్షులు వారు గమనించాలి.

Mr. Deputy Speaker:- When I am giving a ruling on the point of order raised by Sri Sundaraiah and others, I don't want any interruptions. I am fully justified that under Article 213 of the Constitution, Ordinances are promulgated by the Governor. Promulgation of Ordinance by the Governor and the decision regarding the circumstances necessitating it was a matter for his discretion and the decision could neither be challenged in a court of law nor in the House. So I rule out the point of Order.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— తమరి రూలింగ్‌ను ప్రశ్నించటం కాదు. ఆర్డినెన్సు చేయడం రాజ్యాంగబద్ధం అవునా కాదా అనేదికాదు. ప్రొప్రైటీ అవునా, ఔచిత్యం అవునా అనేది ప్రశ్న. రాష్ట్రంలో దేశంలో ఒక కన్వెన్షన్ ఏర్పడి ఉండగా దానిని అమలు చేయవలసిన బాధ్యత

ఉండగా దానిని తోసి రాజని పరిపాలన చేయడం న్యాయమా ? Convention is not only ethical but it has the force of law. This country has produced so many conventions. We have developed the conventions. They must be honoured.

Sri S. Alwardas :- you can hear the members only before you give the ruling. After giving ruling it is not relevant.

re : Ordinances as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India.

---

Sri E. Ayyapu Reddy :- Sir, I beg to lay on the Table copies of the following ordinances as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India.

(1) The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 14 of 1981).

(2) The Andhra Pradesh Payment of Salaries and pension and Removal of Disqualifications (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 27 of 1981).

Sri M. Manik Rao :- Sir, I beg to lay on the Table copies of the following Ordinances as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India.

(1) The Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 6 of 1981).

(2) *The Andhra Pradesh General Sales Tax (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 25 of 1981).

(3) The Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 31 of 1981).

Sri Nallapareddy Sreenivasul Reddy :-Sir, I beg to lay on the Table copies of the following Ordinances as required under sub-rule (a) of clause (2) of article 213 of the Constitution of India :

(1) The Andhra pradesh Gram Panchayats and panchayat Samithis and Zilla Parishads Acts (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 3 of 1981).

(2) The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Act (Third Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 4 of 1981).

(3) The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Fourth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 5 of 1981).

(4) The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 10 of 1981).

(5) The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 15 of 1981).

(6) The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Fourth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 15 of 1981).

(7) The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Fourth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No.17 of 1981).

(8) The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Fifth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No.19 of 1981).

(9) The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Fifth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 20 of 1981).

(10) The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Sixth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 21 of 1981).

(11) The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Seventh Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 32 of 1981).

12) The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Eighth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 34 of 1981).

Sri B. Venkatarama Reddy :–Sir, I beg to lay on the Table a copy of Sri Krishna Devaraya University Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 22 of 1981) as required under sub–clause (a) of clause (2) of article 213 of the Constitution of India.

Sri S. Alwar Das :– Sir, I beg to lay on the Table copies of the following Ordinances as required under sub–clause (a) of clause (2) of article 213 of the Constitution of India :

(1) The Vijayawada Municipal Corporation Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 7 of 1981).

(2) The Andhra Pradesh Town planning (Extens annar Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 9 of 1981).

(3) The Andhra Pradesh Municpial Laws (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 11 of 1981).

(4) The Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 12 of 1981).

(5) The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 16 of 1981).

(6) The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 18 of 1981).

(7) The Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 23 of 1981).

(8) The Hyderabad Municipal Corporations (Second Amenment) Ordinance, 1981 (Andhra pradesh Ordinance No. 24 of 1981).

(9) The Andhra Pradesh Slum Improvement (Acquisition of Land) Amendment Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 26 of 1981).

(10) The Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 28 of 1981).

Sri M. Manik Rao:— Sir, on behalf of the Minister for Sugar Industries, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 30 of 1981) as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India.

Sri E. Ayyapu Reddy:— Sir, with your permission on behalf of the Minister for Rural Development to lay on the Table a copy of the Andhra Pradesh (Telangana Area) Money Lenders (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 33 of 1981) as required under sub-clause (a) of article 213 of the Constitution of India.

శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు ఏమైనారు? **10.00 A.M.** విదేశాలకు వెళ్ళారా? రాజీనామా యిచ్చారా? ఆర్డినెన్సును తయారు చేశారు. ఈరోజున ఇంట్రడ్యూస్ చేయడానికి ఆయన ఎందుకు రాలేదు?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఆయన ఆరోగ్యం బాగా లేదని ఇన్ఫర్మేషన్ వచ్చింది. అసలు 33 ఆర్డినెన్సులు ఒకే సారి పెట్టేస్తే బాగుంటుందన్నారు కదా.

శ్రీ పి. సుందరయ్య:— కాని మనకు కొన్ని సాంప్రదాయాలున్నాయి కదా.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— మొదటిరోజునే వస్తారని ఎక్స్‌పెక్ట్‌చేశాము. రాలేకపోయారు. ఆరోగ్యం బాగా లేదు.

శ్రీ పి. సుందరయ్య:— మంత్రిగారు అనారోగ్యముతో వుండి ఇక్కడకు రావాలనడం లేదు. కాని ఏ మంత్రిగారికయినా చెప్పినట్లు స్పీకర్ గారికి తెలియచేశారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— టేబుల్‌పైన పెట్టే పేపర్స్ ఏ మంత్రి అయినా ప్లేస్ చేయవచ్చునని గత పర్యాయం అంగీకరించారుకదా.

శ్రీ పి. సుందరయ్య:— ముఖ్యమంత్రిగారిని మిగతా మంత్రులతో పోల్చవద్దు. ఆ మంత్రిగారికి అనారోగ్యముగా వుందని స్పీకర్‌గారికి అయినా చెప్పారా? ఆయన తరఫున మరొకరు మూవ్‌చేస్తారని స్పీకర్‌గారికి చెప్పారా? ఆ మంత్రిగారు ఏమైనారని అడిగితే ఇప్పుడు వారు చెబుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— తాత్కాలిక స్పీకర్ అని చెప్పి వుండక పోవచ్చు.

శ్రీ పి. సుందరయ్య:— ఆ విధంగా చెప్పమనండి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— అట్లా ఏమీ లేదు. లేయింగ్ ఆఫ్ పేపర్స్ గురించి ఒక కన్వెన్షన్ ఏర్పాటు చేసుకొన్నాము. అందువల్ల ఇట్లా చేశాము తప్ప ఇకముందు ఇట్లా చేయము.

Sri K. Satyanarayana Raju :—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Housing Board (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 8 of 1981) as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India.

Mr. Deputy Speaker :—Papers laid.

## PAPER PLACED ON THE TABLE

re:— Decisions of the Business Advisory Committee.

Sri E. Ayyapu Reddy :—Sir, I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 4th November, 1981.

Mr. Deputy Speaker :—Report placed.

## GOVERNMENT BILLS

The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Third Amendment) Bill, 1981.

Sri Nallapareddy Sreenivasul Reddy :—Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Third Amendment) Bill, 1981.

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ పి. సుందరయ్య:— ఈ బిల్లు ఇంట్రడక్షన్‌ని నేను అపోజ్ చేస్తున్నాను. ఈ బిల్లు రాజ్యాంగ చట్టానికి, పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధముగా వుంది. అధికార పార్టీలో వున్న గ్రూపులను సర్దుకొనడానికి దీనిని తెచ్చారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను. ఇంట్రడక్టరీ స్టేజిలో అపోజ్‌చేస్తే వాయిస్ వోటు తీసుకొనాలని రూల్స్‌లో వుంది. చర్చించడానికి అవకాశం లేదు. చర్చించడమంటే మనము ఒక క్రొత్త ప్రిసిడెంటును క్రియేట్ చేస్తున్నాము. ఇంట్రడక్టరీ స్టేజిలో జనరల్‌గా అపోజ్ చేయరు. ఒకవేళ అపోజ్ చేసినా స్పీకర్‌గారు వాయిస్ ఓటుతో డిసైడ్ చేయాలి. చర్చ చేయడం న్యాయం కాదు. నూతన సాంప్రదాయాలను సృష్టించడం న్యాయం కాదు.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :—అధ్యక్షా! నూతన సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టిన ఘనత అధికార పక్షానిదే. కౌన్సిల్‌లో ప్రతిపక్షాల వారు నాన్ అఫీషియల్ బిల్లును ప్రవేశపెట్టినపుడు ఇంట్రడక్టరీ స్టేజిలోనే డిస్కస్ చేసి అపోజ్‌చేసిన ఘనత అధికార పార్టీకే దక్కింది. ఆ సంప్రదాయాన్నే ఇక్కడ కూడ పాటించాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—కన్వెన్షన్స్ రూల్స్ అన్నారు మంత్రిగారు. గవర్నమెంటు పార్టీకి మెజారిటీ వుంది. వారిష్టం వచ్చినట్లు చేస్తున్నారు. కాని ఇంట్రడక్టరీ స్టేజిలో అయినా కూడ అపోజ్ చేయడానికి మాకు అధికారం వుంది. అటువంటి సాంప్రదాయం పార్లమెంటులో వుంది. ఇక్కడ కూడ వుంది. ఏ కారణమునల్ల అపోజ్ చేస్తున్నామనేది క్లుప్తముగా స్టేట్‌మెంటు చేయడానికి మాకు అధికారం వుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—అది కన్సిడరేషన్‌కి మూవ్ చేసినపుడు వుంది.

Mr. Deputy Speaker :—If a motion for leave to introduce a Bill is opposed by a Member who has given prior notice, the Speaker

after permitting, if he thinks fit, a brief explanatory statement from the member who moves and from the member who opposes the motion, may without further debate put the question.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :-తమ అనుమతితోనే మాట్లాడుతున్నాము. కన్వెన్షన్స్ వున్నాయి. వాటిపట్ల మనము చూపించే వైఖరినిబట్టి ఏదైనా ఆధారపడి వుంటుంది. వారు చూపించే నిర్లక్ష్య వైఖరి ప్రభావము మా మీద పడుతున్నది.

శ్రీ పి. సుందరయ్య :-కొన్ని బేసిక్ సూత్రాలను మినహాయించి మిగతా రాజ్యాంగాన్ని మార్చడానికి పార్లమెంటుకు అధికారం వుందని సుప్రీమ్ కోర్టు అంగీకరించింది. ఎసెన్షియల్ సర్వీసెస్ ఆర్డినెన్స్ బిల్లు వచ్చినపుడు 53 మంది అపోజిషన్ సభ్యులు లేచి ప్రతి ఒక్కరం దీనికి వ్యతిరేకంగా మాట్లాడడానికి అవకాశం యివ్వాలంటే 53 మంది కాదని, 20 మంది మాట్లాడడానికి స్పీకర్ గారు అవకాశమిచ్చారు. 12 గంటలపైన చర్చ జరిగింది ఇంట్రొడక్టరీ స్టేజిలో. తరువాత క్లాజువారీ చర్చ జరిగిందనుకోండి. అందువల్ల ఇంట్రొడక్టరీ స్టేజిలో అపోజ్ చేస్తూ చిన్న స్టేటుమెంటు చేయడానికి అపోజిషన్‌కు అధికారం వుంది. జనరల్‌గా ఇంట్రొడక్టరీ స్టేజిలో వ్యతిరేకించకూడదనేది సంప్రదాయము. నేను రాజ్యసభలో మెంబరుగా వున్నపుడు ప్రభుత్వం తెచ్చిన బ్యాంక్ ఆర్డినెన్స్ బిల్లు, డిటెన్షన్ ఆర్డినెన్స్ బిల్లులు బ్లాక్ బిల్సు అని అపోజిషన్‌వారు వ్యతిరేకించడం జరిగింది. జనరల్‌గా ఆ స్టేజిలో చేయకపోయినా ముఖ్యమయిన వాటిపైన వ్యతిరేకిస్తున్నాము. పంచాయతీల బిల్లు మంచిదా కాదా అనేది కాదు. ఇదివరకు చట్టములో వున్న ప్రొవిజన్స్‌ని అమలుజరపకుండా ఉదయం ఒక మార్పు, సాయంకాలం ఇంకొకమార్పు చేస్తూ వారి గ్రూపులను సర్దుకొనడానికి ఈ బిల్లును తెచ్చారు. హైకోర్టు తీర్పు దృష్ట్యా 12 సంవత్సరాలుగా ఎన్నికలు లేవు, ఎలాంటి అభ్యంతరాలు లేకుండా బిల్లును తీసుకువస్తే పాస్ చేస్తామని ఏప్రిల్ నెలలో జరిగిన అన్ని పార్టీల సమావేశములో చెప్పాము. అది చేయకుండా, ఆదేశాలను, సూత్రాలను ఒకదాని తరువాత ఒకటి వ్యతిరేకిస్తూ ఉదయం ఒక సవరణ, సాయంత్రం మరో సవరణచేసే పద్ధతి మంచిది కాదు. తమ అధికార పార్టీలో వున్న తమ గ్రూపును సంతోషపెట్టటానికి ప్రభుత్వం ఇలా ప్రవర్తిస్తూ ఆర్డినెన్సులమీద ఆర్డినెన్సులు తెస్తూవుంటే ఏమిచేయాలో తెలియడం లేదు. ఉదయం తీసుకున్న నిర్ణయాలు రాత్రికి మారిపోతున్నాయి. గంట గంటకు అభిప్రాయాలు మారుతున్నాయి. తమ స్వలాభంకోసం, అధికార పార్టీలోవున్న తగాదాలను తీర్చటానికి అధికారాన్ని దుర్వినియోగం చేసారని స్పష్టంగా చెప్పటానికి ఇంట్రొడక్టరి స్టేజిలో మేము దీనిని వ్యతిరేకించవలసి వస్తున్నది కనుక మేము దీనిని వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :-అధ్యక్షా! ఇంట్రడక్టరి స్టేజిలో వ్యతిరేకించే సాంప్రదాయాన్ని నేను అంగీకరించను. అయినా ప్రత్యేక పరిస్థితులలో ఆర్డినెన్సును బిల్లుగా ప్రవేశపెట్టే పద్ధతిని మేము వ్యతిరేకించక తప్పడం లేదు. సమితులు, జిల్లా పరిషత్తులలో ప్రజాపాలనకు సంబంధించి మంచి మార్పులు తీసుకువస్తున్నప్పటికి ప్రభుత్వం ప్రవేశపెట్టే పద్ధతిని అభిశంసించక తప్పడం లేదు. శాసనసభా సమావేశాన్ని పిలవటానికి అవకాశం వున్నప్పటికీ అలా వాగ్దానం చేసినప్పటికీ సమావేశాన్ని పిలవకుండా తమకు ఇష్టం వచ్చినట్లు ఆర్డినెన్సు ద్వారా చేసి నిరంకుశాధికారం ద్వారా చేయుడం, తమ పార్టీ వారిని ప్రవేశపెట్టే పద్ధతిలో చేసే ఆర్డినెన్సులను మరీ మరీ ఖండించటానికి ఈ దశలో వ్యతిరేకించటానికి మేము విచారిస్తున్నాము. అంతకు మించి మాకు గత్యంతరం కన్పించడం లేదు.

Sri E. Ayyapu Reddy :-Sir, Point of Order-The Rule 96 sub-Rule 2 and proviso may be read :—"(1) Any member in charge of a Bill desiring to introduce a Bill shall obtain the leave of the House to introduce a Bill. (2) If a motion for leave to introduce a Bill is opposed by a Member who has given prior notice, the speaker after permitting, if he thinks fit, a brief explanatory statement from the Member who moves and from the member who opposes the motion, may without further debate put the question." Here, the proviso is important :—"provided that a member who wishes to oppose shall write in advance before the commencement of the sitting to the Secretary and if two or more members write the Speaker shall call those members and other members also if necessary." Sir, unless they have given in writing they shall not be called for by the Hon'ble Speaker. They have not given in writing-so they are prohibited to speak.

శ్రీ పి. సుందరయ్య :-మాకు 24 గంటల నోటీసు ఇవ్వకుండా ప్రవేశ పెట్టటానికి మీకు అధికారం వున్నదా? నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు టేబుల్ మీద పెట్టినప్పుడు ఈరోజు మూడు గంటలలోపు తీసుకోటానికి మీకు అధికారం లేదు.

Mr. Deputy Speaker :—Mr. Reddy, you read the further proviso :—"provided that where a motion is opposed on the ground that the Bill initiates legislation outside the Legislative competence of the House, the speaker may provide a full discussion thereon."

Sri E. Ayyapu Reddy :—Sir, that is the Constitutional one and here that is not within the competence of the Legislation. They have said; they want to oppose it on account of the propriety. Therefore that proviso is very important and they should and shall inform in advance. Therefore I request you not to call for them.

శ్రీ పి. సుందరయ్య :-24 గంటల నోటీసు లేకుండా బిల్లును ప్రవేశ పెట్టారు. గెజెట్ నోటిఫికేషన్ బిల్లు కూడా మాకు అందచేయలేదు.

Sri S. Jaipal Reddy :—Sir, they ought to have given the Bill 24 hours in advance. Yesterday also they have not given us. They must have kept on their tables but not on the Table of the House. On that ground, this Bill should not have been allowed to be moved at all. Let the Bill be moved tomorrow and we will oppose it tomorrow.

Sri E. Ayyapu Reddy :—This was agreed to in the Business Advisory Committee meeting yesterday itself. It was at your instance we have placed on the Table of this House.

శ్రీ పి. సుందరయ్య :-బిజినెస్ ఎడ్వైజరి కమిటి నిర్ణయం ఏమైనా ముందు నోటీసు ఇవ్వకపోతే అబ్జెక్ట్‌చేసే అధికారం మాకు వుంది.

Mr. Deputy Speaker :—I have allowed them to speak as we have time also.

శ్రీ జి. లచ్చన్న:— మీకు ఎలాగూ మెజారిటి వుంది. కనుక ఒప్పుకోండి అని ఇండైరెక్టుగా మీరు సలహా ఇస్తున్నారు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:— అధ్యక్షా! పంచాయితిరాజ్ బిల్లును పదిసంవత్సరాలనుండి అసెంబ్లీలో చర్చిస్తున్నాము. ప్రతి ప్రభుత్వం తన సవరణలతో వస్తున్నది. అంజయ్యగారి ప్రభుత్వంకూడా సవరణలు తెచ్చింది. ఆర్డినెన్స్ తేవడం తప్పుఅని మేముచెబితే మేము చాలా ఘనకార్యాలు చేశాము ఎన్నికలు జరిపించాము అని వారు చెబుతున్నారు. ఎన్నికలు జరిపించారు కాని ఓటర్లను, శాసన సభ్యులను, అభ్యర్థులను చాలా గందరగోళ పరిస్థితిలో పెట్టారు. ముఖ్యమంత్రిగారు తాను చెప్పిన అభ్యర్థులు జిల్లా పరిషత్ అధ్యక్షులుగా కాని పరిస్థితులు వున్నా ఎన్నికలు కొత్త పద్ధతిలో జరుపుతాము అని ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిన తరువాత కూడా ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిన తరువాత కూడా స్థానిక సంస్థలను ఎలా ఆక్రమించుకోవాలా అనేది....

శ్రీ టి. అంజయ్య :—వారు చెప్పిన పద్ధతిలోనే మేము ఎన్నికలు జరిపించాము. జైపాల్‌రెడ్డిగారు నాన్ పార్టీ బేసిస్‌మీద జరపండి అని చెప్పారు. మేము అలాగే జరిపాము.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:— జిల్లాపరిషత్ ఎన్నికలు పార్టీ బేసిస్ మీద పెట్టారు. పరోక్ష ఎన్నికలైతే మేము ఒప్పుకొన్నాము కాని ప్రత్యక్ష ఎన్నికలైతే మేము ఒప్పుకోలేదు....

శ్రీ టి. అంజయ్య:— జిల్లా పరిషత్ ఎన్నికలు కూడ పార్టీ బేసిస్‌పై పెట్టలేదు....

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:— విప్ ఎందుకు ఇష్యూ చేశారు??

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—వారు మెరిట్స్‌లోకి వెడుతున్నారు?

శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా! చిత్తూరు జిల్లాలో, మాండేట్ లేకపోతే కాంగ్రెస్ అధ్యక్షుడు మేము చెప్పినట్లు చేయలేదని ఏ అధికారముతో యిద్దరు మంత్రులను సస్పెండు చేశారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— వారు మెరిట్స్‌లోకి పోతున్నారు?

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:— ఒకసారి మాట్లాడిన తరువాత మెరిట్స్‌మీద మాట్లాడకూడదని ఎక్కడా లేదు. ఈ ఎన్నికల పద్ధతి కేవలం ఒకే ఉద్దేశానికి కేంద్రీకరించబడింది. ఎలాగైనా యీ సంస్థలను హస్తగతం చేసుకోవాలని. జిల్లా పరిషత్తులను కాంగ్రెస్ పార్టీ క్యాప్చర్ చేయాలన్నప్పుడు రహస్యపద్ధతి బాగుంటుందని యీ ఆర్డినెన్సు ద్వారా చేతులు లేబట్టే పద్ధతి అవసరం అయిపోయింది. జి. ఓ. యివ్వడం జరిగింది. ఎందుకు అలా జరిగింది ? ప్రపంచ ప్రజాస్వామ్య వ్యవస్థలో హ్యాండ్స్ అప్ డెమొక్రసీ ఎక్కడైనా వుందా? ఈ కొత్త సంస్కరణ ప్రవేశపెట్టిన ఘనత అంజయ్య ప్రభుత్వానికి దక్కింది. ఎక్కడైనా ఆంధ్ర దేశములో ఎం. ఎల్. ఎ, ఎం. ఎల్. సి, ఎం. పి. వున్నప్పుడు తన జిల్లా పరిషత్తుకు ఆప్ట్ చేసుకొవచ్చుననే రూలు పాస్‌చేశారు, ఎందుకు చేశారు? దీని వెనకాలవున్న వుద్దేశం ఏమిటి? The only aim and the only objective behind all these Amendments was to capture all the Institutions by hook or crook అందుచేత యీ ఎక్స్‌ట్రార్డినరీ పద్ధతిలో వున్న యీ బిల్లును యింటరడక్షన్ స్టేజిలోనే నేను వ్యతిరేకిస్తున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats and Pan ͦ hayat Samithis and Zilla Parishads Act (Third Amendment) Bill, 1981.

Sri P. Sundarayya pressed for division.

The House thus divided :—Ayes 69; Noes 17; Neutrals: nil.

The motion was adopted and the Bill was introduced.

Mr. Deputy Speaker :—I am to announce that amendments to the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Third Amendment) Bill, 1981 received upto 1-30 p.m., to-day.

శ్రీ జి. లచ్చన్న:— అధ్యక్షా! ఈ బిల్లును రేపు కూడ చర్చించడానికి అవకాశముంది. నిన్న మధ్యాహ్నం 4 గంటల ప్రాంతములో బి ఎ సి కూర్చున్న సందర్భంలో యీ బిల్లును అందజేశారు. అందుకని అమెండ్

మెంట్సు కొరకు రేపు ఉదయం పదిన్నర గంటల వరకైనా టైము యివ్వండి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— మాట రెడీ కావడానికి టైము రావాలి.

Mr. Deputy Speaker :—I accept the request to extend the time till 8–30 a.m., to-morrow.

## THE ANDHRA PRADESH UNIVERSITY ACTS (AMENDMENT) BILL, 1981

[as passed by the Legislative Council) L. C. Bill No: 3 of 1981.]

Sri B. Venkatrama Reddy :—Sir, I beg to move that the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1981 as passed by the Legislative Council be taken into consideration.

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ బి. వెంకట్రామిరెడ్డి:— అధ్యక్షా, మార్చి ఎన్నికలు అయిన తరువాత మొట్టమొదటిసారిగా ఉభయసభల్లో గవర్నరుగారు ఎడ్రసుచేస్తూ యీ ప్రభుత్వంయొక్క లక్ష్యాలను గురించి చెప్పారు. యూనివర్శిటీస్‌లో డెమొక్రటైజేషను టేకప్ చేస్తామని— 1976 మేలో సెనెట్, సిండికేటు లేకుండా పోయినవి. కాబట్టి యూనివర్శిటీలను ప్రజాస్వామ్య వ్యవస్థలో నిర్వహించడానికి అనువైన పద్ధతిలో యూనివర్శిటీస్ యాక్టును సవరించడం జరుగుతుందనే మాటను ప్రభుత్వం తరఫున గవర్నరుగారు చెప్పారు. ఆ తరువాత ఈ ప్రభుత్వం 23-4-78 వ తేదీన వైస్‌ఛాన్సలర్స్ సమావేశం ఏర్పాటుచేసి 1-7-78 వ తేదీన ఏ రకంగా యీ యూనివర్శిటీలన్నింటిని ప్రజాస్వామ్య పద్ధతులమీద నిర్వహించడానికి అనువైన పద్ధతిలో సంస్కరించాలనే విషయములో నిర్ధారించి అమెండుమెంట్సు తెచ్చేదానికి ప్రొఫెసరు రామిరెడ్డిగారి అధ్యక్షతన కమిటీని వేయుడం జరిగింది. ఆ కమిటీవారు విస్తృతంగా అన్ని యూనివర్శిటీల విద్యార్థులతోనైతేనేమి, ఉపాధ్యాయులతోనైతేనేమి, విద్యా విషయములో ఆసక్తిగలిగిన వారితో ప్రజాప్రతినిధులతో అందరితో సంప్రదింపులు జరిపి ఒక రిపోర్టును యిచ్చిన తరువాత ఆ రిపోర్టును వైస్ ఛాన్సలర్సు కాన్ఫరెన్సు చర్చ చేసిన తరువాత తిరిగి కేబినెటు చర్చ చేసి ఒక బిల్లును రూపొందించి లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. అక్కడ కొన్ని సవరణలతో పాసు అయింది. ఆ పాసు అయిన బిల్లును ఇక్కడ చర్చకై ఆమోదం కొరకు ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లు ద్వారా ఆంధ్రయూనివర్శిటీ, ఉస్మానియా యూనివర్శిటీ, కాకతీయ యూనివర్శిటీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, నాగార్జున యూనివర్శిటీ, యీ అయిదు యూనివర్శిటీలలో కూడా యిప్పుడు వుండేటటువంటి కొన్ని ప్రొవిజన్సును అమెండుచేసి వాటి స్థానంలో మరి

కొన్ని ప్రొవిజన్సును ఏర్పాటుచేసే అవకాశం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ బిల్లు ద్వారా ముఖ్యంగా ఒక ప్రొ-వైస్‌చాన్సలర్ అనే పోస్టును- దానిని రెక్టార్ అన్నాము- పెట్టాము. ప్రొ-వైస్‌ఛాన్సలర్ అనే పదం ఉపయోగించడం మంచిది కాదని ఆ పదం వుంటే అన్ని చోట్ల రెక్టార్ అని వుండాలని యీ ముసాయిదా బిల్లులోని 40 వ పేజిలో చెప్పడం జరిగింది. వైస్‌ఛాన్సలర్‌కు అన్ని బాధ్యతలు నిర్వహించడం కష్టం అవుతుందని ఒకరుగాని యిద్దరుగాని రెక్టార్స్‌ను ఏర్పాటుచేసి వైస్‌చాన్సలర్‌కు ఎసిస్ట్ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఫైనాన్స్ ఆఫీసరు అని ప్రతి యూనివర్శిటీకి ఫైనాన్షియల్ మేటర్స్‌లో సలహాలు యివ్వడానికి ప్రభుత్వం యూనివర్శిటీ అధికారులకు మధ్యన యూనివర్శిటీ యొక్క ఫైనాన్షియల్ నెససిటీస్‌ను మానిటర్ చేయడానికి, యూనివర్శిటీని ఎసిస్ట్ చేయడానికి, ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయడం జరిగింది. యూనివర్శిటీస్‌కు బ్లాక్ గ్రాంట్సు యిస్తూ వుంటాము. వాటిని నిర్దేశించిన పద్ధతి ప్రకారం స్పెండ్ చేయడానికి తగు సహాయ సహకారాలు అంద జేయడానికి ఫైనాన్స్ ఆఫీసరును వేయడానికి అమెండుమెంటు పెట్టడం జరిగింది. సెనెట్‌లో సిండికేటులోకూడ యిప్పుడున్న దానికంటే విస్తృతమైన ప్రాతిపదికమీద ఉపాధ్యాయులకుగాని విద్యార్థులకుగాని ప్రాతినిధ్యం కల్పించడం జరిగింది. విద్యార్థులకు ఎకాడమిక్ కౌన్సిల్స్‌లో అవకాశం కలుగ జేస్తున్నాము.

అట్లాగే సెనేట్‌లో, సిండికేట్‌లో టీచర్సుకు కూడా అవకాశం కలుగ 10.30 a.m.
జేస్తున్నాము. అంతేగాకుండా సెనేట్‌లో నాన్‌టీచింగు స్టాఫ్‌కు అవకాశం కలుగజేస్తూ అమెండుమెంటు ప్రొవైడ్ చేయడం జరిగింది. సెనేట్, సిండికేట్, ఎకడమిక్ కౌన్సిలులో ఉపాధ్యాయులకు అవకాశం కలుగజేయడం జరిగింది. సెనేట్‌లో బై ఎలక్షను ఐదుగురికి, బై నామినేషను 16 గురికి, అరుగురికి యూనివర్శిటీ కాలేజీలనుంచి, 10 మందికి ఎఫిలియేటెడ్ కాలేజీలనుంచి ఏర్పాటు అయ్యే ప్రొవిజను ఏర్పాటు చేశాము. అట్లాగే ఎకడమిక్ కౌన్సిలు లో 10 మంది యూనివర్శిటీ నుంచి, ఎఫిలియేటెడ్ కాలేజీలనుంచి టీచర్సుకు అవకాశం కల్గేట్లు చేయడం జరిగింది. అట్లాగే విద్యార్థులకు కూడా అవకాశం కలుగజేయడం జరిగింది. ఇది ఒక విశిష్టమైన పరిణామము. ఇద్దరు విద్యార్థులు యూనివర్శిటీ కాలేజీలనుంచి, నలుగురు విద్యార్థులు ఎఫిలియేటెడ్ కాలేజీలనుంచి వచ్చేట్లుగా, ఇద్దరు విద్యార్థులు నామినేట్ అయ్యేట్లుగా; మొత్తం 8 మందికి అవకాశం కలుగజేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అట్లాగే ఎకడమిక్ కౌన్సిలులో మొట్ట మొదటిసారిగా ఆరుగురు యూనివర్శిటీ విద్యార్థులకు అవకాశం కలుగ జేయడం జరిగింది. అట్లాగే రిజిస్టర్డు గ్రాడ్యుయేట్సు 20 మందిని ఎలక్షను ద్వారా సెనేట్‌కు అవకాశం కలుగజేయడం జరిగింది. ఎమ్. ఎల్. ఏస్‌కు తొమ్మిది మందికి- అందులో ఒక ఎస్. సి. ని, ఒక ఎస్. టిని బై ఎలక్షను

ద్వారా అవకాశం కలుగజేయడం జరిగింది. ఎమ్. ఎల్. సిలలో ముగ్గురికి- అందులో ఒక ఎస్. సి. ఒక ఎస్. టి. కి అవకాశం కలుగజేయడం జరిగింది. సిండికేట్‌లో ఎమ్. ఎల్. ఏస్ ముగ్గురికి, ఎమ్. ఎల్. సిలకు ఇద్దరికి అవకాశం కలుగజేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అట్లాగే షెడ్యూల్డు కాస్టువారికి, షెడ్యూల్డు ట్రయిబ్సువారికి, బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి బై నామినేషను ఒక్కొక్కటి, ఉమెన్‌కు ఒకటి, నాన్‌టీచింగు స్టాఫ్‌కు సెనేట్‌లో బై ఎలక్షను ఇద్దరికి సభ్యత్వం ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అట్లాగే సెలక్షను కమిటీలను కూడా నిర్దిష్టమైన ప్రాతిపదికమీద చేసే ప్రయత్నం చేశామని మనవి చేస్తున్నాను. విస్తృతమైన ప్రాతిపదికమీద యూనివర్శిటీలు నడవడానికి ఇప్పుడున్నటువంటి యాక్టుకు కొన్ని సవరణలు ప్రవేశపెట్టాము. ఎక్కడ ఏ క్లాజులో అమెండుమెంటు చేయాలనే విషయం విపులంగా లెజిస్లేటివ్ కౌన్సిలులో చర్చ చేయడం జరిగింది. వారు కొన్ని సవరణలు ఇచ్చారు. ఆ సవరణలు కూడా పొందుపరచి లెజిస్లేటివ్ కౌన్సిలులో ఆమోదించబడినటువంటి ఈ బిల్లును సభవారిముందు ఉంచుతున్నాను. వారు చర్చచేసి వారి యొక్క అమూల్యమైన సలహాలు ఇచ్చి ఈ బిల్లును ఆమోదించాలని కోరుచున్నాను.

శ్రీ పి. సుందరయ్య :- అధ్యక్షా ! మంత్రిగారు ఇది చాలా డెమోక్రాటిక్‌గా చేశామని అన్నారు. అది వాస్తవం కాదు. ఉన్నది ఉన్నట్లుగానే కొద్ది సవరణలుచేసి తీసుకొని వచ్చారు. ఆశయం మాత్రం మంచిదే. కాని చేతలు మాత్రం దానికి పరస్పర విరుద్ధంగా చేయడం అనేది అలవాటు అయిపోయింది. దీని నగ్నస్వరూపం పూర్తిగా కనిపించకుండా పైపూత పూసారు. నిజంగా ప్రజాతంత్రంగా యూనివర్శిటీలను నడిపే పద్ధతి కానేకాదు. వీటికి మేము సవరణలుకూడా పంపించాము. వైస్‌ఛాన్సలర్ దగ్గరనుంచి సెనేట్‌వరకు ప్రధానంగా నామినేటెడ్ సభ్యులతో ప్రభుత్వం సాగించే పద్ధతి ఇది. అది పైపూత పెట్టడానికి అక్కడక్కడ ఎన్నికలు పెట్టారు. మేము సవరణలు ఇచ్చామనుకోండి. వాటిని మీకు మెజారిటీ ఉందని త్రోసి వేస్తారనుకోండి. ఇది ప్రజాస్వామ్యతంత్రానికి విరుద్ధం కనుక మేము చెప్పవలసిన అవసరంఉంది. అసలు వైస్‌ఛాన్సలర్‌ను ఎన్నుకునేపద్ధతి చూడండి. ఇందులో ఏమి ఉందో చూడండి. Vice-Chancellors shall be appointed by the Chancellor from out of a panel of names suggested by a Committee consisting of...... ఒక పానల్ తయారు చేయడానికి కమిటీని వేస్తారు. ఆ కమిటీలో ఉన్నవారిని చేస్తారని అన్నారు. ఆ పానల్ ఎవరు సూచించాలంటే నామినీ ఆఫ్ ఛాన్సలర్. ఆ ఛాన్సలర్ ఎవరుఅంటే గవర్నరు. ఈ గవర్నరు నియమించేప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏదో సలహా అడిగితే అడగవచ్చు లేకపోతే లేదు. కేంద్రప్రభుత్వం తన ఇష్టం వచ్చిన వారిని అప్పాయింటు

చేయడానికి అధికారం ఉంది. అందుచేత అది ఏ రకంగా డెమోక్రసీ అవుతుంది. కేంద్ర ప్రభుత్వ ఏజెంటుగా ఉన్న గవర్నరును చాన్సలర్‌గా చేసి ఆ చాన్సలర్‌నే యూనివర్శిటీకంతటికి సర్వాధికారిగా పెట్టడమనేది డెమోక్రసీ ఎలాగఅవుతుంది? మన ప్రజలు ఎన్నుకున్నటువంటి వారి యొక్క ఆమోదంతో ఛాన్సలర్ చేస్తున్నారా? ఈ మధ్య కేరళలో ఒకటి జరిగింది. గవర్నరు ఛాన్సలర్ కనుక గవర్నరు ప్రభుత్వం యొక్క సలహా తీసుకొని వైస్ చాన్సలర్‌ను నియమించాలి. కాని మొన్న కేరళ యూనివర్శిటీలో ఒకటి జరిగింది. కేరళలోని మంత్రివర్గాన్ని ఏమీ సంప్రదించకుండా ఢిల్లీ నుంచి అధికారం వచ్చిందని వైస్‌ఛాన్సలర్‌ను నామినేట్ చేశారు. రాజకీయ పార్టీని దృష్టిలో పెట్టుకొని చేశారు. ఆ విధంగా చేయడం తప్పు. ఇప్పుడు కూడా అదే రకంగా చేస్తున్నారు. మనమీద పెత్తనం చేయడానికి గవర్నరును ఢిల్లీ నుంచి పంపితే వైస్ ఛాన్సలర్‌ను నియమిస్తున్నారు. ఆ ఛాన్సలర్‌కు సర్వాధికారాలు ఇవ్వడం తప్పు. ఇక పేనల్ ఉంది. గవర్నర్‌యొక్క నామినేషన్. అతను ఇష్టమువచ్చిన వారిని చేయుపచ్చును. రెండవది గవర్నమెంటు ఇంకొక నామినీని వేయువచ్చు. గవర్నమెంటు అంటే చీఫ్ మినిష్టరుకావచ్చు, ఎవరో ఒకరు చేయువచ్చు. సరే దీనికి ముగ్గురో 5 గురో చెప్పలేదనుకోండి. కేరళలో ముగ్గురుగాని, ఇద్దరుగాని అని ఉందనుకోండి. అది ఒక పెద్ద పద్మవ్యూహంలా ఉంది. గవర్నమెంటు తమ ఇష్టముపచ్చిన వారిని నామినేట్ చేయువచ్చు. మరి ఇది ఏ విధంగా ప్రజాతంత్రము? అందుచేత దీనికి మేము ఒకటి ఇస్తున్నాము. మేము లోకాయుక్త బిల్లుమీదకూడా బహిరంగంగా పత్రికలకు ఇచ్చాము ప్రభుత్వము పత్రికలకే ఇచ్చింది కాబట్టి. లోకాయుక్త అనే అతడిని చీఫ్ జస్టిస్ నామినేట్ చేయువలసింది మామూలు గవర్నమెంట్ నామినేట్ చేయాలి అంటే మేము దానికి వ్యతిరేకించి ఒక ప్రిన్సిపుల్ చెప్పాము. వారికి హైకోర్టు చీఫ్ జస్టిస్ కంటే ఎక్కువ స్థానం ఇచ్చాము కాబట్టి వారిని రెండు హౌస్‌లలోను ఉన్న అపోజిషన్ పార్టీలయొక్క రిప్రజెంటేటివ్‌ని సంప్రదించి వారి అంగీకారముతో చేయాలి అని అట్లా అంగీకారము కుదరనిచో లోకాయుక్తను నియమించే అధికారం సుప్రీమ్‌కోర్టు చీఫ్ జస్టిస్‌కే ఇవ్వాలి అని మేము అన్నాము. గవర్నమెంటు ఇవ్వము అంది. ప్రతిపక్షాల అభిప్రాయం తీసుకుంటాముగాని మేము మా ఇష్టము వచ్చినట్లే చేస్తాము అన్నారు. దానిమీద ప్రతిపక్షాలు దానిని మేము అంగీకరించము అని అన్నాము. లోకాయుక్తను ప్రతిపక్షాలతో సంప్రదించి వారి అంగీకారముతో నియామకం చేయాలి అన్నాము. అదే ప్రిన్సిపుల్ ఈ వైస్ ఛాన్సలర్స్ విషయంలోకూడా పాటించాలని మా సవరణ. ఇతర ప్రతిపక్షాలతో ఇంకా సంప్రదించలేదనుకోండి—

"The Vice-Chancellor shall be appionted by the Chief Justice of Andhra Pradesh High Court from a panel of names suggested by

a Committee consisting of two persons elected by the Syndicate according to the principle of proportional representation by single transferable vote and two persons elected by the joint session of both the Houses of Legislature of Andhra Pradesh according to the principle of proportional representation and by single transferable vote and one person elected by all the teaching staff of all the affiliated colleges elected according to the principle of proportional representation by single transferable vote." మేము ఇచ్చిన సూచనలో ఈ పేనలులో 5 గురు ఉండాలని వారిని సిండికేటు ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ చేత సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటుతో వారిని ఎన్నుకోవాలని అన్నాము. దేశంలో ప్రజాతంత్రం ఉండాలి అంటే ప్రతిపక్షాలు ఉండాలి అని ప్రతిపక్షాలనుకూడా రికగ్నైజుచేసి వారికికూడా ప్రాతినిధ్యం ఇస్తేనే బాగుంటుంది గాని ఏదో పెత్తనం చేస్తాము అని ఇదికూడా చేస్తే బాగుండదు, ఉపయోగంలేదు. వైస్‌ఛాన్సలర్ ఎన్నుకునేదానిలోకూడా గవర్నర్ నామినేషన్ ప్రకారం నామినేషన్ లాటంలేదు. బడిపంతులు అపోజిషన్ ఉన్నట్లయితే ఒక ప్రతినిధిని వారి తరపునకూడా ఇచ్చేదానికి వీలుండాలి. విస్తృతమైన అధికారం ఉన్న సిండికేటుని మీరు గుర్తించలేదు. ఇది ఎన్నుకునే పద్ధతా? ఇది కళ్ళు తుడిచే పద్ధతే తప్ప ప్రజాతంత్రానికి పనికిరాదు. సిండికేటు ఏదో సంవత్సరానికి ఒక పర్యాయము కూర్చోవడంతప్ప ఏమీ లేదు. అధికారం ఉండి సిండికేటు ఒకటి ఉన్నా మంచిది. కనీసం వైస్‌చాన్సలర్‌ని ఎన్నుకునేప్పుడు అయినా వారి తరఫున ఇద్దరిని అయినా పెడితే మెరుగుగా ఉంటుంది. ఇది అయినా చేయాలి. పేనల్‌ని చీఫ్ జస్టిస్ నామినేట్ చేయాలి. ఇది ఇతర యూనివర్శిటీలలో ఉందా లేదా అనేది మనకు అనవసరం. ఇది సరి అయిన పద్ధతా కాదా అనేదే మాకు గిటురాయి. అంతేకాదు వెంకటేశ్వర యూనివర్శిటీ ఏర్పాటు చేసినప్పుడు దానిలో వైస్‌చాన్సలర్‌ని చీఫ్ జస్టిస్ ఏర్పాటుచేసే దానికి దానిలో ఉంటే దానికి గవర్నమెంటుకి చిక్కువచ్చిందని ఆ ఏక్టుని ఎమెండు చేసుకున్నారు. మరి డబ్బు మాకు వద్దు అంతా కేంద్రానికే ఇచ్చివేస్తాము అంటే కేంద్ర యూనివర్శిటీస్ ఎంత డబ్బు విద్యార్థులను బట్టి మన ఆంధ్రదేశంలో ఉన్న యూనివర్శిటీస్‌కి అన్నిటికి ఇస్తోంది? అది అట్లా ఇచ్చినప్పుడు వారికే ఇస్తే ఇబ్బంది ఉండదు. ఇది ప్రజాతంత్రంగా నడిపే పద్ధతి కాదు. యూనివర్శిటీల అటానమీ గవర్నమెంటు చేతిలో దెబ్బ తినకుండా ఉండాలి అంటే ఇది చీఫ్ జస్టిస్ నామినేట్ చేసేట్లయితేనే బాగుంటుంది. జుడిషియరికే అటువంటి వైస్ చాన్సలర్‌ని ఏర్పాటు చేయడానికి అధికారం ఇవ్వడం మంచిదని నా ఉద్దేశం. జడ్జీలు మంత్రులకన్న ఏమి తక్కువ, వీరు చేసిన తప్పులు వారు చేయరా అని ప్రభుత్వం వాదించవచ్చు. కాని వీరిలో కొంతమంది మంచివారు ఉన్నట్లే వారిలోకూడా కొంత మంది ఉండవచ్చు. మనకు లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడిషియరీ అని ఉన్నప్పుడు జుడిషియరీకి కూడా కొంత అధికారం ఇస్తే ఒకదానిమీద ఒకటి కౌంటర్ చెక్‌గా ఉంటాయి. అందుచేత చీఫ్ జస్టిస్‌కి అధికారం ఇవ్వాలి అనేది మా సవరణ.

అపోజిషన్‌పార్టీకి చెందిన వారంతా సమావేశమయి ఆ రిప్రజెంటేటివ్ గవర్నమెంటు రిప్రజంటేటివ్ కలిసి యొకరిని అయితే వైస్‌ఛాన్సలర్‌గా పెడతారో ఆ రకంగా పెడితే మరీ సంతోషం. అదిలేకపోతే చీఫ్ జస్టిస్‌కు వైస్ చాన్సలర్ నామినేట్ చేసే అధికారం యివ్వాలనేది మా రెండవ సవరణ. గవర్నమెంటు చెప్పేది ఏమిటి? వారు యిచ్చిన డబ్బును కొన్ని యూనివర్శిటీస్ విద్యా విషయకంగా కాకుండా గోడలు కట్టడానికి, రెండువేల ఎకరములు యూనివర్శిటీ కాంప్లెక్స్ అయితే అక్కడ హాస్టల్స్‌కు, లేబరేటరీస్‌కు ప్రాధాన్యం యివ్వకుండా అక్కడ మేకలు గడ్డిమేయకుండా ఉండేదానికి యీ రెండువేల ఎకరముల చుట్టూ గోడ కట్టే పరిస్థితులు ఉన్నాయి. సెంట్రల్ యూనివర్శిటీకి. అట్లాగే నాగార్జున యూనివర్శిటీకి అదే గతి పట్టింది. అక్కడ హాస్టల్స్ లేవు, లేబరేటరీస్ లేవు అని గోల పెడుతూ ఉంటే అటువంటి పరిస్థితుల్లో గోడలుకట్టేపరిస్థితి ఉండి డబ్బు దుర్వినియోగం అవుతోంది. కాబట్టి దీనిని చెకప్ చేసే దానిని ఫైనాన్షియల్ ఆఫీసరు ఉండాలని అన్నారు. ఎక్కడో కొన్ని తప్పులు చేస్తే దానిని విచారణ చేయడానికి ఉండాలి తప్ప రోజూరోజూ యీ ఫైనాన్షియల్ ఆఫీసరు జోక్యం చేసుకోవడం మొదలు పెడితే అక్కడ యే ఉద్దేశ్యంతో ప్రజాభ్యుదయానికి పరిపాలన జరపాలని అనుకున్నామో అది జరగడం లేదు. తప్పుడు పనులు జరిగితే దానిని దిద్దడానికి ఫైనాన్షియల్ ఆఫీసరు ఉండాలి కాని ప్రతిదీ ఆయన ఆమోదం పొందాలంటే ఆ యూనివర్శిటీలు పనిచేయడం కష్టం. ఎప్పుడూ ఫైనాన్స్ డిపార్టుమెంటుతో అన్ని డిపార్టుమెంట్స్ దెబ్బలాటే. అక్కడఉన్న క్లార్క్ ఆ ఓచర్ లేదనో, యీ ఓచర్ లేదనో అబ్జక్షన్స్ పెట్టడం, కాని లక్షలు, కోట్లరూపాయలు దుర్వినియోగం జరిగితే పట్టుకోలేరు. అక్కడ 50 రూపాయలు తగ్గింది, యిక్కడ 200 రూపాయలు తగ్గిందని యీ లెక్కలలో పోతోంది. అంతే కాకుండా అక్కడ యీ ఫైనాన్షియల్ ఆఫీసరును పెడుతున్నారంటే అక్కడ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి. రెండవ ప్రక్కన అక్కడ పనులు కూడా జరిగేటట్లు చూడాలి. మరి ఫైనాన్షియల్ ఆఫీసరు ఉండాలంటే యెప్పటికప్పుడు రిపోర్ట్సు ఆ యూనివర్శిటీస్ ద్వారా తిరిగి రావడానికి ఆలస్యం అవుతుందని, అనుకుంటే సరాసరి మీరు ఆ రిపోర్టు ఫైనాన్షియల్ ఆఫీసరు ద్వారాకాని, డబ్బు ఒకదానికి పెట్టేది యింకొకదానికి ఖర్చు పెట్టినారని సమస్య వస్తే అది యూనివర్శిటీ దృష్టికే కాకుండా మీ దృష్టికి కూడా రావాలని ఫైనాన్షియల్ ఆఫీసరు ఉండాలనుకుంటే పెట్టవచ్చును. కాని రోజు రోజూ ఫైనాన్షియల్ ఆఫీసరు జోక్యం చేసుకోకూడదు. ఆ డబ్బు మీరే పెట్టుకోవాలి కాని మరల యూనివర్శిటీ దగ్గర నుంచి వసూలు చేసేది పనికిరాదు. దీనికి ప్రొవిజన్ పెట్టుకోండి. Provided the Said Finance Officer shall have no right to interfere in the decisions of Vice-Chancellor or Syndicate or Financial Sub-Committee of the University. He can bring to the notice of University authorities and to the Government what he

considers irregular spending of the finances and if the Government does not give any direction within a fortnight the decision of the University authorities is final. అది కాకుండా ఒక అబ్జక్షన్ పెడతారు. గవర్నమెంటు దానిని నెలల కొలదీ చేయకుండా పెడితే అది రోజు రోజుకు అడ్మినిస్ట్రేషన్‌కు చిక్కు వస్తోంది. ఫైనాన్షియల్ ఆఫీసరు ఉండాలనుకుంటే ఆ యూనివర్శిటీ పనికి అడ్డం రాకుండా దానికి సంబంధించిన వివరాలు రిపోర్టు 15 రోజులలోగా వారం రోజులలో యివ్వాలని ఆర్డరు యివ్వాలి. 15 రోజులలో కాకపోతే దానిని ఆర్డినెన్స్‌లోకి తీసుకొని అది యింప్లిమెంట్ కావాలి లేకపోతే ఆ యూనివర్శిటీ ఫంక్షన్ చేయడం సాధ్యంకాదు. ఇది నాయొక్క మేజర్ అమెండ్‌మెంట్. ఈ సెనేటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఫంక్షన్ చేయాలంటే అది అలంకారప్రాయంగా ఉండేటట్లు కాకుండా అది మూడు నెలలకు, నాలుగు నెలలకు ఒకసారి అయినా 3, 4, 5 రోజులు మీట్ అయి ఆ యూనివర్శిటీకి సంబంధించిన వివరాలు చర్చించి తగు నిర్ణయాలు తీసుకొని చేస్తే తప్ప యీ సెనేటు ఉండడంలో ఉపయోగంలేదు. దీనికి ఆ విధంగా క్లాజ్ పెట్టాలి. అది క్లాజ్‌గా పెట్టకపోయినా రూల్స్ ఆఫ్ ప్రొసీజర్‌లో సెనేట్ తప్పని సరిగా మూడు మాసాలకు ఒక పర్యాయం సమావేశం అయి యూనివర్శిటీకి సంబంధించిన అన్ని విషయాలు రివ్యూ చేసేనిర్ణయాలు చేయవలసిఉంటుందనే క్లాజ్ పెట్టినా సరే లేకరూల్సులో పెట్టినా సరే లేకపోతే యీ సెనేటు ఉండి నిరర్ధకం. కనుక ఆ విధంగా చేసి దీనిలో మార్పులు రావాలి. ఇవి చేసినప్పుడు సెక్షన్ 15లో ఐటెం 9,10,11,12, చూడండి. ఐటెమ్ 9 లో ప్రిన్సిపాల్/డీన్స్ ఆఫ్ ది యూనివర్శిటీ అండ్ ప్రొఫెషనల్ కాలేజస్/స్కూల్స్ అంతా ఉండవచ్చును అన్నారు. బాగానే ఉంది. కాని One third of the Principals of the affiliated Colleges appointed by rotation by the Chancellor అంటే యీ ఛాన్సలర్ చేత రొటేషన్‌లో అప్పాయింట్‌మెంట్ యెందుకు పెడుతున్నారో అర్థం కావడంలేదు. రొటేషన్‌లో బై సీనియారిటీ ఉండాలి. సీనియారిటీ అంటే 3 సంవత్సరములు అయినా రొటేషన్ దానికే వస్తారు. One third of the Principals of the affiliated Colleges appointed by rotation by the Chancellor అఫిలియేటెడ్ కాలేజస్‌కు సిండికేటులో మెంబర్స్ ఉండవచ్చును. కాని అక్కడ యెంతమంది ఉండాలని అంటే మినిమమ్ 500 మందిని పెట్టండి. అప్పాయింటెడ్ బై రొటేషన్ అనేది యిది నామినేషన్ పద్ధతి తప్ప యింకొకటి కాదు. అందువల్ల ఛాన్సలర్‌కు హోదా ఉంది కనుక ఆయన తన మనుష్యులు యెంతమంది ఉండాలో అంతమందిని వేసుకోవడం జరుగుతోంది. కనుక ఈ రొటేషన్ పద్ధతికి అర్థంలేదు. అఫిలియెటెట్ కాలేజీ ప్రిన్సిపాల్స్‌ను ఆటోమేటిక్‌గా మెంబర్స్‌గా చేయాలనేది ఒకటి, డీన్స్ ఆఫ్ ఫాకల్టీస్/స్కూల్స్ అందరూ కూడా సెనేట్ మెంబర్స్‌గా ఉంటారని పెట్టినారు. నాకు అభ్యంతరం లేదు. ఒక యూనివర్శిటీలో 100 కాలేజీలు ఉండవచ్చును 50 కాలేజీలు ఉంటాయంటే ఉండనివ్వండి. In Item No. (xi) also Six teachers of the University and constituent

colleges and ten teachers of the affiliated colleges appointed by rotation by the Chancellor అన్నారు. రొటేషన్ (నామినేషన్) పద్ధతికి నేను పూర్తిగా వ్యతిరేకిని. టీచర్స్ రిప్రజంటేటివ్‌ను చాన్సలర్ రొటేషన్ పద్ధతిలో చేయడం యేమిటి ? ఎక్కడ కూడా కానిస్టిట్యుయంట్ కాలేజస్‌కు ఎఫిలియేటెడ్ కాలేజస్‌కు తేడా చూడాలి. అందువల్ల ఎఫిలియేటెడ్ కాలేజీ యొక్క స్టేండర్డ్‌ను పెంచి కానిస్టిట్యుయంట్ కాలేజీ మాదిరిగా నడిపేదానికి సహాయం చేయకుండా యిది రెండవ రకం కాలేజీ అని, యీ టీచర్స్ రెండవ రకం సిటిజన్స్ అని యీ స్టూడెంట్స్ కూడా మూడవ రకం స్టూడెంట్స్ అని యీ రకంగా ఎడ్యుకేషనల్‌లో దొంతరులు పెట్టడంతో యూనివర్శిటీలకు ఆదర్శం కానేకాదు. ఎఫిలియేటెడ్ కాలేజీలకు, కానిస్టిట్యుయంట్ కాలేజీలకు స్వంత రిప్రజంటేషన్ కావాలంటే టీచర్స్ అందరూ కలిసి ఎన్ను కోవాలి. ఆ ఎన్నికలు వచ్చినప్పుడు అన్ని పక్షాలు దానిలో ఉండాలంటే it should be proportional representation by single transferable vote. Five teachers elected from Government and private colleges including professional colleges అక్కడ ఎన్నికలలో గవర్నమెంట్ మరియు 11-00 a.m ప్రయివేటు అఫిలియేటెడ్ కాలేజెస్ నుండి ముగ్గురు, యూనివర్శిటీ కాన్స్టిట్యూ యెంట్ కాలేజెస్ నుండి ఇద్దరిని ఈ ఐదుగురికి అక్కడ ఎన్నికలు పెడు తున్నారు. 16 మందిని చాన్సెలర్ నామినేట్ చేస్తున్నారంటే ఈపద్ధతి బాగులేదు. దీన్ని తీసివేసి, 16 మరియు ఐదుగురు, యింకొక నలుగురు వున్నారు మొత్తము 25 మందికి కూడా అఫిలియేటెడ్ కాలేజెస్, కాన్‌స్టిట్యూయెంట్ కాలేజెస్ అనే తేడా లేకుండా ఆ టీచర్సుని ప్రపోర్షనల్ రెప్రజెంటేషన్ సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటింగ్ క్రింద ఎన్నుకుంటే అపుడు టీచర్స్‌యొక్క నిజమైన ప్రతినిధులు వస్తారు. అపుడు డెమొక్రాటిక్ వేలో చేసినట్లు అవుతుంది. నామినేషన్ ప్రిన్సిపుల్ ప్రత్యేకంగా పెట్టుకొని, ఎన్నికలు నామకహా 1-2 పెట్టుకుంటే ప్రతిపక్షాలకుగాని, ప్రజాతంత్రానికి గాని సంతృప్తికరంగా వుండదు. మంత్రిగారు ఏమి చెప్పినా, వారు అంగీకరించినా అంగీకరించక పోయినా మిగిలిన యూనివర్శిటీలు ఇంతకన్నా అధ్వాన్నంగావున్నా యంటే అది ఏమీ బాగులేదు. ఆ వాదన వద్దు. ఎడ్యుకేషన్ యొక్క మెరిట్‌ను బట్టి చేయండి. తెలుగులో ఒక సామెత వుంది. "చెట్టులేనిచోట ఆముదపు చెట్టే మహా వృక్ష" మని అంటారు. గుడ్డికంటే మెల్ల మెరుగని చెప్పుకోవటంలో తప్పులేదు. కాని ఈ పద్ధతిగా చెప్పుకోవటం గొప్ప అనిపించుకోదు.

క్లాస్ (2) లైఫ్ మెంబర్ల గురించి చూద్దాము. మొదటిదానిలో నాకేమీ అభ్యంతరమేమీ లేదు. Such number of persons not exceeding three as may be appointed, on the recommendation of the Syndicate by the Senate to be Life Members on the grouud that they have rendered eminent service to education. మూడు కాకపోతే 10 మందిని పెట్టండి నాకు అభ్యంతరములేదు. కాని రెండవ క్లాజు మాత్రము ఎంపక్కనగా తీసివేస్తే మన విద్యావిధానము అంత త్వరగా బాగుపడుతుంది. ఎందుకంటే

"All persons who made a donation of not less than rupees one lakh to or for the purposes of the University" లక్షరూపాయలు డొనేషన్ ఇస్తే జీవిత పర్యంతము సెనేట్ సభ్యుడు అవుతాడు. ఇదేమి ప్రిన్సిపుల్. ఇదేమి బాగులేదు. వెంకట్రామిరెడ్డి గారు కాంప్రిహెన్సివ్ ఎడ్యుకేషన్‌బిల్ ప్రవేశపెట్టినపుడు కాపిటేషన్‌ఫీజు వసూలుచేయకూడదని పెట్టారు. కాని అది ఏదో రకంగా వసూలు వేస్తూనే వున్నారు. విద్యార్థులు, బాధపడుతూనే వున్నారు. టీచర్లను బాధపెడుతూనే వున్నారు. డబ్బిచ్చి మెడికల్ సీటుగాని, ఇంజనీరింగ్ సీటుగాని కొనుక్కనే బదులుగా లక్షరూపాయలు ఇచ్చి జీవిత పర్యంతము సెనేట్ సభ్యునిగా చేయండి. అపుడు నేను పెక్కరించవలసి వస్తుంది. విద్యార్థులు లక్ష రూపాయలు ఇచ్చి సెనేట్‌లో సీట్లు కొనమనండి. అపుడు సెనేట్ స్టేటస్ మార్చేదానికి వీలవుతుంది. లక్షరూపాయలు యిచ్చి జీవిత పర్యంతము సెనేట్ సభ్యునిగా చేయడం తప్పు. మెరిట్‌నుబట్టి, ఎడ్యుకేషన్ సర్వీసును బట్టి ఇంగ్గురుకాదు 5 గురిని పెట్టండి అందులో అర్థముంది. డబ్బు యిస్తే సెనేట్ లైఫ్ మెంబరు అవుతాడు అని అంత బహిరంగంగా అమ్మవద్దు. అది తీసివేయండి. ఇది వరకే చేసిన వాండ్లను వుండనీయండి. డిస్క్వాలిఫయి చేయవద్దు. కొత్తవాళ్ళను చేర్చుకో వద్దు. ఎలెక్టెడ్ మెంబర్స్ అన్నారు. "20 persons ordinarily resident in the University area elected by the registered graduates " అని దీనిలోవుంది. రిజిష్టర్డ్ గ్రాడ్యుయేట్స్ అనేది అర్థములేనిది. యూనివర్శిటీ ఏరియాలో వున్న గ్రాడ్యుయేట్స్‌కు ప్రాతినిధ్యము యివ్వాలనుకుంటే ప్రతి సంవత్సరము ఒకసారి నెల ఆఖరి నెలలో సెనేట్ ఎన్నికలకు 6 నెలల ముందు ఆ ఏరియాలో నివశిస్తున్న గ్రాడ్యుయేట్స్‌లిస్టు ప్రభుత్వంగాని, యూనివర్శిటీ వారు తయారుచేసి, వాళ్ళందరికీ కూడా ఎన్నికలలో పాల్గొనేటట్లుగా బూతులు అప్పటికప్పుడు ఏర్పాటుచేసి, ఓట్లు వేసేటట్లు చేయాలి. అపుడు రియల్ రెప్రజెంటేటివ్స్ వస్తారు. అట్లాకాకుండా, కొంతమందిని మాత్రము రిజిష్టర్ చేయించడం, వాళ్ళతో ముందుగనే ఓట్లు తీసుకొని దగ్గర పెట్టుకోవడం ఈవిధంగా గ్రాడ్యుయేట్స్ కాన్‌స్టిట్యూయెన్సీస్ అన్ని దుర్వినియోగము అవుతున్నవి. యూనివర్శిటీకి సంబంధించినంతవరకు ఇందులో మార్పు తీసుకొని రావలెను. అసెంబ్లీనుండి, కౌన్సిల్ నుండి విద్యామంత్రిగారు ఒకటి అన్నారు. మేము సరాసరి సెనెట్‌కు సిండికేట్‌కు ఎన్నుకొన్నామనిఅన్నారు. ఇదికూడా ఒక రకంగా నామినేషన్ తప్ప మరొకటి కాదు. ఎందుకంటే "Nine persons elected from among themselves by the members of the Andhra Pradesh Legislative Assembly of whom one shall belong to the Scheduled Castes " ఎపుడయితే మీరు ఒకరని చెప్పారో ప్రపోర్షనల్ రెప్రజెంటేషన్ సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు క్రింద రావు. ఒకరంటే మెజారిటీ. మెజారిటీ అంటే ప్రభుత్వము. షెడ్యూలు కులాలవారిని, తెగలవారిని ప్రభుత్వము గ్యారంటీ చేసుకొన్నది. ఇద్దరుపోతే మిగిలినది

ఏడుగురు. ఈ ఏడుగురిని మీరు సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటుమీద ఎన్నుకోరు. ప్రభుత్వానికి ఎట్లాగూ మెజారిటీ వుంది. అందువల్ల ఆ ఏడుగురు వాళ్ళ మనుషులే అవుతారు. ప్రతిపక్షానికి అవకాశములేదు. ఏదియైనా దయదలచి "మీరు చెప్పినట్లు చేస్తా" మనిసహృదయంగా వాగ్దానముచేస్తే తప్ప, ప్రతిపక్షానికి అవకాశము లేదు. మీరు అధికారపార్టీలో వున్నారు. ఈ ఏడుగురిని అసెంబ్లీ నుండి ఎన్నుకోవడం పెద్ద సమస్య కాదు. అందుచేత రెండు హౌస్‌ల శాసన సభ్యులు అందరూ కలిసి ఒక ఎలెక్టెడ్ కాలేజీగా ఏర్పడి డెమోక్రాటిక్ వేలో వాళ్ళను ప్రపోర్షనల్ రెప్రజెంటేషన్ - సింగిల్ ట్రాన్స్‌ఫరబల్ ఓటుతో ఎన్నుకోవలెను. అప్పుడు ప్రతిపక్షానికి ఒప్పుదలగా వుంటుంది. షెడ్యూలు కులాలు, తెగలు అపుడు పోటీ పడతారు. ఆ పోటీ పెడతారని నాకు తెలుసు. మా సూచన ఏమిటంటే 15 persons to be elected from among themselves by the Members of both the Houses constituting an electoral college in accordance with the principles of proportional representation by single transferable vote. రెండు హౌసెస్‌లోవున్న సభ్యులందరు కూడా ఎలెక్టెడ్ కాలేజీగా వుండి 15 మందిని ఒనరల్ సీట్సుక్రింద సెనేట్‌కు ఎన్నుకొంటారు. షెడ్యూలు కులాలు, తెగలనుండి ఐదుగురిని మీరు నామినేట్ చేసి, వాళ్ళందరిని కలిపి ఇద్దరిని ఎన్నుకొని, మేము ఐదుగురిని ఎన్నుకొనేటట్లు ప్రపోర్షనల్ రెప్రజెంటేషన్-సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటుతో ఐదుగురిని, బ్యాక్‌వర్డు క్లాస్‌కు చెందిన వారి విషయంలో స్త్రీలకు సంబంధించి ఐదుగురిని, ఆ ఐదు స్త్రీలలో ఒక పానెల్ వస్తుంది. దానికి వేరే ఎలెక్టెడ్ కాలేజీ వుంది. వి.సి.ల నుండి ఐదుగురిని నామినేషన్ పద్ధతి లేకుండా ఎన్నికచేస్తే అది డెమోక్రసీ అనిపించుకొంటుంది. అది చేసుకున్న తరువాత ఎన్నికలు In item (iii) Eleven persons to be nominated by the State Government...... అని వుంది. ప్రతిక్లాజులో నామినేషన్ బై చాన్సెలర్ లేదా గవర్న్మెంట్ అని వుంది. ఎలెక్షన్ అంటే భయం ఎందుకు మీకు? స్థానిక సంస్థలలో పంచాయితీలలో చేసినట్లుగా ఎన్నిక అయిన వారంతా మావారు అని అన్నారు. స్థానిక సంస్థలలో పార్టీ రాజకీయాలు వుండకూడదు. నామినేషన్ పద్ధతి తీసి, ఎన్నికలు ఇక్కడ కూడా పెట్టండి. ఉమెన్ ఎస్. సి, బి. సిలకు ఇదివరకే ఎన్నికలు పెట్టాము కాబట్టి ఇక్కడ నామినేషన్ తీసివేయండి. Members of the professions, such as Law, Medicine and Engineering' ముగ్గురికి కలిపి ముగ్గురు అన్నారు. మేము అనేది ఒక్కొక్కదానికి ముగ్గురినిచ్చి, ప్రపోర్షనల్ రెప్రజెంటేషన్-సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పెట్టండి. అపుడు లాయర్స్‌కు, ఇంజనీర్స్‌కు, మెడికల్ ప్రొఫెషనల్స్ వాళ్లు మనకు వ్యతిరేకం కాదు. వాళ్లు యిష్టము వచ్చిన ప్రజలను ఎన్నుకొంటారు. ప్రభుత్వము ఇష్టము వచ్చిన ముగ్గురికి నామినేషన్ పద్ధతి లేకుండా ముగ్గురికి ఎలెక్టడ్ కాలేజీగా పెట్టి ఓటర్స్ లిస్టును తయారు చేయండి. రెప్రజెంటేటివ్స్ ఆఫ్ ది మానేజిమెంట్ ఆఫ్ అఫిలియేటెడ్ కాలేజెస్ నుండి ఇద్దరిని నామినేట్ చేయాలని అన్నారు. ఈ అఫిలియేటెడ్

కాలేజెస్‌ని ఎంత త్వరగా మార్చిస్తే విద్యావిధానము అంత త్వరగా మెరుగు పడుతుంది. గవర్నమెంట్ కాలేజెస్ క్రింద అఫిలియేటెడ్ కాలేజెస్‌ని పెట్టి మానేజి మెంట్‌కు మీరు ఇద్దరిని ఎన్నుకోనండి. మానేజిమెంట్‌కు మీరు నామినేట్ చేయడం ఎందుకు? అది మంచి పద్ధతి కాదు. అదే విధంగా ఇండస్ట్రీ, కామర్స్ మరియు బాంకింగ్‌తోటి అసోసియేట్ చేసిన పర్సన్స్ నుండి ఇద్దరిని నామినేట్ చేయాలని అన్నారు. ఎన్నుకొనేటట్లు చేయండి. నామినేషన్ మాత్రము వద్దు. లేకుంటారా మానివేయండి. విద్యార్థులు : అక్కడ కూడా చాలా ప్రాధాన్యత యివ్వటము; చేసామని అన్నారు. ఏ విద్యార్థినైనా సంతృప్తిపరుస్తుందా? "Two students nominated by the Chancellor on the basis only of merit and academic attainments from among the students pursuing post-graduate studies in the University area" పోస్టు గ్రాడ్యుయేట్స్‌ని ఎంకరేజ్ చేయాలంటే విద్యార్థులను ఇద్దరిని కాకుండా ఇంకా ఎక్కువ చేయండి, నేను యిచ్చిన అమెండ్‌మెంట్స్‌లో కూడా ఎక్కువ చేయమని చెప్పాను. సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటుమీద ఎన్నుకొనమనండి.

Two students elected from the College Unions of the University Colleges;

Four students elected from the College Unions of the constituent and affiliated colleges. యూనివర్శిటీ కాలేజెస్ నుండి ఇద్దరిని, కాన్‌స్టిట్యూయెంట్ అండ్ అఫిలియేటెడ్ కాలేజెస్ నుండి నలుగురిని ఆ విధంగా ఎందుకు చేయవలసి వచ్చింది? దీనికి కారణము తెలియదు. మీకు యిష్టము వచ్చిన వారిని నామినేట్ చేసుకొన్నారు. యూనివర్శిటీలో మీరు ఏ ప్రిన్సిపుల్ లేకుండా ఎన్నికలు జరుపుతున్నారు. యూనివర్శిటీలో సెనేట్‌కు, సిండికేట్‌కు గాని, సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటుతో ఎన్నుకోవాలి తప్ప, మెరిట్‌మీద చాన్సెలర్ నామినేట్ చేసే పద్ధతి మాని, ఇన్ని మార్కులు అచెయిన్‌చేయాలని క్వాలిఫికేషన్ పెట్టండి. వైస్‌చాన్సెలర్ రెకమండ్ చేశాంని చేయడం మంచిది కాదు. విద్యార్థులకు రెప్రజెంటేషన్ ప్రకారం యివ్వాలంటే కాలేజి యూనియన్స్ యొక్క వర్కింగ్ కమిటీ యూనివర్శిటీకి ఎన్నుకొనే దానికి మినిమమ్ క్వాలిఫికేషన్ పెట్టండి. ప్రిన్సిపాల్ రెకమండేషన్, చాన్సెలర్ నామినేట్ చేయడం మంచిది కాదు. విద్యార్థులకు రెప్రజెంటేషన్ యివ్వాలంటే మెరిట్ అన్నారు. మెరిట్ ఎవరు నిర్ణయిస్తారు? ప్రిన్సిపాల్ రెకమెండ్ చేయాలి. చాన్సెలర్ దాన్ని ఆమోదించాలి. నామినేషన్ పద్ధతిమీద విద్యార్థులకు రెప్రజెంటేషన్ చేస్తున్నారు. అది మంచిది కాదు.

టీచింగ్, నాన్ టీచింగ్‌స్టాపు, వీళ్ళను కూడా ఎన్నుకోమనండి. నామినేట్ చేయడం ఎందుకు? సెనేట్ నిజంగా వుండాలంటే రూల్స్ చేస్తేతప్ప సెనేట్‌వల్ల ఉపయోగం లేదు. సెనేట్‌ని చాలా డెమొక్రాటిక్‌గా చేశాము, విస్తృత పరచాము, ఆనందించండని మంత్రిగారు అన్నారు. శాసనసభ సమా

వేరము లేకుండా డెమొక్రసి ఎలా వచ్చిపోయిందో చూడండి. విస్తృతము చేశాము 500 అన్నారు. 500 కాదు 5 వేలు పెట్టండి. చిక్కు లేదు. అది డెమొక్రసీ అనిపించుకోదు.

సిండికేట్కు వచ్చేటప్పటికి దీనిలోకూడా డ్రాస్టిక్ మార్పు చేయాలి. ఎక్స్ అఫిషియో మెంబర్స్ అన్నారు. ఇంతవరకు మాకు అభ్యంతరము లేదు. కాని మొత్తము 10 మంది వస్తారు. పి. జి. సెంటర్స్ అటానమస్ సెంటర్స్. ఇక్కడ కూడా 4-5 పైన పెట్టి, సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటుతో ఎన్నుకొనేటట్లు చేయండి. మెజారిటీ కానేకాదు. అకెడిమిక్ కౌన్సిల్లో నాలుగు అని అన్నారు. నాలుగు కాకపోతే ఐదు చేయండి. ఇక్కడ కూడా "Four persons elected by the Academic Council from among its members of whom one shall be from the Principals or Deans of the University Colleges, one from the Principals. ." నలుగురిని ఎన్నుకోవాలి, ఎన్నుకొనేది ఎకడమిక్ కౌన్సిల్. ఒక్కొక్క కాటగిరి ఒక్కొక్కరిని ఎన్నుకోవాలి. రూలింగు పార్టీ మెజారిటీ ఎవరైతే వున్నదో ఆ మనిషిని ఎన్నుకొనేదానికి అవకాశం ఉంటుంది గాని క్వాలిఫై అయిన వారిని ఎన్నుకోడానికి అవకాశం లేకుండా అధికార పార్టీ ఎవరు మెజారిటీ ఉంటే వారిని ఎన్నుకొనేది తప్పు. ఐదుగురిని ప్రపోర్షనల్ రిప్రజంటేషన్లో ఎన్నుకోవాలనేది నా సూచన.

For the Syndicate. "three persons elected from among themselves by the members of the Andhra Pradesh Legislative Assembly of whom one shall belong to the Scheduled Castes or the Scheduled Tribes and one shall belong to the Backward Classes and two persons elected from among themselves by the members of the Andhra Pradesh Legislative Council." ఇక్కడ కూడ ఒక్కొక్కరిని లెజిస్లేటివ్ ఎసెంబ్లి ఎన్నుకోవాలని. ఒక్కొక్కరు మెజారిటీపార్టీ వారిని ఎన్నుకోవాలని. సర్వ్వస్వత మెజారిటి పార్టీ వారికేగాని ప్రతిపక్షాలకు లేదు అంటే యిదేమి ప్రజాతంత్రము. మెజారిటి ఏ పార్టీకి ఉంటే వారికే సర్వ్వస్వతి వున్నదని ఉంటే డెమొక్రసీ వున్నదని చెపితే సబబు వున్నదా?

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి :— అధికార పార్టీ అని వ్రాయలేదు. అపోజిషన్ పార్టీవారు వస్తే మాకు సంతోషం.

శ్రీ పి. సుందరయ్య :— ప్రజా తంత్రం అని పేరు. ఆచరణలో ప్రజా తంత్రం లేదు. 25 పర్సెంట్ వోటర్స్ లేకుండా ప్రపంచాన్ని ఏలడానికి తయారు అవుతున్నారు.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— రూలింగ్ పార్టీ అని వ్రాయటం ఎంత అభ్యంతరకరమో, అపోజిషన్ పార్టీ అని వ్రాయడం అంత అభ్యంతరకరం. మెజారిటి అభిప్రాయం అన్నాము. అందరు అపోజిషన్ పార్టీ వారినే ఎన్నుకొన్నా సరే.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:-ప్రపోర్షనల్ రిప్రజంటేషన్‌లో all shades of opinion will be represented.

శ్రీ పి. సుందరయ్య:-దామాషా వోటింగ్, సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటింగ్ అయితే ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజలలో ఉన్న అభిమానం బట్టి వస్తారు. వందమంది వోటర్స్ ఉంటే 25 మంది చేత వోట్ వేయించుకొని ప్రజాతంత్రం అని చెప్పుకుంటున్నాము అంటే అది పొరపాటు. అది ప్రజాతంత్రం కాదు. ప్రజాతంత్రం పేరున నటన అని చెపితే సరిపోతుంది.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి:-ఒకవేళ ఎప్పుడైనా వేరే పార్టీవారు ఎక్కువ మంది వచ్చారు అనుకోండి, వారిది మెజారిటీ అంటారా లేదా?

శ్రీ పి. సుందరయ్య:-మా మెజారిటీ అనేది లేకుండా లేదు. బెంగాల్‌లో వున్నది.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి:-అక్కడ అపోజిషన్ పార్టీకి అట్లాంటి రిప్రజంటేషన్ యిస్తే చాల సంతోషం.

శ్రీ పి. సుందరయ్య:-కాంగ్రెస్ ఐ, ప్రతిపక్షాలు కలిసి ఒడంబడికకు వస్తే చేస్తాము. దేశం అంతా ఒకటే సూత్రం అయితే ఒప్పుకుంటాము.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి:-వారి ప్రభుత్వం ఉన్నచోట అమలుచేస్తే ఆలోచన చేయవచ్చు.

శ్రీ పి. సుందరయ్య:-మెజారిటీ అంటే రాజకీయపార్టీలో మెజారిటీ వస్తుంది. శాసనసభలో ఏది వున్నదో అది మెజారిటీ కాదు. బెంగాల్‌లో వున్నది మార్క్సిస్ట్ పార్టీ. కాంగ్రెస్ ఐ కి 45 శాతం వోట్లు వచ్చినాయి. 45 శాతం వ్యతిరేకం చేసుకోవడం సరియైనది కాదు. ఆ 45 శాతంలో 40 శాతం అయినా మనవైపు తెచ్చుకొనే దానికి ప్రయత్నం చేయాలి. దానికి మార్గం ఏమిటి? వారికి కూడ కమిటీలో ప్రాతినిధ్యం యివ్వాలి. దేశం అంతా ఒక సూత్రం వచ్చినప్పుడు గాని జరగదు. దేశం అంతా కాంగ్రెస్ ఐ పరిపాలనచేసి అష్టకష్టాలుపడి చావుదెబ్బలుతిని నిర్బంధ విధానానికి గురిఅయి ఉన్న పన్ను కూడ ఊడగొట్టుకొనే దానికి తయారుగా లేము. దేశం అంతా ఒకటే విధానం చేస్తే ఎక్కడ ఏ రాష్ట్రంలో ఏ పార్టీ మెజారిటీ వచ్చినా ఎలా చేయాలో ఆలోచించుకోవడంలో అర్థం వున్నది.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి:-వారు చెప్పే ఆదర్శం వారికి అవకాశం ఉన్నచోట చేసి చూపితే, మేము చూస్తాము.

శ్రీ పి. సుందరయ్య:-మాకు ఢిల్లీలో వస్తే చేసే వాళ్ళం. విజయవాడ కార్పొరేషన్‌లో మేము గెలిస్తే కొంప మునిగిపోయిందని గోల పెడుతున్నారు.

ఏమి చేయాలో తోచడం లేదు. విశాఖపట్టణంలో ప్రతిపక్షాల మద్దతుతో బి.జె.పి. గెలిస్తే ఎట్లా పడగొట్టాలని చూస్తున్నారు. మెజారిటి 50 పర్సెంట్ ఉంటే చాలు అన్నారు.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :-ఆ రెండుచోట్ల ప్రజాబలం మాదే.

శ్రీ పి. సుందరయ్య :-మీరు కొట్టుకోని స్థలం ఏదైనా వున్నదా? అయినా మేము గెలవడం లేదు. మీరు కొట్టుకోనే చోట ప్రతిపక్షం గెలిస్తే మీరు అధికారంలో ఉండడం లేదు. మాకు కూడ ప్రజలలో గణనీయమైన పలుకుబడి ఉన్నచోట గెలుస్తున్నాము. విజయవాడ మా చేతిలో వున్నది, విశాఖపట్టణం మా చేతిలో వున్నదని బి.జె.పి. మార్క్సిస్ట్ పార్టీ చెపితే దంబాచారం అని చెపుతున్నాను. మీకు ఉన్న బలాన్నిబట్టి మీరు యింకా కొట్టుకుంటూ ఉన్నారు. చిత్తూరు జిల్లాలో, గుంటూరు జిల్లాలో కొట్టుకుంటూ వున్నారు. (యింటరప్షన్) బహిరంగంగా కొట్టుకోవడం లేదు. సిండికేట్ నుంచి ఎన్నుకొనేదానికి కూడ మెంబర్‌షిప్ ఎక్కువచేసి రెండు హౌసెస్ కంబైన్డు చేసిపెట్టాలి. ప్రజాతంత్రం అనేదానిలో ప్రతిపక్షాలు ఉండే దానికి అవకాశం ఉండాలి. మునిసిపల్ ఎన్నికలు వస్తున్నాయి. మేము గెలిచే దగ్గర మునిసిపాలిటిలో కాంగ్రెస్ ఐ కి కూడ స్టాండింగ్‌కమిటీలో స్థానం యివ్వాలని వున్నది. మీరు మేయర్‌కు, డిప్యూటీ మేయర్‌కు వోట్ లేకుండా చేశారు. స్టాండింగ్ కమిటిలో వోటు యిస్తే కాంగ్రెస్ ఐ వారికే యిస్తే మెజారిటి లేదు. మా మెజారిటి సున్న. రేపు వచ్చినప్పుడు అది మేము ప్రతిపాదిస్తాము. ప్రజలకు ఏది ఉపయోగం ఉంటే అది కన్‌సిడర్ చేస్తాము, రాజకీయాలు రానీయము అన్నారు. రాజకీయాలు లేకుండా మీరు బ్రతకలేరు, మేము బ్రతకలేము. ఉన్న వాస్తవం. రాజకీయాలు పట్టుకొని దేశం బాగు పడుతుంది. సరాసరి అసెంబ్లీ నుంచి ఎన్నుకొనే దానికోసం ఎమెండ్‌మెంట్ యిస్తాము.

సిండికేటుకు సంబంధించికూడా సరాసరి శాసనసభనుంచి ఎన్నుకోడానికి నేను సవరణలు ఇచ్చాను. ఎకడమిక్ కౌన్సిల్ విషయంలోకూడా నామినేషను పద్ధతి తీసివేయాలని మా సవరణ. మేము జనరల్‌గా చేసే సూచనలు ఇవి. ఇప్పుడున్న పద్ధతి మారి విశ్వ విద్యాలయాల్లో ప్రజాతంత్రం రావాలంటే నామినేషన్ పద్ధతి తీసివేసి దామాషా వోటింగు పద్ధతిలో సింగిల్ ట్రాన్స్ఫరబుల్ వోటు పద్ధతిలో ఎన్నికలు పెట్టినప్పుడే సాధ్యం అవుతుంది. సెనేటు అలంకారప్రాయంగా మాత్రమే కాకుండా సక్రమంగా ఫంక్షనింగ్ చేయాలి. రోజూవారీ ఫంక్షనింగ్ డెమోక్రటైజ్ చేయడానికి మా సూచనలు అంగీకరిస్తే చాలును. అట్లాకాకుండా మిగిలిన విశ్వవిద్యాలయాల్లో ఉన్నట్లే మక్కికి మక్కి తెచ్చి పెట్టామంటే విద్యావిధానం కాని విశ్వవిద్యాలయాలు కాని బాగుపడవు. మా సూచనలు దృష్టిలో పెట్టుకుని చేస్తారని కోరుతున్నాం. కాని చేయరని మా నమ్మకం, అది మంత్రిగారికి మాకు వచ్చే సమస్య. ఒకటి గుర్తు

చేస్తాను. కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషను బిల్లు చాలా అదృశ్యప్రాయమైనపని దీర్ఘమైన చర్చలు అనంతరం పాస్ చేశాం. అది ఇప్పుడు ఎక్కడ ఉంది? రాష్ట్రపతి భవనంలో కాదు, ఇందిరాగాంధీ భవనంలో ఉందేమో. లేదా ఎడ్యుకేషన్ సెక్రటేరియటులో ఏ గుమాస్తా వద్దనో పడిఉందేమో. మనం ఎంత కష్టపడి చేసినప్పటికి పరిస్థితి అది. బిల్లు దాఖలై పోతున్నాయి. ఇటువంటి విషయాల్లో ప్రతిపక్షాలను కలుపుకుని ఏదైనా చేసినప్పుడే విద్యా విధానం బాగుపడుతుందని చెబుతూ ముగిస్తున్నాను.

1-30 a m. శ్రీ బి. మచీందర్ రావు (సికింద్రాబాద్) :-అధ్యక్షా ! సభవారి ముందున్న విశ్వవిద్యాలయాల సవరణ బిల్లును నేను బలపరుస్తున్నాను. విద్యా విధానంలోను విశ్వవిద్యాలయాల్లోను ప్రజాస్వామ్య పద్ధతిలో సవరణలు తెచ్చి అభివృద్ధిచేసే ప్రయత్నం చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. నామినేషను పద్ధతి మంచిదికాదని పెద్దలు సుందరయ్యగారు చెప్పారు. మనదేశ రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన లోక్‌సభ సభ్యులు, శాసనసభల సభ్యులు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఆయన గవర్నర్లను అప్పాయింట్ చేస్తారు. వారే విశ్వవిద్యాలయాలకు చాన్సెలర్లు అవుతారు. వారు రాష్ట్రప్రభుత్వ సలహాల ప్రకారం వైస్ చాన్సెలర్లను విశ్వవిద్యాలయాలకు విద్యావేత్తల నుంచి ఎంచి నియామకం చేస్తారు. రాష్ట్రప్రభుత్వం విద్యావేత్తలను అనుభవశాలురు ఐన వారినుంచి గవర్నరుకు సూచిస్తే ఆయన ఛాన్సెలరు హోదాలో నియమిస్తారు. ఇదంతా ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్నదని అందరికి తెలుసును. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి వారి సలహాలు తీసుకుని గవర్నరు చాన్సెలరుగా ఏదైనా అప్పాయింట్‌మెంట్లు చేయడం ఉంటుంది. ఇదంతా నామినేషను పద్ధతి అని ప్రజాస్వామ్య వ్యతిరేకం అనడం సరియైనది కాదు. సెనేటు, సిండికేటులకు కూడా విద్యావిషయాలలో అనుభవశాలురను ఛాన్సెలరు నామినేటు చేస్తాడే కాని మరొక విధంగా చేస్తాడని అనుకోడానికి లేదు. దీనిని వ్యతిరేకించ అవసరం లేదని ప్రతిపక్షాలవారిని కోరుతున్నాను. విద్యార్థుల నుంచి కూడా అర్హులైన వారిని సెనేటుకు నామినేటు చేస్తే మంచిదని అభిప్రాయపడుతున్నాను. క్రమశిక్షణ పెరగాలంటే విద్యార్థులను కూడా వీటిలో భాగస్వాములు చేస్తే మంచిది. ఎస్.సి., ఎస్.టి., బి.సి. వారినుంచి కూడా నామినేషన్ చేసేటప్పుడు కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. మిశ్రమ ప్రభుత్వాలలో విశ్వవిద్యాలయాల్లో ఎన్ని అవకతవకలు జరుగుతున్నాయో మనకు తెలుసు. విద్యార్థులకు కూడా కొంత బాధ్యతలను అప్పగిస్తే ఈ సంస్థలు సక్రమంగా నడుస్తాయని నా నమ్మకం. ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

श्री शिवलाल (कारवान) .—अध्यक्ष महोदय। विश्वविद्यालय के सम्बन्ध में जो अमेंडमेंट बिल प्रस्तुत किया गया है उसका समर्थन करते हुए आप के द्वारा कुछ बातें कहना चाहता हूं। विश्वविद्यालय को ऊंचे स्तर पर लाने के लिए जो बिल लाया गया है वह सराहनीय है। मैं समझता हूँ कि भारत के किसी भी स्टेट में ऐसा बिल नही लाया गया है। अगर सूक्ष्म दृष्टि से देखा जाए तो मालूम होगा कि लोकतन्त्र के आधार पर चाहे अपोजीशन पार्टी हो कि रूलिंग पार्टी हो उनके दृष्टिकोण को सामने रखकर यह बिल लाया गया है। हर आदमी यह चाहता है कि आजके इस बढते हुए युग मे और आधूनिक भारत में शिक्षा के स्तर को ऊंचा होना चाहिए। इसको ध्यान मे रखकर कांग्रेस (आई) ने अपने मेनिफेस्टो में इस बात को रखा कि शिक्षा को ऊंचे स्तर पर लाना चाहिए ताकि गरीब लोग भी ऊंची शिक्षा प्राप्त कर सकें। जो बिल लाया गया है उसका मुख्य उद्देश्य यह है कि गरीब लोग भी बिना किसी जात पात के भेद के शिक्षा मे उन्नति कर सकें। भारत देश हमेशा से ही शिक्षा के क्षेत्र मे सब से आगे रहा है। नालन्दा विश्वविद्यालय-भारत भारती और रवीन्द्रनाथ टैगोर की शांति निकेतन इसी प्रकार की शिक्षा सम्थाएं थीं। उन्ही को दृष्टि मे रखकर यह बिल लाया गया है। इसमें बहुत सी अच्छी बातें है। इसमें सराहनीय बात यह है कि एक्सपर्टस इन्टलेक्चुवलस साइंटिस्ट्स और टेकनालोजिस्ट्स को रिप्रजेंट करने का अवसर दिया गया है ताकि किसी भी क्षेत्र मे कोई कमी न हो। और वह अपनी अपनी समस्याओं को हल कर सके और हमारे देश में डाक्टर भाभा की तरह कई अच्छे साईंटिस्ट्स पैदा हों। ऐसे कार्य सरकार की ओर से किय जाए तो हम बराबर उनका समर्थन करेंगे। और हमारे विरोधी नेता भी इनका समर्थन करेंगे। न केवल यहा बल्कि फिजिकल डाईरेक्टर्स लाईब्रेरियन्स ल्याब टेक्निशियन्स जैसी बातों को ध्यान में रखकर उनके भी प्रतिनिधित्व का अवसर दिया गया है। इसका समर्थन करना मैं अनिवार्य समझता हूं। शिक्षा का उद्देश्य यही है कि जो शिक्षा-दान करता है उसका न केवल मान सम्मान हो बल्कि उसका ज्ञान भी बढे। इस दृष्टि से यह बिल लाया गया है इसमे कोई प्रतिवाद नही है। इसमें कोई संकोचित भावना नही है।

अबतक दलित जातियों और एस. टी. एस. सी. के लोगों को इसतरह की अटानमस बाडीज और शिक्षा संस्थाओ में कोई स्थान नही दिया गया था। इस बिल में उनको भी स्थान दिया गया है जो एक सराहनीय बात है। इस बिल से हमारी कल्पना जागृत होगी। अच्छे साईंटिस्ट पैदा होंगे। ईश्वर ने हर व्यक्ति में एक विशेषता रख छोडी है। जिसे हम टेलेंट कहते हैं। और इस टेलेंट को साथ लेकर जब हम काम करते हैं तो वह चीज पैदा होती है जिसे हम अविष्कार या इनवेनशन या डिसकवरी कहते हैं। ऐसी योग्यता रखने वाले व्यक्ति प्रेरणा पाकर न केवल हमारे देश मे बल्कि सारे विश्व मे दीप की तरह प्रकाश देते है। इस लिए मैं कह सकता हूँ कि जिस कार्य को लेकर हमारे मुख्य मन्त्री श्री अंजय्या साहब चल रहे हैं वह सराहनीय है।

मैं इस बिल का भरपूर समर्थन करता हूँ—धन्यवाद—।

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా ! శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయాన్ని స్థాపించటానికి, రాయలసీమలో అనంతపురం కేంద్రంగా చేస్తున్న ప్రయత్నానికి నా ఆమోదాన్ని, హర్షాన్ని తెలియచేస్తున్నాను. దీనిని తొందరగా....

శ్రీ బి. వెంకట్రామారెడ్డి :—ఇది శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీకి సంబంధించిన బిల్లు కాదు. అది తరువాత వస్తుంది. ఇది కౌన్సిల్‌లో పాస్ అయిన యూనివర్శిటీస్ ఎమెండ్‌మెంట్ బిల్లు.

శ్రీ సి. హెచ్.రాజేశ్వరరావు (సిరిసిల్లా) :—ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ బిల్లు ద్వారా విశ్వవిద్యాలయాలకు సంబంధించిన సంస్కరణలకు సంబంధించి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమోదించటానికి, హర్షించ టానికి నేను సిద్ధంగా వున్నాను. అయినా ప్రభుత్వం ప్రకటించిన కొన్ని సెక్షన్స్ గురించి చెప్పవలసివస్తే ముఖ్యంగా సెనేట్, సిండికేట్‌లకు వున్న బాధ్యతలు, విధుల గురించి చెప్పాలంటే వాటి పాత్ర లాంఛనంగా వున్నట్లు కన్పిస్తున్నది. ముఖ్యంగా సెనేట్ సంవత్సరానికి ఒకసారి సమావేశమై యాన్యువల్ రిపోర్టు, ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు, ఫైనాన్షియల్ రిపోర్టులను చాన్సలర్‌కు పంపించడం తప్ప నిత్య పరిపాలనలో, యూనివర్శిటీ మంచి చెడ్డలు చూడటంలో దాని పాత్ర ఏమీ కన్పించడం లేదు. సిండికేట్‌ను ఎగ్జిక్యూటివ్ బాడీగా వుంచి సెనేట్‌ను లెజిస్లేటివ్ బాడీగా చేస్తే బాగుంటుంది. సిండికేట్‌కు లెజిస్లేటివ్ పవర్స్ ఇచ్చారు. ఆర్డినెన్స్‌లు చేయడం కాని, రెగ్యు లేషన్స్ విషయంలో కాని, లెజిస్లేషన్స్ చేయడంలో కాని సిండికేట్‌పై బాధ్యత వుంచారు. నిత్య వ్యవహారాలు ప్రజాతంత్రంగా నడిపించటానికి ఇది యోగ్యమైనది కాదు. సెనేట్‌కు ఎక్కువగా లెజిస్లేషన్‌కు సంబంధించిన పవర్స్ ఇచ్చి, రెగ్యులేట్ చేసే అధికారం ఇచ్చి, సంవత్సరానికి కనీసం రెండు సార్లు అయినా సమావేశం అయి వాటిని పరిశీలించే అధికారం ఇవ్వాలి. సిండికేట్‌కు వున్న విస్తృతమైన అధికారాలు తగ్గించి ఎగ్జిక్యూటివ్ పవర్స్ మాత్రం ఇచ్చి సెనేట్‌కు లెజిస్లేటివ్ పవర్స్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను. యూనివర్శిటీ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం ఎక్కువగా కన్పిస్తున్నది. సిండికేట్ చేసిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపడం, ప్రభుత్వం తలచుకుంటే వాటిని రద్దు చేయడం వంటి పవర్స్ ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. అటానమస్ బాడీ అని చెప్పబడుతున్న యూనివర్శిటీ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం ఎక్కువగా కన్పిస్తున్నది. ప్రభుత్వం తను తలచుకున్న సభ్యులను వేసే అవకాశాలు వున్నాయి. సిండికేట్ చేసిన తీర్మానాలను రద్దు చేయవచ్చు, విత్‌హోల్డు చేయవచ్చు. పేరుకు మాత్రం ఎటానమస్ అని అంటూ మౌలిక మైన అధికారాలు ప్రభుత్వ చేతుల్లో పెట్టుకొనడం ప్రజాస్వామ్య పద్ధతిలో యూనివర్శిటీ వ్యవహారాలు నడిపించడం కాదు. ప్రభుత్వం యూనివర్శిటీ నిర్వహణను సెనేట్, సిండికేటులలో అనుభవం గలవారిని, పరిపాలనా

అనుభవం గలవారిని, విద్యావేత్తలను వేసి వారి చేతికి అధికారం ఇవ్వాలి. ఫైనాన్షియల్ వ్యవహారాలలో మాత్రం అవసరమైతే ప్రభుత్వం జోక్యం చాన్సలర్ ద్వారా కల్పించుకోవచ్చు. అంతేగాని ప్రతి విషయంలో ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ కావడం యూనివర్శిటీ యొక్క ఎటానమస్‌ను కాపాడటం కాదని మనవిచేస్తున్నాను.

ఇక, విద్యావిషయకమైన సమస్య వచ్చినప్పుడు సమగ్ర విద్యా బిల్లు వచ్చినప్పుడు ఆ విషయాలను చర్చించుకున్నాము. నాచురల్ సైన్స్ విషయంలోకాని, హ్యూమానిటీస్ విషయంలోకాని, గ్రాడ్యుయేషన్‌కాని, పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లోకాని, పి.హెచ్.డి. విషయంలోకాని చూస్తే మన దేశంలోని ఏ రాష్ట్రంలో చూసినా మనం తీసుకుంటున్న చర్యలు తృప్తికరంగా వుండటం లేదని నా ఫిర్యాదు. సెనేట్, సిండికేటు సమావేశ చర్చలలో విద్యావిధానం గురించి సమగ్రమైన చర్చలు జరగాలి. విద్యారంగంలో సాధించవలసిన ప్రయోజనాలను చట్టంలో రూపొందించాలి. 33 సంవత్సరాల స్వరాజ్యం తదుపరి కూడా మనం విద్యా విషయంలో అభివృద్ధిని సాధించక ఎన్నో ఆటంకాలను ఎదుర్కొంటున్నాము. విద్యా విధానంలో, ఉన్నత విద్యావిధానంలో, విశ్వవిద్యాలయ విద్యా విధానంలో ఎన్నో బలహీనతలు కన్పిస్తున్నాయి. పాశ్చాత్య దేశాలలో ఏవిధంగా విద్యావిధానం రూపొందించబడి ముందుకుపోతున్నదో పరిశీలించి, సమీకరించి అటువంటి విద్యావిధానాన్ని మనం ప్రవేశపెట్టగలిగితే నాలుగు సంవత్సరాలలో, ఆరుసంవత్సరాలలో, పది సంవత్సరాలలో మనం కూడా ఎక్స్‌పర్ట్స్‌ను తయారు చేయగలము. విద్యావిధానాలు వెనుకబడి ప్రయోజనం కల్గించే ప్రయోగాలు తక్కువగా వుంటున్నాయి. విశ్వవిద్యాలయాలలో విద్యావిధానంలో మౌలికమైన మార్పులు తీసుకురావాలనే విషయాన్ని విస్మరించడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. ఎందుకంటే మనం ఈనాడు మనకు సాంకేతిక నైపుణ్యంలో ఆరవ స్థానములో 12.00noon
వున్నాము. ఉత్పత్తిలో, దేశాభివృద్ధిలో 125 దేశాలలో క్రిందనుండి 15 వ స్థానములో వున్నాము. అంటే 125 పాశ్చాత్య సోషలిస్టు దేశాలలో 111 వ దేశముగా అభివృద్ధిపథములో వున్నాము. కాని విద్యావిధానములో నైపుణ్యతలో డిగ్రీలు పొందడములో ఆరవ స్థానములో వున్నాము. అందుకు సంతోషం. కాని వాస్తవంగా సాంఘికాభివృద్ధి ప్రయోజనాలను సాధించే విషయములో యింత వెనుకబడినతనానికి మూలకారణం ఏమిటంటే మన విద్యావిధానములో - యూనివర్శిటీ విద్యావిధానములో - కేంద్రీకృతమైన ప్రయోజన రహితమైనటువంటి పద్ధతులు. వాటిని బాగా పరిశీలించి వెలివేయవలసిన అవసరము వుందని మనవి చేస్తున్నాను. దానికి పరిష్కార మార్గంకూడా సూచిస్తున్నాను. ఇవాళ మన రాష్ట్రంలో గాని యావత్తు భారతదేశములో గాని మన విద్యామంత్రిలాంటి చురుకైన మంత్రిగారు దేశవ్యాపితంగా సమస్యలను పరిష్కారం చేయాలనిచూస్తే అవుతుంది. మంచి విద్యావేత్తలు, నైపుణ్యత కలిగినవారు వున్నారు, వారిని అన్వయించుకొని

ముందుకుపోయే ప్రక్రియ వేయడంలేదు. అందుకని అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలకు సోవియట్ రష్యా, జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ లాంటి సోషలిస్టు దేశాలకు వైనాకు కూడా వెళ్ళి ఆ దేశాలలో యూనివర్శిటీ విద్యా విధానములో ఎన్ని వేలమందిని టర్న్ అవుట్ చేస్తున్నది దద్వారా వారిని ఏ విధంగా దేశప్రగతికి వినియోగించుకుంటున్నది, సిలబస్, కరిక్యులం ఏ విధంగా స్ట్రీమ్ లైను చేసి మనం అనుసరించాలనే పద్ధతులను పరిశీలించి మన దేశంలో ప్రవేశపెడితేతప్ప మన యూనివర్శిటీ విద్యావిధానంద్వారా దేశాభివృద్ధికి సాంఘికాభివృద్ధికి ప్రయోజనం చేకూరదు. విద్యద్వారానే సాంఘికంగా సామాజిక మార్పులు వస్తాయి, అసమానతలు తొలుగుతాయి, సాంకేతిక నైపుణ్యం పెంచుకోవడానికి వీలుంటుంది. అయితే ప్రయోజనకరమైన విద్యావిధానం చేపట్టడములో వెనుకబడి వున్నాము. లోపం ఉంది. దానిని సంస్కరించవలసిన అవసరం వుందని యీ బిల్లు చర్చ సందర్భంగా యీ సభ ద్వారా ప్రయత్నానికి తెలుపాలనుకుంటున్నాను. రాష్ట్ర వ్యాపితంగా దేశ వ్యాపితంగా వున్న సమస్యల బలహీనతలను తొలగించి పరిష్కారం చేస్తేతప్ప యీ విద్యా బిల్లుద్వారా మన వుద్దేశాలను సాధించలేమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. ఎస్. రెడ్డి (మంథని) :— అధ్యక్షా ! ఈ యూనివర్శిటీస్ యాక్టుకు ప్రవేశపెట్టిన యీ సవరణలను నేను ఆమోదిస్తూ యీ చర్యలు తీసుకున్నందుకు విద్యాశాఖ మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇంతవరకు ఏ యూనివర్శిటీకి ఆ యూనివర్శిటీలో వేర్వేరు విధానం వుండేది. ఇప్పుడు ఒక యూనిఫార్మిటిని తీసుకువచ్చారు. సిండికేటుగాని సెనేట్‌గాని ఎకాడమిక్ కౌన్సిల్ విషయములోగాని ఈ యూనిఫార్మిటి తీసుకు వచ్చినందున వేర్వేరు విధానాలు వున్నాయని చెప్పడానికి ఆస్కారం లేకుండా పోయింది. అది చాలా సంతోషించవలసిన విషయం. విద్యా సంస్థల్లో డెమొక్రటైజేషన్ అన్నారు. డెమొక్రటైజేషన్ ఒక పద్ధతిగానేవుంది. దానిలో ఎడ్యుకేషనల్ ఎక్స్‌పెర్ట్సుకు ఎడ్యుకేషనిస్టులకు మాత్రమే స్థానం యిచ్చారు. డెమొక్రటైజేషను అని చెప్పి స్టూడెంట్సు యూనియన్ ఎలక్షన్సు మాదిరిగా వీధిలోకి తీసుకురాక చక్కని పద్ధతిలో Only educationists or persons of eminence or highly qualified persons మాత్రము ప్రతి కమిటీలో పెట్టి యూనివర్శిటీని ఏ ప్రకారం గవర్న్ చేయాలనే విధానం తీసుకువచ్చారు. చక్కటి విషయం. వైస్ ఛాన్సలర్స్ నామినేషన్సు అనేదానికి ఒకసలహా యివ్వదలుచుకున్నాను. వైస్ ఛాన్సలర్‌ను నామినేట్ చేసేది ఎవరంటే నామినీ ఆఫ్ ది ఛాన్సలర్, నామినీ ఆఫ్ ది గవర్న్‌మెంటు అండ్ నామినీ ఆఫ్ ది సిండికేటు అన్నారు. మన డెమొక్రటిక్ పద్ధతిలో ఛాన్సలర్‌కు గవర్న్‌మెంటు మాత్రం సలహా యిస్తుంది. నామినీ ఆఫ్ ది ఛాన్సలర్, నామినీ ఆఫ్ ది గవర్న్‌మెంటు అంటే రెండు క్లాష్ అవుతున్నాయనిపిస్తుంది.

Vice Chancellor's nomination వుంటే బాగుంటుంది. ఒక సలహా యిచ్చారు, ఛీఫ్ జస్టిస్ వుండాలి, నామినీ ఆఫ్ ది చాన్సలర్‌లో Nominee of the chancellor without the advise of the Government or without the opinion of the Government బదులు సెనేట్ వుంటే బాగుంటుంది.

The Chancellor must be in a position to exercise independent opinion. He should not be guided either by the Cabinet or otherwise also and then only there can be the feeling that this is an independent body or a committee of independent persons. So also the position in respect of nominee of the syndicate. Instead of the nominee of the syndicate it is better to have 'Senate' in its place. Students should have the satisfaction and they are responsible persons. Their representatives are also on the senate. They should have a satisfaction and they could choose a right person or suggest the name of a right person I think that could go a long way in having a nice or eminent Vice Chancellor.

With regard to the last one, about the Finance Officer, the Government with best of intention has said there shall be a Finance Officer and he shall be a full-time officer. His term should be prescribed. While agreeing the Universities should have autonomous body and they should have certain free hand in administering these institutions, we are placing on the University a hurdle by sending only one Finance Officer. It may be appropriate if the Government sends a panel of three or five. Out of that the Vice Chancellor may have the chance or the option to select one. The Vice Chancellor who is selected by such a body like the nominee of the Government, nominee of the Syndicate or Senate with an officer who should not otherwise be indirectly the boss or hurdle to the University or Vice Chancellor. So, I hope the Education Minister would consider especially with regard to the Finance Officer. మనము మామూలుగా చూస్తున్నాము. పంచాయతీరాజ్ బాడీస్‌లో, జిల్లాపరిషత్తు లెవెల్లో మనం ఎంతో చేద్దామనుకున్నా ఏదో ఒక రూలు అడ్డం వచ్చిందని రూలు యిది అని ఫైనాన్స్ ఆఫీసర్స్ చెబుతుంటారు. తరువాత మనము దానిని ఓవర్ రూలు చేస్తున్నాము. అట్లా ఓవర్ రూలు చేయడం వల్ల ప్రజాసేవ చేయడానికి అవకాశాలు దొరుకుతున్నాయి. మన అనుభవములో చూస్తున్నాము, ఫైనాన్స్ ఆఫీసర్స్ సలహాల ప్రకారం పోతే బడ్జెటు లేకుండా పోతున్నది, ఏదో ఒక నెపంతో లక్షల రూపాయిలు ఖర్చుపెట్టక లాప్స్ చేసుకునేది విన్నాము, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీలో చూస్తున్నాము. ఈ ఫైనాన్స్ ఆఫీసరును వేసినప్పుడు Finance Officer committed for the best interests of the University. అనేది వుండి ఒక పేనల్‌ను పంపిస్తే బాగుంటుంది. కేవలం ఒక్కరిని మాత్రం వేయడం మంచిది కాదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. జగన్నాధం (వర్ధన్నపేట) :—అధ్యక్షా! విద్యాశాఖ మంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈ సవరణ బిల్లును బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మన రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి కావడానికి

ఈ విశ్వవిద్యాలయాలు ఎంతో తోడ్పడుతాయని వీటికి మన బడ్జెటులో ఎక్కువ డబ్బు కేటాయిస్తున్నాము. కాని ప్రస్తుత వాతావరణం చూసినప్పుడు కొంత ఆందోళన కలిగించక తప్పదు. ఈ బాధ్యత ప్రభుత్వంమీదే కాకుండా ప్రతి పక్షాలమీద, అధికారులమీద, పౌరులందరిమీద ఉంది. ఈనాడు విద్యార్థులలోను ఉపాధ్యాయులలోను ఒక విదమైన వాతావరణం ఏర్పడి ఉంది. ఉపాధ్యాయులలో సరిగా పాఠాలు చెప్పకుండా జీతాలు తీసుకోవాలని, విద్యార్థులలో చదవకుండా ఉత్తీర్ణులు కావాలనే భావంఏర్పడింది. ఈవాతావరణాన్ని సరిదిద్దవలసిన అవసరం ఎంతో ఉందని మనవి చేస్తున్నాను. అన్ని విశ్వవిద్యాలయాలలోను ఒకే పరీక్షా విధానం ఉండాలి. ఒక ఎకడమిక్ కౌన్సిలువారు ఇంటర్నల్ ఎసెస్‌మెంటు ఉండాలని, ఇంకొక ఎకడమిక్ కౌన్సిలువారు ఇంటర్నల్ ఎసెస్‌మెంటు అవసరం లేదని అనడం మంచిదికాదు. అసలు ఈ ఎకడమిక్ కౌన్సిల్సు విద్యా విధానం ఏవిధంగా ఉండాలని చెప్పడంకన్నా ఆ అధికారం ప్రభుత్వానికే ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈనాడు విద్యార్థులలో ఎన్నికలు అవసరమా అనే విషయాన్ని ఆలోచించవలసిన అవసరం కూడా ఉంది. ఈ ఎన్నికలు అనేక హత్యలకు, దౌర్జన్యాలకు దారి తీస్తున్నాయి. కనుక ఒక్కొక్క డిపార్టుమెంటునుంచి మెరిట్ విద్యార్థులను ప్రతినిధులుగా తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మన విద్యాశాఖ మంత్రిగారు హైస్కూల్సులోను, విశ్వవిద్యాలయాలలోను ఆందోళనలు లేకుండా చేసి మంచిపేరు తెచ్చుకున్నారు. కాబట్టి ఈ విషయంలోకూడా వారు ఒక అడుగు ముందుకు వేసి ప్రతి డిపార్టుమెంటునుంచి ఒక మెరిట్ విద్యార్థిని నామినేట్ చేసే విషయం గురించి పరిశీలించాలని మనవిచేస్తున్నాను. ఆ విశ్వవిద్యాలయాలలో పనిచేసే ఎన్. జి. ఓ. లు మాటిమాటికి సమ్మెకు దిగుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న ఎన్. జి. ఓ. లకు ఇచ్చే సదుపాయాలన్నింటినీ వారికి సమకూర్చాలని మనవిచేస్తున్నాను. విశ్వవిద్యాలయాలలో ఫండ్సు లేకపోతే వాటికి ప్రభుత్వం ఫండ్సు ప్రొవైడ్ చేయాలని మనవిచేస్తున్నాను. మనరాష్ట్రంలో ఉన్న 5 విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం సమాన దృష్టితో కేటాయింపులు చేయాలి. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయానికి ఆజోన్‌లో ఉన్న కళాశాలలన్నింటినీ ఎందుకు అనుబంధం చేయకూడదు? ఆ విధంగా చేస్తే ఆ విశ్వవిద్యాలయానికి స్వశక్తి ఉంటుంది. వరంగల్‌లో ఉన్న కళాశాలలను దానికి ఇచ్చి విశ్వవిద్యాలయం అనడం కంటే ఆ జోన్‌లో ఉన్న కళాశాలలను అన్నింటినీ అనుబంధంగా చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. చంద్రమౌళి :- అధ్యక్షా! ఈ యూనివర్శిటీ సవరణ బిల్లును విద్యాశాఖ మంత్రిగారు తీసుకొని వచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. విద్యా విధానంలో ఎన్నో అవకతవకలు ఉన్నాయని ఎప్పుడూ విమర్శిస్తున్నాము. దానికి సంబంధించినటువంటి విషయాలన్నీ పూర్తిగా అవగాహన

చేసుకొని వాటిని సరిదిద్దడానికి ఈ సవరణలు తీసుకొని వచ్చినందుకు సంతోషంగా ఉంది. శ్రీ సుందరయ్యగారు చాలా విషయాలు చెప్పారు. వాటిని గురించి మళ్ళీ నేను చెప్పదలచుకోలేదు. నేను కొన్ని సూచనలు చేయుదలచుకున్నాను. అన్ని యూనివర్శిటీలను ఫైనాన్షియల్‌గా సమానంగా చూడాలని చెప్పడం మంచిదికాదు. వెనుకబడిన ప్రాంతాలకు అవసరమైతే ఎక్కువ నిధులు సమకూర్చాలని మనవి చేస్తున్నాను. కొన్ని ప్రాంతాలలో చేతి పరిశ్రమలు ఉన్నాయి. వాటికి కావలసిన టెక్నాలజీ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఆ ఎకడమిక్ కౌన్సిల్‌వారు సిలబస్‌ను ఏర్పాటు చేయాలి. మనకు ఈనాడు జనాభా సమస్య పెద్ద ప్రమాదంగా ఉంది. అందుచేత ఫ్యామిలీ ప్లానింగు ప్రోగ్రాంకు సంబంధించిన విద్యను గరప డానికి ప్రయత్నించేస్తే బాగుంటుంది. యూనివర్శిటీలలో 2, 3 సంవత్సరాల కైనా ఆడిట్ జరగడంలేదని తెలుస్తున్నది. కాబట్టి ప్రతి సంవత్సరం ఆడిట్ చేసే పరిస్థితిని కలుగ జేయాలని మనవిచేస్తున్నాను. హయ్యర్ ఎడ్యుకేషనుకు ప్రతి డిపార్టుమెంటునుంచి విద్యార్థులు అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్ళడానికి ఈ యాక్టులో ప్రొవిజను కల్పిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. సైంటిఫిక్ యాక్టివిటీసు డెవలప్ చేయడానికి టెక్నలాజికల్ కోర్సులను ప్రవేశపెట్టడానికి వీలుంటుందేమో చూడాలని ఎకడమిక్ కౌన్సిల్సుకు ఆదేశాలు ఇవ్వాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. బి. చెన్నమల్లప్ప :—అధ్యక్షా! గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు శ్రీ వెంకట్రామరెడ్డిగారు తెచ్చిన యూనివర్శిటీలకు సంబంధించిన సవరణను బలపరుస్తూ మీద్వారా కొన్ని సూచనలు చేస్తున్నాను. రాయలసీమ దేశంలో వెనుకబడిన ప్రాంతం. అటువంటి రాయలసీమలో అనంతపురంలో ఎప్పటినుంచో శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ ప్రారంభించవలసిన అవసరం ఉండి అది అప్పుడు ప్రారంభించలేకపోయారు. కాని ఈ సంవత్సరం మన నాయకులు ముఖ్యమంత్రిగారి హయాములో విద్యాశాఖామంత్రిగారు శ్రీ వెంకట్రామరెడ్డిగారి హయాములో ఈరోజు అనంతపురం శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ స్థాపించబడింది అంటే నేను వారికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఎప్పుడూ రాయలసీమకు విద్యావిధానంలో జరగని న్యాయం ఇప్పుడు మన వెంకట్రామరెడ్డిగారి హయాములో జరిగిందని వారు అధికారం చేపట్టిన తరువాత రాయలసీమలో విద్యా విషయకంగా చాల అభివృద్ధి తీసుకు వచ్చారని నేను గర్వంగా చెప్పగలను. కాని వారు ప్రారంభోత్సవ సమయంలో అక్కడకు వచ్చి ఉత్సాహంగా పాల్గొనకపోవడం మా దురదృష్టం.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ప్రారంభోత్సవానికి రాకపోతే వారికి అంత కోపం ఎందుకు, నేను ప్రారంభోత్సవానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వకుండా కార్యచరణకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని మనవిచేస్తూ ఒకసారి వారిని బిల్లుమీదికి దృష్టిమరల్చాలని కోరుతున్నాను.

శ్రీ కె.బి. చెన్న మల్లప్ప :—నా సంతోషంతో నేను చెప్పుతున్నాను. పోసి వారు ఇక కొద్ది రోజులకే అయినా వచ్చి ఆ కాలేజీలు ఎట్లా పని చేస్తున్నాయో ఎట్లానిర్వహించబడుతున్నాయో చూడాలని నేను కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—తప్పకుండా ఆ కాలేజీల నిర్వహణ చూస్తాను. ప్రారంభంలో కంటె మధ్యలో పోయి చూడడమే మంచిదని నా ఉద్దేశం. అందుకే ప్రారంభోత్సవానికి పోలేదు. వారిని బిల్లు పైపుకు దృష్టి మరల్చమని కోరుతున్నాను.

శ్రీ కె.బి. చెన్న మల్లప్ప :—ఎలక్షన్సు గురించి ఇదివరకు చెప్పాను. అవి ఎంత అన్యాయంగా జరుగుతున్నాయో మీకు తెలుసు. ఎన్నికలు అన్ని కులమత ప్రాతిపదికపైన జరుగుతున్నాయి. నిర్మాణాత్మకమైన పద్ధతిలో జరగడం లేదు, కాబట్టి వీరిని నామినేట్ చేయడమే మంచిది. ఎక్కడ చూసినా ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థులు ఎకామడేషను చాలడంలేదు అని బాధపడుతున్నారు. చాల ఇబ్బందిగా ఉంటున్నది. కాబట్టి ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించి అయినా ఈ ఇబ్బందులు తొలగించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పుడు అనంతపూర్‌లో ప్రారంభించిన యూనివర్శిటీలో ఎన్నికలపైన వచ్చిన బాడీగాని నామినేటెడ్ బాడీగాని లేదు. అక్కడ అభివృద్ధి నిరోధకులను నామినేట్ చేయకుండా అభివృద్ధి కాముకులను ఉత్సాహవంతులను మాత్రమే నామినేట్ చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—మేము కృష్ణదేవరాయ యూనివర్శిటీ బిల్లును తొందరలో ప్రవేశపెడుతున్నాము.

శ్రీ బి. సమ్మయ్య (పర్‌కాల్-ఎస్.సి.) :—అధ్యక్షా! గౌరవ మంత్రి వర్యులు ప్రవేశపెట్టినటువంటి బిల్లును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇది ఎంతో కాలంనుంచి ఎదురుచూస్తున్నటువంటి బిల్లు. ఇటువంటి ఈ బిల్లును అత్యంత శ్రద్ధతోను ఆసక్తితోను ఈ బిల్లును తీసుకురావడానికి మంత్రిగారు కృషిచేసి తీసుకువచ్చినందుకు నిజంగా వారు అభినందనీయులు. దీనివలన ఉపాధ్యాయులలోను, విద్యార్థులలోను ఉన్న నిరాశ నిస్పృహలు పూర్తిగా తొలగిపోయి ఇది అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఈ బిల్లు రూపొందించబడింది. సిండికేటు, సెనేటు విషయంలో విద్యార్థులకుకూడా ప్రాతినిధ్యం కల్పించడం జరిగింది. ఇంజనీరింగు టెక్నికల్ వారికి కూడా ప్రాతినిధ్యం కల్పించడం జరిగింది. హరిజన, గిరిజన ఇతర వెనుకబడిన వారికి సిండికేటులో స్థానం కల్పించబడింది. అయితే ఈ యూనివర్శిటీ ఏక్టులో ఆర్థిక విషయాలకు సంబంధించినంతవరకు యూనివర్శిటీస్ ఇండిపెండెంటు బాడీస్‌గా ఉండి వారికి ఇష్టంవచ్చినట్లు ఖర్చుపెడుతూ ఉండేవి. అటువంటిదానిని అరికట్టడానికి ఇప్పుడు ఇది ఒక సక్రమమైన మార్గంలో నడపబడడానికి సెక్షన్ 37 (బి) ఇందులో చక్కగా రూపొందించ

బడింది. విద్యార్థులలో ఉన్న అన్‌రెస్టు తొలగించడానికి క్రమశిక్షణా చర్యలు తీసుకోడానికి అవకాశం ఇవ్వబడింది. దానిలో ఏదైనా అసంతృప్తవకలు జరిగితే సిండికేటుకు అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఇవ్వబడింది.

(కోరం బెల్లు)

యూనివర్శిటీలలో ఉన్న ఎంప్లాయీస్‌కి వారికి ఉన్న గ్రీవెన్సెస్‌కి ఒక గ్రీవెన్సెస్ కమిటీ కూడా ఏర్పాటు చేయబడింది. కాని ఈ ఏక్టులో 12, 34 (ఎ) సబ్ సెక్షన్ 2 లోపల దానిలో 5వ అయిటములో బయట ఎక్స్‌పర్టుస్‌ని ముగ్గురిని వేయడానికి ఒక సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. కాని నేను నాయి సిండికేటులో ఉండే అనుభవంతో చెబుతున్నాను. దీనిలో ఈ సెలక్షన్ కమిటీ పేరుతో ఎస్.సి., ఎస్.టి. లను రాకుండా ఎలిమినేట్ చేస్తున్నారు అనే అభిప్రాయం ఉంది. అందుచేత వీరిలో వేయబడే వారిలో ఒకరు ఎస్.సి., ఎస్.టి. అయివుండాలని చేసినట్లయితే మీరు చేసిన ఏక్టుమీద వారికి కూడా ఒక విధమైన విశ్వాసము నమ్మకము కల్గించిన వారము అవుతామని కాబట్టి దానిని సవరించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రవేశపెట్టిన బిల్లులో చాల మంచి విషయాలు పొందుపరచబడినవి.

దీనిలో మీరు వివరించినారు. ఈ బిల్లు తు.చ. తప్పకుండా అమలు జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను. ఈనాడు యూనివర్శిటీలలో ఉన్నటు వంటి యే విధమైన అరాచకాలు కాని, అక్రమ మార్గాలు కాని ఆ వాతావరణం ఉన్నప్పుడు అక్కడ ఉండే విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ యెవరు ఉన్నప్పటికీ వారిమీద కఠినమైన చర్యలు తీసుకొని ఆ యూనివర్శిటీలలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించి ఉన్నతమైన విద్యను అభ్యసించడానికి అవకాశాన్ని కల్పించాలని విద్యామంత్రిగారిని కోరుతూ స్పీకరుగారు యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

12.30 P.M.

శ్రీ ఎల్. ఈశ్వరరావు:- అధ్యక్షా! విద్యాశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన యూనివర్శిటీ ఎమెండుమెంట్ బిల్లును బలపరుస్తూ ఒక సూచన చేయదలచు కున్నాను. దీనిలో సెనేటుకు మన విద్యార్థులలో యెక్కువ మందికి అవకాశం కల్పిస్తున్నారు. అదేవిధంగా ఎకడమిక్ కౌన్సిల్‌లో యెక్కువ మందికి అవకాశం కల్పించినారు. అదేవిధంగా ఎస్.టి., ఎస్.సి., బి.సి. అన్ని వర్గాల ప్రజలకు సెనేటులోను, ఎకడమిక్ కౌన్సిల్‌లోను ప్రాతినిధ్యం కల్పించిన యీ బిల్లును తీసుకువచ్చినందుకు అభినందిస్తూ, యావత్ భారతదేశంలో యే స్టేటులోకూడా యిటువంటి బిల్లును యింట్రడ్యూస్ చేసి ఉండరని అనుకుంటాను. కనుక మన విద్యామంత్రిగారిని యీ బిల్లును ప్రవేశపెట్టినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అదేవిధంగా లెజిస్లేటివ్ అసంబ్లీ నుంచి ముగ్గురు శాసనసభ్యులను యెన్నుకొనే విధానం పెట్టినారు. దీనిలో ఒకటి ఎస్.టి., లేక ఎస్.సి. కి మరియు ఒకటి బి.సి. కి అని పెట్టినారు. ఆ రెండూ పోతే ఒకటీ జనరల్ క్రింద ఉండే అవకాశం ఉంది. ఆ విధంగా కాకుండా

అసంబ్లీ మెంబర్సు ఇద్దరు వనుక ఉంటే బాగుంటుంది. ఎస్.సి. లేక ఎస్.టి. మరియు బి.సి. కి రిజర్వేషన్ యిచ్చినారు సంతోషమే. జనరల్‌కు యింకొక సీటు పెంచితే మంచిది. పెంచడంపల్ల తప్పులేదు. ఆ విధంగా పెంచాలి. సుందరయ్యగారు నాగార్జున యూనివర్శిటీ ఫండ్సు రోడ్ కట్టడానికే సరిపోయింది అన్నారు. ఆ విధంగా ఫండ్సు దుర్వినియోగం కాకుండా సక్రమమైన పద్ధతిలో ఖర్చుపెట్టడానికి పైనాన్షియల్ ఆఫీసరును నియమించడం మంచిదే. ఆ సందర్భంలో రెండు విషయాలు ఎడ్యుకేషన్ మినిష్టరుగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. నాగార్జున యూనివర్శిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు యిచ్చేప్పుడు ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులతోపాటు ఎకనమికల్లీ బేక్‌వర్డు క్లాసుకు అదేవిధంగా రాయితీలు కల్పించాలి. నాగార్జున యూనివర్శిటీ ఉదాహరణకు ఎం.ఏ. కోర్సు, లా కోర్సు ఎకడమిక్ రెండు సంవత్సరముల కోర్సు అయితే అది 3 సంవత్సరములు, 4 సంవత్సరములు అయినా కూడా పూర్తికాని పరిస్థితి ఉంది. ఆ ఎకడమిక్ కోర్సు పూర్తి అయ్యేవరకు అక్కడ హాస్టల్సులో భోజన సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ఇ.బి.సి. వారికి కూడ ఆ సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. ఎకనమికల్లీ బేక్‌వర్డుక్లాస్ వారికి సంవత్సరానికి 10 నెలలే స్కాలర్‌షిప్స్ యిస్తారట. ఆ విధంగా కాకుండా ఇ.బి.సి. వారికి కూడా ఎకడమిక్ కోర్సు పూర్తి అయ్యేవరకు 3 సంవత్సరములు అయినా, 4 సంవత్సరములు అయినా ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు రాయితీలు కల్పిస్తున్నారో అదే విధంగా ఇ.బి.సి. వారికి కూడా ఆ రాయితీలు కల్పించవలసిన అవసరం ఉంది. లేకపోతే ఇ.బి.సి. వారు గెరావో చేసే పరిస్థితి ఉంది. ఆ పరిస్థితి రాకుండా చూడాలి. మనము నాగార్జున యూనివర్శిటీని యేర్పాటు చేసుకున్నాము. కాని ఆ పర్పస్ ఆ ప్రాంతంలో ఫుల్‌ఫిల్ కావడం లేదు. ఎందుచేతనంటే ఆంధ్రప్రదేశ్ మొత్తంలో విజయవాడ, గుంటూరు ప్రాంతం ఎడ్యుకేషనల్‌గా అభివృద్ధిచెందిన ప్రాంతం. ఆ ప్రాంతంలో యెక్కువ మంది చదవడానికి యేర్పాట్లు చేస్తున్నాము. కాని సీట్సుపెంచే అవకాశం లేదు. పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సును ప్రయివేటు కాలేజీలలో అనుమతించడానికి యు.జి.సి. గ్రాంట్సు కమీషన్ ఒప్పుకోవడం లేదని చెప్పడం జరుగుతోంది. యే యూనివర్శిటీ అయితే అభివృద్ధి చెందదో ఆ యూనివర్శిటీకి యెక్కువ నిధులు యిచ్చి ఆ ప్రాంతం యొక్క ప్రజల విద్యావసరాలు తీర్చవలసిన అవసరం ఉంది. విద్యామంత్రిగారు ఆ యూనివర్శిటీకి కావలసిన అవసరాలు తీర్చడానికి 39 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయవలసిన అవసరం ఉంది. కాకతీయ యూనివర్శిటీకి తెలంగాణా ప్రాంతీయ డెవలప్‌మెంట్ బోర్డు నుంచి ఫండ్సు యివ్వడం జరిగింది. మన ఆంధ్ర ప్రాంతీయ డెవలప్ బోర్డుకు ఫండ్సు లేవు. అందువల్ల ప్రభుత్వం ఆ 39 లక్షల రూపాయలు నాగార్జునా యూనివర్శిటీకి యివ్వవలసిన అవసరం ఉంది. ఏ ప్రాంతంలో అయితే

ఎంతమంది చదువుతున్నారో ఆ ప్రాంతానికి ఎంతెంత డబ్బు కేటాయించి అక్కడ విద్యావకాశం కల్పించాలని కోరుతూ ప్రాంతీయ అభిమానాలు లేకుండా చూస్తారని, సెనేటులో అసెంబ్లీ మెంబర్సుకు యింకొక జనరల్ సీటు యిస్తానని ఆశిస్తూ యీ బిల్లును తీసుకువచ్చినందుకు మంత్రి గారిని అభినందిస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—ఏ ప్రాంతానికి ఫేవర్ చేయడం అనేది జరగదని, వారు చెప్పినట్లుగా నాగార్జునా యూనివర్శిటీ త్వరలోనే 39 లక్షల రూపాయలు రిలీజ్ చేయబోతున్నామని, యిది సమయం కాకపోయినా వారు అన్నారు కనుక చెబుతున్నాను.

శ్రీ కె. నర్సయ్య (యిచ్చర్ల-ఎస్. సి.):— అధ్యక్షా! విద్యాశాఖా మాత్యులు గారు ప్రవేశపెట్టిన విశ్వవిద్యాలయ సవరణ చట్టాన్ని బలపరుస్తు న్నాను. వెంకట్రామరెడ్డిగారు విద్యామంత్రిగా వచ్చిన తరువాత చరిత్రా త్మకమైన విశ్వవిద్యాలయాలను స్థాపించారు. వీరు అవసరమైన కాలేజీలనే కాకుండా క్రొత్తగా విశ్వవిద్యాలయాలనుకూడా స్థాపించడం చాలా సంతోషం. ఆంధ్రప్రదేశ్‌లో విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ విజయనగరంజిల్లాలో కొంతవరకు పరవాలేదు కాని శ్రీకాకుళం, విశాఖపట్టణంలో యీనాటికీ కళాశాలలు తగినన్ని లేవు. అక్కడ ఎక్కువ కళాశాలలు లేకపోవడంవల్ల అక్కడ యెవ రయినా కష్టపడి చదువుకుందామని అనుకున్నా వారు ముందుకు రాలేని పరిస్థితిలో ఉన్నారు. మంత్రిగారు ఈ మూడు జిల్లాలకు చెందిన విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో ప్రవేశించే సమయంలో ఎగ్జమ్షన్ యిచ్చే విషయాన్ని గుర్తించాలని కోరుతున్నాను. ఇక పి. జి. సెంటర్స్ విషయం తీసుకుంటే శ్రీకాకుళం జిల్లాలో 1976 సంవత్సరంలో ప్రారంభించిన దానికి 20 లక్షలు గ్రాంటు యివ్వలేదు. కనీసం 10 లక్షల రూపాయలైనా యివ్వలేదు. ఈ మధ్యనే రెండు లక్షల రూపాయలు గ్రాంటు క్రింద అందజేశారు అందుకు విద్యామంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇకపోతే శ్రీకాకుళంజిల్లాలో కళాశాలలను స్థాపించడానికి గాను వారు కట్టవలసిన 50 వేలు ఎగ్జమ్షన్ యిచ్చారు. చాలా సంతోషం. కాని ఒక విషయం ఏమిటంటే ట్రయిబల్ ఏరియాస్‌లో ప్రత్యేకం ట్రయిబల్ స్టూడెంట్స్ కొరకు ఒక కళాశాలను పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అది పెట్టనట్లయితే ట్రయిబల్స్ డిగ్రీవరకూ చదువుకునే అవకాశం ఉండదు. ట్రయిబల్స్ కాండిడేట్స్ సరిపోయే విధంగా లేనందువల్ల కళాశాల పెట్టలేకపోతున్నా మంటున్నారు. కాని ట్రయిబల్ స్టూడెంట్స్ చాలామంది డిగ్రీ చదువుకునే వారు ఉన్నారు కాబట్టి ట్రయిబల్ ఏరియాస్‌లో ట్రయిబల్స్‌కు ప్రత్యేక కళాశాల ఏర్పాటు చేయాలని విద్యామంత్రిగారిని కోరుతున్నాను. అంతే కాకుండా ట్రయిబల్స్‌కు రాష్ట్రంలో ఒక ప్రత్యేక యూనివర్సిటీ పెడితే బాగుంటుంది. ఈ బిల్లుకు సంబంధం లేకపోయినా యీ విషయాలు శ్రద్ధగా ఆలోచించాలని విద్యామంత్రిగారిని కోరుతున్నాను. ఇక్కడ కొందరు యూని

వర్శిటీస్‌లో సెనేట్స్ బాగా పనిచేయడంలేదని అన్నారు. కాని స్టూడెంట్సుకు, ప్రజలకు వ్యతిరేకంగా ఏ సెనేట్ పనిచేయుటంలేదు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ చాలా సమర్ధవంతంగా పనిచేస్తున్నది. ఈ రాష్ట్రంలోని యూనివర్శిటీలలో సెనేట్స్ స్టూడెంట్సుకు ప్రొక్షన్స్ లేకుండా పనిచేయగలుగుతున్నాయి. చాలా ప్రశాంతంగా పనిచేస్తున్నాయి. ఇది కూడా చాలా సంతోషకరమైన విషయం. అందుకు ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. తరువాత ఆంధ్రయూనివర్సిటీ సెనేట్‌లో యిక్కడ ఉన్న శాసన సభ్యులను నామినేట్ చేసుకునే వీలులేకుండా ఉంది. అది చాలా అన్యాయం. ఎందుచేతనంటే సెనేట్ అనేది చాలా రెస్పాన్సిబుల్ బాడీ. లెజిస్లేటర్స్‌ను సెనేట్‌లో వేసినట్లయితే ప్రజా సమస్యలను, స్టూడెంట్స్ అవసరాలను వారు సమర్ధవంతంగా సెనేట్ ముందు పెట్టగలుగుతారు. అందువల్ల సెనేట్ సమర్ధవంతమైన లెజిస్లేటర్సును గవర్నమెంట్ నామినేట్ చేయవలసిందిగా విద్యామంత్రిగారిని కోరుతున్నాను. ఒక సమర్థవంతమైన వైస్ చాన్సలర్ ఆంధ్ర యూనివర్సిటీలో వేయుడంవల్ల అక్కడ బాగా పని జరుగుతోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని యూనివర్సిటీస్‌లో సమర్థవంతమైన వైస్ చాన్సలర్స్‌ను వేయవలసినదిగా విద్యాశాఖామంత్రిగారిని కోరుతున్నాను. వీటన్నింటినీ సెట్‌రైట్ చేయాలంటే విద్యాశాఖామంత్రిగారు యిక్కడ సమర్థవంతమైన లెజిస్లేటర్సును సిండికేట్స్‌లో నామినేట్ చేస్తే అక్కడ జరుగుతున్న విషయాలు యిక్కడ తెలియపరుస్తూ ఉంటారు. అటు కళాశాలలను యిటు విశ్వవిద్యాలయాలను సవ్యంగా నడిపించే యీ బిల్లు బాగుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. ఎస్. ఎస్. రెడ్డి:—అధ్యక్షా! విశ్వవిద్యాలయాలలో వైస్ చాన్సలర్స్‌ను నామినేట్ చేస్తున్నపుడు కేవలం పొలిటికల్‌గా ఉన్నవారినే నామినేట్ చేస్తున్నారు. విద్యామంత్రికి గాని, ముఖ్యమంత్రికిగాని యిష్టము వచ్చిన వారినే వైస్ చాన్సలర్స్‌గా అప్పాయింటు చేస్తున్నారు. మొదట వారికి యిష్టము వచ్చిన వారిని 3 సంవత్సరాలు నియమించడం తరువాత వైస్ చాన్సలర్‌గా మరొక టెరమ్ కంటిన్యూ చేయడం జరుగుతోంది. ఇపుడు ప్రొఫెసర్ స్వామి మరియు సర్వేశ్వరరావులను నాగార్జున, కాకతీయ యూనివర్శిటీస్‌లలో వేసారు. వారిని ఎందుకు వాటిలో వేశారో తెలియదు. తరువాత వారిని తీసివేసారు.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— మేము వారిని తీసివేయలేదు. వారే రాజీనామా చేసారు.

శ్రీ ఎస్.ఎస్.ఎస్.రెడ్డి:— వారిని ముందు ఎందుకు నామినేట్ చేసారు. నామినేట్ చేసిన తరువాత వారికి కావలసిన ప్రశాంత వాతావరణం ఎందుకు కలుగజేయలేదు. ప్రొఫెసర్ స్వామిని షెడ్యూల్ కాస్టు వారిని వేసి తరువాత వారిని ఎందుకు తీసివేయవలసి వచ్చింది.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— కేవలం వ్యక్తిగత కారణాలమీద వారు రాజీనామా యిచ్చారు. మీరు ఈ బిల్లు మీద మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎన్. ఎన్. ఎస్. రెడ్డి:— ఈ బిల్లులో వైస్ చాన్సెలర్స్ విషయం కూడా ఉంది కాబట్టి ఆ విషయం మాట్లాడుతున్నాను. ఈ వైస్ చాన్సెలర్స్ నామినేషన్స్ డెమొక్రటిక్ పద్ధతులమీద జరిగితే బాగుంటుందని చెబుతున్నాను. మంత్రులు ఆ విధంగా చేస్తామని చెబుతూనే వారికి యిష్టమైన వారిని నామినేట్ చేసుకుంటున్నారు. ఇపుడు అయినా మంత్రిగారు యీ బిల్లును తీసుకువచ్చారు కాబట్టి ఇది పాస్ అయిన తరువాత సెనేట్‌కు ఎన్నికలు జరిపిస్తే మంచిదని కోరుతున్నాను. విద్యామంత్రిగారు యీ యూనివర్సిటీస్ అటానమస్ బాడీగా పనిచేస్తున్నాయని అంటున్నారు. కాని అవి అట్లా పనిచేయడంలేదు. యూనివర్సిటీస్‌మీద గవర్నమెంటు కంట్రోలు పూర్తిగా ఉంటున్నది. ఫ్యాన్స్ దగ్గర నుంచి ఉపాధ్యాయుల ఉద్యోగాల నియామకం విషయంలోకూడా గవర్నమెంటు కంట్రోలు పెట్టుకుంటున్నది. ఇట్లా జరగకుండా విద్యామంత్రిగారు చూడాలి. యూనివర్సిటీస్‌కు అటానమస్ బాడీ పవర్స్ యివ్వాలి. తరువాత యూనివర్సిటీస్‌లో కొన్ని కోర్సులు పెడుతున్నారు. కాని ఆ కోర్సులలో చదువుకున్న విద్యార్థులకు ఎక్కడా ఉద్యోగాలు రావడంలేదు. ఇక ఎల్.సి.సి. కాండిడేట్స్ విషయంలో మంత్రిగారు చెప్పినది సబబుగా ఉన్నది. అది చాలా అవసరం. తరువాత విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సెనేట్ సిండికేట్స్‌లో ప్రాతినిధ్యం ఇస్తే వారికి క్రమశిక్షణ విషయంలో మంచిఅలవాట్లు ఉండే వారికే ప్రాతినిధ్యం యివ్వాలి. తరువాత యూనివర్సిటీస్ సెనేట్స్‌లో మునిసిపల్ కార్పొరేషన్ మునిసిపాలిటీస్‌లో ఉండే మేయర్స్‌కు, చైర్‌మెన్స్ ప్రాతినిధ్యం యిస్తే మంచిది. ఎందుకంటే నేను యీ బిల్లులోని 15 క్లాజులో 14 వ సెక్షన్ క్రింద సంబంధం ఉండి మాట్లాడుతున్నాను. తిరుపతి, వరంగల్, విశాఖపట్నం మునిసిపాలిటీల విషయం చూసుకుంటే ఆయా యూనివర్సిటీస్‌కు సంబంధించిన రోడ్లు మరియు ఇతర సౌకర్యాలు కలుగజేయడానికి యీ ఛైర్‌మెన్స్, మేయర్స్‌ను సిండికేట్‌లో వేయడం చాలా అవసరం. ఈ యూనివర్సిటీస్‌కు లక్షల రూపాయలు గ్రాంట్సు యిస్తున్నపుడు అవి సక్రమంగా ఖర్చు కావాలంటే యీ ప్రాతినిధ్యం చాలా అవసరం. ఇక యూనివర్శిటీలోని ఎంప్లాయీస్ సర్వీసు కండిషన్స్ విషయంలో గవర్నమెంటు ఎంప్లాయీస్‌కు ఏ రాయితీలు అయితే యిస్తున్నారో వాటిని యీ యూనివర్సిటీ ఎంప్లాయీస్‌కు కూడా యివ్వాలి. మంత్రిగారు ఒకసారి రికార్డులు తిరగవేస్తే ఆంధ్రా యూనివర్సిటీకి ఎంత గ్రాంటు సకాలంలో అందజేసినదీ వారికే తెలుస్తుంది. యూనివర్సిటీస్‌కు గ్రాంట్సు సరిగా అందేట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇక యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థుల హాస్టల్స్ విషయంలో చెన్నారెడ్డిగారు మంచి సదుపాయాలు యిచ్చారు. కాని యిపుడు అదనంగా తెరచిన హాస్టల్స్ రేకుల షెడ్సులో

ఉన్నాయి. యూనివర్సిటీ విద్యార్థుల క్లాసులు కూడా రేకుల షెడ్డులో పెట్టి నడుపుతున్నారు. అవి కూడా షిఫ్ట్ సిస్టమ్‌లో నడుస్తున్నాయి. అందువల్ల యూనివర్సిటీవారు బిల్డింగులు కట్టుకునేందుకు వీలుగా వారికి యిచ్చే గ్రాంట్సు అపుచేయకుండా చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏ. వెంకట్రామరెడ్డి :— అధ్యక్షా ! యీ బిల్లుపై జరిగిన చర్చలో గౌరవసభ్యులు ఎంతో విచక్షణతో, విమర్శనాత్మక దృష్టితో వారు యిచ్చిన సలహాలకు దన్యవాదాలు అర్పిస్తున్నాను. శ్రీ సుందరయ్య గారు మాట్లాడుతూ యూనివర్సిటీలలో వైస్ చాన్సలర్స్ అప్పాయింటుమెంటు విషయంలో కొన్ని సూచనలు, తరువాత సెనేట్‌లో ప్రాతినిధ్యానికి సంబంధించి వారు మీట్ అయ్యే విధానం గురించి మాట్లాడారు. సెనేట్ విస్తృతమైన, ప్రయోజనకరమైన విధంగా ఏర్పాటుచేసి అది పనిచేసే తీరును బాగుపరచాలని సలహా యిచ్చారు. ఈ వైస్ చాన్సలర్స్ అపాయింటుమెంట్సు విషయంలో నేను యిదివరకే చెప్పాను. వారి అప్పాయింటుమెంట్సు అన్నీ కూడా యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వారి సలహాలు అనుసరించి నామినేట్ చేయడం జరుగుతోంది. ఈ కాకతీయ, నాగార్జున యూనివర్సిటీలకు యు. జి.సి. వారు తయారుచేసిన పేనల్ ప్రకారంగా అప్పాయింటుమెంట్సు జరుగుతున్నాయి. ఈ విషయంలో ఉభయ శాసన సభలూ కూడా చర్చించడము జరిగింది. దాని ప్రకారంగానే యీ వైస్ చాన్సలర్స్ వెంకటేశ్వరా యూనివర్సిటీలోగాని, ఆంధ్రా యూనివర్సిటీలోగాని నామినేట్ చేయడం జరుగుతోంది. దీని విషయంలో సుందరయ్యగారు చెప్పిన దానిని పరిశీలన చేసే విషయంలో యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వారు ఒకటి పబ్లిష్‌చేసారు. దానిలో వారు మోడ్ ఆఫ్ అప్పాయింటుమెంటు విషయంలో యీ విధంగా చెప్పారు. "We have given considerable thought to the mode of appointment of the Vice-Chancellor. We are of the view that the best system of appointment of the Vice-Chancellor would be for the visitor to appoint the Vice-Chancellor from amongst a panel of names submitted to him by a Committee. We feel that in the composition of this Committee the appropriate Government should, to some extent, be involved" That is why we have recommended a provision in the three patterns proposed by us for a nominee of the visitor on the said Committee ఇపుడు మన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ అప్పాయింటుమెంట్సు యు. జి. సి. వారు చేసిన పేనల్ పైననే జరిగాయని చెబుతున్నాను. యు.జి.సి. వారి ఆమోదముపైననే యీ నామినేషన్స్ జరిగినవి. వైస్ చాన్సలర్స్‌ను డెమొక్రటిక్ ప్రిన్సిపుల్స్ మీదనే అప్పాయింటు చేయడం జరిగింది. డెమొక్రసీలోని నారమ్స్ ప్రకారంగానే అప్పాయింటుమెంట్సు జరిగినాయి. తరువాత ప్రజలయొక్క, విద్యార్థుల యొక్క, ఉపాధ్యాయుల యొక్క అస్ప్రియేషన్స్ అన్నికూడా క్రోడీకరించి వారిని అప్పాయింటుమెంటు చేసినాము. తరువాత యీ యూనివర్సిటీస్‌లో

ఫైనాన్షియల్ ఆఫీసర్స్ విషయంలో సుందరయ్య గారు మాట్లాడినారు. కాని యూనివర్శిటీస్ అటానమస్ బాడీస్‌గా ఉన్నాయని ఒప్పుకున్నా గవర్నమెంటు గ్రాంట్సు వారికి అందజేస్తున్నపుడు అవి సద్వినియోగం అవుతున్నాయా లేదా అనేది చూడడానికి యీ ఫైనాన్షియల్ ఆఫీసర్సు కావాలి. ఈ గవర్నమెంటు గ్రాంట్సును ఒకదానికని తీసుకొని మరొక పనికి ఉపయోగించడం జరుగుతోంది. అట్లాగ జరగకుండా చూడాలంటే గవర్నమెంటు తరపునుంచి యీ ఫైనాన్షియల్ ఆఫీసర్సు అవసరం చాలా ఉంది. ఈ యూనివర్శిటీలు అటానమస్‌గా ఒప్పుకున్నా అవి సోవరిన్ రిపబ్లిక్స్ మాత్రం కాదు. అవి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి. వాటికి విరుద్ధంగా పనిచేసే యూనివర్శిటీలను గవర్నమెంటు కంట్రోలు చేయాలి. అటానమస్ అనేది ఎకడమిక్ కంటేంటు వరకూ మాత్రమె ఉండాలి. కాని ఫైనాన్షియల్ మేటర్సులో ఉండకూడదు. ఫైనాన్షియల్‌గా మిస్ మేనేజిమెంటు జరుగుతున్న విషయాలు యీ సభలో అనేక సందర్భాలలో వస్తున్నది. అంతే కాకుండా అప్పాయింటుమెంట్సు విషయంలో కూడా వారసత్వంలాగా వారి వారి పిల్లలను వారు అప్పాయింటుమెంటు చేసుకునేటపుడు ఏమి చేయాలి అనేదికూడా యీ సభలో చాలాసార్లు చర్చకు వచ్చింది. తరువాత వైస్‌ఛాన్సలర్స్ యూనివర్సిటీ అపాయింటుమెంట్సు విషయంలో పవర్సు మిస్‌యూజ్ చేయుడం జరిగే పరిస్థితులలో సుప్రీమ్‌కోర్టు జడ్జితో హైకోర్టు జడ్జితో కలిసి సంఘంగా ఏర్పడి వారిని రిమూవ్‌చేసే ప్రొవిజన్ పెట్టాము. తరువాత ఫైనాన్షియల్ ఆఫీసర్సు నెత్తిమీద కూర్చుంటారని గౌరవసభ్యులు అన్నారు. కాని వారు యూనివర్సిటీలో వారి నెత్తిమీద కూర్చునే పద్ధతి లేదు. వారికి యిచ్చిన ధనాన్ని సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అనేది చూడడానికి మాత్రమే ఫైనాన్షియల్ ఆఫీసర్సును అప్పాయింటు చేయుడానికి ప్రొవిజన్ పెట్టాము కాని వేరొకందుకు కాదని మనవి చేస్తున్నాను. తరువాత గౌరవ సభ్యులు ఒక మాట అన్నారు. సెనేట్ అనేది లెజిస్లేటివ్ ఫంక్షన్ మాదిరిగా రూపొందించాలి. వారు ఎక్కువ సార్లు మీట్ అయ్యే విధంగా చూడాలి అన్నారు. దాని విషయంలో తప్పకుండా ఏ విధంగా చేయాలి అనేది ఎగ్జామిన్ చేస్తాము. కనీసము రెండు మూడు సార్లు అయినా వారు మీట్ అవ్వాలి అనేది ఎట్లాగు పొందిక పరచాలో దానిని రూల్స్‌లో ఏ విధంగా పెట్టాలో లేక వేరే విధంగా అయినా చేయాలో పరిశీలన చేస్తాము. ఇక మిగతా ప్రొవిజన్స్ విషయంలో అన్నీ కూడా అంగీకరిస్తూ యిక్కడ గౌరవ సభ్యులు మాట్లాడారు. తరువాత విద్యార్థులకు యిచ్చిన సౌకర్యాల విషయంలో వారికి అన్ని సదుపాయాలు కల్పించాము. 8 మంది విద్యార్థులలో ఇద్దరిని మాత్రమే మెరిట్‌మీద తీసుకోవాలని మిగతావారిని ఎలక్షన్ మీద తీసుకోవాలని పెట్టాము. కాలేజీలలోని వారికి కూడా సరైన రిప్రజెంటేషన్స్ యిచ్చాము. వారి రిప్రజెంటేటివ్స్ కూడా యూనివర్శిటీలో వచ్చేట్లు చేసాము. ఈ విషయాలన్నీ కూడా లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో కూడా పూర్తిగా చర్చించడం

జరిగింది. అక్కడ కూడా అన్ని విషయాలు చర్చకు వచ్చాయి. ఎల్. ఎస్. ఎన్. రెడ్డిగారు మాట్లాడుతూ ఎంప్లాయీస్‌కు ఎలక్షన్స్ అనేది పెట్టకుండా నేరుగా నామినేట్ చేస్తేనే బాగుంటుంది అనే సూచన చేసారు. కాని వారు కూడా ఎన్నికలలో పాల్గొనాలి. 18 సంవత్సరాలు వచ్చిన వారిని వారి ఓటు హక్కునుండి దూరంచేసి నామినేట్ చేయడం మంచిది కాదు. అందువల్ల విద్యార్థులకు, ఎంప్లాయీస్‌కు ఎలక్షన్స్ లేకుండా నామినేట్ చేయడం మంచిదికాదని మనవి చేస్తున్నాను. వారికి డెమొక్రటిక్ నార్మ్స్ అలవాటు
.00 P.M. చేయాలి. సుందరయ్యగారు మాట్లాడుతూ రిజిష్టర్డ్ గ్రాడ్యుయేట్స్ విషయం చెప్పారు. రిజిష్టర్ చేయడం మంచిది కాదనే విషయం చెప్పారు. ఈనాడు మనం వోటర్స్‌ను ఎన్‌రోల్ చేస్తున్నాము. కాని టైమ్ లోపల ఎన్‌రోల్ కాక పోతే వోట్‌చేసే అవకాశం లేకుండా పోతున్నది. రిజిష్టర్ చేయడం కూడా డెమొక్రాటిక్ నార్మ్ అని చెపుతున్నాను. రిజిష్టర్డ్ గ్రాడ్యుయేట్ కాక పోయినా వోట్ చేయవచ్చునని అంటే ఎన్నికలలో సౌలభ్యం ఉండదేమోనని నా ఉద్దేశ్యం. వారు చెప్పినదానిలో ఒక విషయం జాగ్రత్తగా ఆలోచించాలి. రిజిష్టర్డ్ గ్రాడ్యుయేట్స్ – రెండువేల మందిని రిజిష్టర్‌చేసి వారిని తమ చేతులలో పెట్టుకొని చేసే పరిస్థితి ఉంటుందనే మాట అన్నారు. మిస్‌యూజ్ చేయడం అనేది. మిస్‌యూజ్ చేయడం అనేది వోటర్స్‌ను ఎన్‌రోల్ చేసే దానిలో కూడ ఉన్నాయి. ఉన్నటువంటి ఫెసిలిటీని కాన్షస్‌గా గ్రాడ్యుయేట్ ఉపయోగించుకోలేకపోతే మరొకరు ఎలా ఉపయోగించుకో గలుగుతారు? వారు ఒక విషయం మనస్సులో పెట్టుకొని ఉండవచ్చు. సెనేట్‌కు ఎలక్షన్ జరిగితే ఒక వ్యక్తి పోస్టుమాన్‌ను చేతిలో పెట్టుకుంటే అతను ఆ సెనేట్‌కు ఎలక్ట్‌అయ్యే పరిస్థితి వున్నది. నేను చదువుకొనే రోజులలో పోస్టుమాన్‌ను ఎట్లా చేతిలో పెట్టుకుంటామని పోటీలు పడేవారు. ఎక్స్, వై, జడ్ ఎవరు చేతిలో పెట్టుకోగలిగితే వారు గెలిచేవారు. అట్లాంటి పరిస్థితి లేకుండా ఎక్కడికక్కడ బాలెట్ బాక్సెస్‌పెట్టి విస్తృతంగా ఎలక్షన్ ఏర్పాట్లు చేసి అక్కడికి పోయి వారు వోట్‌చేసే పరిస్థితి పెట్టాలని వున్నది. ఈ విషయమై అవాంఛనీయమైన పరిస్థితి లేకుండా కాపాడవలసి ఉంటుందని చెపుతున్నాను. రిజిస్ట్రేషన్ అనేది తప్పనిసరిగా అవసరం అవుతుందని నా ఉద్దేశ్యం.

శ్రీ పి. సుందరయ్య :—యూనివర్సిటీ అథారిటీస్ వారి ఏరియాలో వున్న గ్రాడ్యుయేట్స్ లిస్టు తయారుచేస్తే బాగా ఉంటుంది.

Sri B. Venkatram Reddy :—Registration is an elementary requisite.

Mr. Deputy Speaker :—Why don't you have a live register of graduates?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:– లైవ్ రిజిష్టర్ ఉంటుంది. Registration of a graduate is a minimum requisite, if not he doesn't like to exercise

his right as a graduate. అది కూడ లేకపోయినట్లయితే వోటర్‌గా ఎన్‌రోల్ కావాలని ఎందుకు అంటున్నాము? Everybody is not a voter unless he is enrolled. He is given an opportunity to get himself enrolled. అట్లా కాకుండా ఎలక్టోరల్ కాలేజిలో ఉండాలి అంటే రిజిష్ట్రేషన్ అనేది ఉండాలి.

శ్రీ పి. సుందరయ్య :- మామూలుగా ఎలక్షన్ కమిషన్ తయారు చేసిన వోటర్స్ లిస్టులో తమ పేరు మిస్ అయి ఉంటే అప్లికేషన్ పెట్టుకుంటే అతనిపేరు యిన్‌క్లూడ్ చేసేది వున్నది. యూనివర్శిటీ అథారిటీస్ తమ ఏరియాలోవున్న గ్రాడ్యుయేట్ వోటర్స్ లిస్ట్ తయారుచేసి ఎవరైనా ఆ లిస్ట్‌లో లేకుండాపోతే అతను పొరపాటున మిస్ అయిందని అప్లికేషన్ పెట్టుకుంటే యిన్‌క్లూడ్ చేసేటట్లు ఉంటే బాగాఉంటుంది. వోటింగ్ రైట్స్ యిస్తున్నాము. కావాలంటే రిజిష్ట్రేషన్ చేయించుకోండి అనడం బాగాలేదు. అప్పుడు యింటరెస్టు ఉన్న గ్రాడ్యుయేట్స్ తప్ప మిగతావాళ్ళు రారు. అప్పుడు గ్రాడ్యుయేట్సు రిప్రజంటేషన్ ఎట్లా అవుతుంది ? యూనివర్శిటీ అథారిటీస్ చేసి గ్రాడ్యుయేట్సు లిస్టు తయారు చేస్తే పోస్టుమాన్‌ను పట్టుకోవడం, పలుకుబడి ఉన్నవారిని పట్టుకోవడం అని కాకుండా పోలింగ్ బూత్‌కువచ్చి వోటు చేయవచ్చు.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :- సెనేట్ విషయంలో యింకా విస్తృతమైన ప్రాతిపదిక మీద ఏర్పాటు చేస్తే బాగా ఉంటుంది అన్నారు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- ఇప్పుడు సుందరయ్యగారు చెప్పినట్లు గ్రాడ్యుయేట్స్ అందరిని వోటర్స్ లిస్టు మెయిన్‌టెయిన్ చేయడం ఐడియల్ అయినప్పటికి It may become unwieldy. ప్రాక్టికల్ డిఫికల్టీ వున్నది.

Sri B. Venkatram Reddy :— Unless a person is conferred degree, he is not declared as a graduate. అది ఒక డిఫికల్టీ వున్నది. కాన్వొకేషన్ ద్వారాగాని యిన్‌యాబ్‌సెన్షియా ద్వారాగాని కన్‌ఫర్డ్ కావడం అనేది ఉంటుంది.

Sri S. Jaipal Reddy :–Nobody can be deemed to be a graduate unless the degree is conferred either personally or in absentia. That is not the real problem. The problem may be, if all of them are enrolled as voters, it would become too unwieldy. But, the point is how do we escape the problem of bogus voting through some process ఈయాక్టులో ప్రొవైడ్ చేయలేదు. మంత్రిగారు యిలా జరుగుతుంది అంటున్నారు. What is the actual amendment the Government would like to propose to rectify this Particular defect which is admitted on all hands ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :- అంతకు ముందు కూడ ఈ విషయం కౌన్సిల్‌లో చర్చకు వచ్చినప్పుడు వచ్చింది. అంతకుముందు ఎలక్షన్

పోస్టల్ బాలెట్ ద్వారా జరుగుతూ ఉండేది. రెండువేల మందిని ఆయన రిజిష్టర్ చేసుకొని, బాలెట్ పేపర్స్ పోస్టులో ఏస్తూ ఉంటే ఆయనే ఫిలప్ చేసుకొని పంపిస్తూ ఉండేవారు. అందుచేత సమితి హెడ్‌క్వార్టర్స్‌లో, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో పోలింగ్ బూత్స్ పెట్టి ఆయా ప్రాంతాలలో రిజిష్టర్డు గ్రాడ్యుయేట్స్ వారి రైట్ ఆఫ్ వోట్ ఎక్సర్‌సైజ్ చేయాలనే వుద్దేశ్యం వున్నది. ఆ విధమైన పద్ధతి రూల్స్ చేసేటప్పుడు చేస్తామని, ఎలక్షన్ ప్రొసెస్ అంతా దానిలో పెడతాము. సెనేట్ విషయంలో ప్రాబ్లెమ్ వస్తున్నది. వైడర్ యాస్పెక్ట్ వున్నది. కాబట్టి ఈ రకమైన పద్ధతి చేసినట్లయితే ఒకరు కలెక్ట్‌చేసి పంపించే పద్ధతి లేకుండా ఉంటుందని మనవి చేస్తున్నాను. మిగతా విషయాలకు సంబంధించి పెద్ద మార్పులు ఏమి సజెస్టు చేయలేదు. వారు ఇచ్చిన సూచనలు అన్నిటినీ మనస్సులో పెట్టుకొని తగిన పద్ధతిని వారు యిచ్చిన సూచనలకు తగిన న్యాయం కలుగజేస్తామని మనవి చేస్తున్నాను. ఈ డిస్కషన్‌లో ఈ బిల్లుకు కన్‌ఫైన్ కాకుండా జనరల్ సైడ్ కూడ గౌరవసభ్యులు సజెషన్స్ యిచ్చారు. ఆ సజెషన్స్‌ను నోట్ చేసుకోవడం జరిగింది. గౌరవసభ్యులు అంతా యింత విశదంగా, విపులంగా చర్చ చేసి ఈ బిల్లు విషయంలో యింత శ్రద్ధ తీసుకున్నందుకు వారందరికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ బిల్లును ఆమోదించ వలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker :–Now the question is that :

"The Andhra Pradesh University Acts (Amendment) Bill, 1981 be taken into consideration."

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker :—The House stands adjourned to meet again at 8.30 A.M. on Friday, the 6th November, 1981.

(The House, then adjourned to meet again at 8.30 A.M. on Friday, the 6th November, 1981.)